epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

నల్లగొండ

20

శుక్రవారం 11 ఆగస్టు 2017





ఉత్సాహంగా తీజ్

కొండమల్లేపల్లి ఉత్సవాల్లో పాల్గొన్న కలెక్టర్, ఎంపీ గుత్తా

తీజ్ బుట్టను ఎత్తుకున్న చిన్నారి, మల్లేపల్లిలో గిరిజనుల ప్రదర్శన

20 లో





కానరాని.. ఈ-పాలన

ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని గ్రామపంచాయతీలన్నింటినీ ఈ-పంచాయతీలుగా మారుస్తాం. అన్ని గ్రామపంచాయతీ, క్లస్టర్లలోనూ ఈ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. పౌరసేవలన్నీ ఆన్‌లైన్‌లోనే అందజేయాలి.

- **మే 1న జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో మంత్రి కేటీఆర్**

(నల్లగొండ)

- పంచాయతీల్లో మూలన పడిన కంప్యూటర్లు
- ఆపరేటర్లను నియమించని ప్రభుత్వం
- లక్షల రూపాయలు వృథా
- గ్రామాల్లో ఇంటర్‌నెట్ సౌకర్యం లేకపోవడమూ ఓ కారణమే..
- ఈనెల 15నాటికి ఈ-పంచాయతీలుగా మార్చాలని ఆదేశాలు

పాలనలో పారదర్శకత, జవాబుదారీకోసం అన్ని గ్రామపంచాయతీలను ఈ-పంచాయతీలుగా మారుస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలుకు నోచడంలేదు. ఈనెల 15 నాటికి అన్ని గ్రామాల్లో ఆన్‌లైన్ వ్యవస్థీకరణ చేస్తామని పేర్కొన్నప్పటికీ అందుకనుగుణంగా చర్యలు తీసుకోలేదు. దీంతో ఈ పథకం అమలు ప్రశ్నార్థకమయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయి. గ్రామాల్లోని పూర్తి సమాచారాన్ని దస్త్రాలతోపాటు కంప్యూటర్‌లో పొందుపరిచేందుకు గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం కంప్యూటర్లను అందించింది. కానీ అవసరమైన కంప్యూటర్ ఆపరేటర్లను మాత్రం నియమించలేదు. దీంతో ప్రభుత్వ లక్ష్యం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది.

వివరాలు 7 లో...



తిప్పర్తి మండలం దుప్పలపల్లిలో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్

ఈ-పంచాయతీకి నోచని బీ.వెల్లెంల గ్రామపంచాయతీ

inసైడ్




నదులను సంరక్షించాలి

నదుల సంరక్షణ అందరి బాధ్యత అని కృష్ణా నది పరిరక్షణ కమిటీ సభ్యుడు బొలిశెట్టి సత్యనారాయణ అన్నారు. ఈనెల1న హంసల దీవినుంచి ప్రారంభమైన కృష్ణానది పరిరక్షణ కమిటీ యాత్ర గురువారం సాగర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. **20లో..**



శివన్నగూడలో ఫ్లోరైడ్ నాలెడ్జ్ యాక్షన్ బృందం

'వీడని ఫ్లోరోసిస్ శాపం' అనే శీర్షికన బుధవారం 'ఆంధ్రజ్యోతి' ప్రధాన సంచికలో ప్రచురితమైన కథనానికి జాతీయ ఫ్లోరైడ్ నాలెడ్జ్ యాక్షన్ బృందం స్పందించి ఈ మేరకు కన్వీనర్ సుందర్‌రాజన్ మర్రిగూడ మండలం శివన్నగూడ ప్రాథమిక పాఠశాలను గురువారం సందర్శించారు. వాస్తవ స్థితిగతులను పాఠశాల హెచ్ఎం జనార్ధన్‌ను అడిగి తెలుసుకున్నారు.. **3లో..**



కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో.. ప్రత్యేక వైద్యం

- స్పెషలిస్టు డాక్టర్లతో వైద్య సేవలు
- పీజీ వైద్య విద్యార్థుల సేవల వినియోగం
- మారుమూల ప్రాంతాల్లో సేవలకు రెట్టింపు వేతనం
- ఉమ్మడి జిల్లాలో దేవరకొండ, ఆలేరు ఎంపిక

8 లో

యాదాద్రి కొండ పైనుంచి..

జారిపడిన బండరాళ్లు



యాదాద్రిలో ఇటీవల కురిసిన వర్షాలకు మట్టి పూర్తిగా కరిగి గురువారం కొండ పైనుంచి బండరాళ్లు జారిపడ్డాయి. అయితే ఆ రాళ్లు కందకంలో పడటంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. దీంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

8 లో

విద్యార్థులు కష్టపడి చదివి..

ఉన్నత స్థాయికి చేరాలి

- కలెక్టర్ గౌరవ్ ఉప్పల్
- నల్లగొండలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

20 లో



కస్టం మిల్లింగ్ కోటాకు.. కోత

- గడువులోగా లక్ష్యం పూర్తయ్యేనా..!
- ఇప్పటి వరకు చెల్లించింది 62శాతమే
- బియ్యం ధరలకు రెక్కలే కారణం


(మిర్యాలగూడ)

బహిరంగ మార్కెట్లో బియ్యం ధరలు భగ్గుమంటున్నాయి. ఫలితంగా రైస్‌మిల్లర్లు కస్టం మిల్లింగ్ (సీఎంఆర్) బియ్యం కోటాకు కత్తెరేసి ప్రభుత్వానికి సరఫరా చేయాల్సిన బియ్యం కోటాను బహిరంగ మార్కెట్లో విక్రయించి లాభాలు ఆర్జిస్తున్నారు. ప్రభుత్వ సొమ్ముతో రైస్‌మిల్లర్లు పెట్టుబడి లేకుండా దర్జాగా వ్యాపారం సాగిస్తున్నారు.

6 లో



నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం కేసీఆర్



పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న కేసీఆర్

జన గోదారి

ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' సభ సక్సెస్

అన్నిదారులూ 'సాగర'ం వైపే.. ఎటూ చూసినా జనమే జనం.. వెరసి గోదారి జనసంద్రంగా మారింది. ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద శంకుస్థాపన చేసిన ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి రాష్ట్ర నలుమూలల నుంచి టీఆర్ఎస్ శ్రేణులతో పాటు అన్నదాతలు లక్షలాదిగా తరలొచ్చారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం కేసీఆర్ ప్రసంగం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. మొత్తమ్మీద సీఎం 'పునరుజ్జీవ' సభ సక్సెస్ కావడంతో టీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొంది.

- ఆంధ్రజ్యోతి, నిజామాబాద్



పోచంపాడ్ సభా వేదికపై ప్రజలకు సీఎం అభివాదం





తండ్రి ప్రసంగిస్తుండగా.. ఫొటో తీస్తున్న తనయ, నిజామాబాద్ ఎంపీ కవిత



ఎస్సారెస్పీ వద్ద భారీగా స్తంభించిన ట్రాఫిక్



సభలో కేసీఆర్‌కు ఆత్మీయ సన్మానం





మాట్లాడుతున్న మంత్రులు హరీశ్‌రావు, పోచారం



ఎండవేడిమికి తట్టుకోలేక పేపర్లను అడ్డు పెట్టుకున్న మహిళలు

కౌలు రైతు ఆత్మహత్య

హాలియా : అప్పులబాధతో ఓ కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన హాలియా మండలం అనుముల గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అనుముల గ్రామానికి చెందిన గొంగడాల కొండల్(22) తన 3 ఎకరాల భూమితోపాటు మరో 5ఎకరాలు కౌలుకు తీసుకుని అందులో మూడేళ్లుగా పత్తి సాగు చేశాడు. దిగుబడి రాకపోగా సుమారు రూ.7లక్షల వరకు అప్పులపాలయ్యాడు. ఈ ఏడాది కూడా వర్షాభావ పరిస్థితుల కారణంగా దిగుబడి వస్తుందో రాదోనని అప్పులు తీర్చేమార్గం లేక మనస్తాపానికి గురై గురువారం ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి తల్లి గొంగడాల చంద్రమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. సతీష్ తెలిపారు.

చికిత్స పొందుతూ బాలుడి మృతి


రంజిత్‌కుమార్

కనగల్ : చికిత్స పొందుతూ ఓ బాలుడు మృతిచెందాడు. ఈ సంఘటన కనగల్ మండలకేంద్రంలో గురువారం జరిగింది. గ్రామానికి చెందిన ముద్దం శంకర్, పార్వ తమ్మ దంపతుల కుమారుడు రంజిత్‌కుమార్(11) చికిత్స వారం రోజుల క్రితం తోటి పిల్లలతో కలిసి వీధిలో ఆడుకుంటుండగా, పిచ్చికుక్క కరిచింది. గమనించిన కుటుంబ సభ్యులు రంజిత్‌ను చికిత్సనిమిత్తం నల్లగొండలోని ప్రభుత్వ ఆస్పత్రికి అక్క డినుంచి హైదరాబాద్ తరలించారు. గురువారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇదిలా ఉండగా, స్థానిక పీహెచ్‌సీలో పిచ్చికుక్క కాటుకు వేసే ఇంజక్షన్ ఇమ్యూనోగ్లోబిన్ అందుబాటులో లేక పోవడంతో సకాలంలో వైద్యం అందక బాలుడు మృతి చెందినట్లు బాలుడి తల్లి దండ్రులు వాపోయారు.

అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

నేరెడుగొమ్ము : అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన నేరెడుగొమ్ము మండలం పడమటితండాలో బుధవారం రాత్రి జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పడమటితండాకు చెందిన నేనావతు సేవులా(45) ఇంటికి మొలకల పండగకు బంధువులు వచ్చారు. రాత్రి తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో కుటుంబ సభ్యులు దేవరకొండ ఆస్పత్రికి తరలిస్తుండగా, మార్గంమధ్యలో మృతిచెందాడు. సేవులా మృతికి అదే గ్రామానికి చెందిన వ్యక్తి మంత్రాలు చేయడమే కారణమని ఆగ్రహంతో మృతుడి బంధువులు, కుటుంబ సభ్యులు అనుమానితుడి వ్యక్తిగత పూజా మందిరాన్ని దహనం చేశారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు. ఈ విషయమై నేరెడుగొమ్ము ఎస్ఐ క్రాంతి కుమార్‌ను వివరణ కోరగా సేవులా మృతిపై విచారణ కొనసాగిస్తున్నామని పూర్తి సమాచారం తెలియాల్సిఉందని, మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

కృష్ణాజలాలపై కర్ణాటక ప్రభుత్వాన్ని ఒప్పించాలి

● ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు మాని కృష్ణాజలాల విడుదలకోసం కర్ణాటక ప్రభుత్వాన్ని ఒప్పించాలని పార్లమెంట్ సభ్యుడు గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీశైలం, నాగార్జున సాగర్‌లో చుక్కనీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం అక్కడ రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పడంలేదన్నారు. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం దుర్బుద్ధితో నీరు విడుదల చేయడం లేదని, దీనిపై రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు స్పందించాలని డిమాండ్ చేశారు. సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ విషయంపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.


మాట్లాడుతున్న ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి

ఇక్కడి పరిస్థితుల గురించి ఆ రాష్ట్ర ప్రభుత్వానికి రిప్రజంటేషన్ చేయాలన్న కనీస జ్ఞానం సైతం కాంగ్రెస్ నాయకులకు లేకుండా పోయిందని విమర్శించారు. 24 గంటలు హైకమాండ్‌తో మాట్లాడటం, కరీంనగర్‌లో మెడికల్ కళాశాల గురించి రాద్ధాంతం చేయడం తప్ప సాగు, తాగునీటి విషయంపై కాంగ్రెస్ పార్టీకి పట్టడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సూర్యాపేట, యాదాద్రి జిల్లాలకు ప్రయోజనం చేకూరనుందని, బస్వాపూర్, గంధమల్ల రిజర్వాయర్‌లో 20 టీఎంసీల నీరు నిల్వ ఉండనుందన్నారు. దామరచర్ల మండలంలోని తాళ్లవీరప్పగూడెం గ్రామంలో యాదాద్రి థర్మల్ ప్రాజెక్టు పరిధిలో 100ఏళ్లుగా 702ఎకరాలను సేద్యం చేసుకుంటున్న అటవీ భూముల్లోని రైతులకు రూ.35కోట్లను ఎకరాకు రూ.5.7లక్షల చొప్పున 400 మంది రైతులకు మంజూరు చేస్తూ జీవో ఇవ్వడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు, హరీష్‌రావు, జగదీష్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి దుబ్బాక నర్సింహారెడ్డి, నాయకులు తుమ్మల లింగస్వామి, ఎంపీపీ ధైద రజిత తదితరులు పాల్గొన్నారు

శివన్నగూడ పాఠశాల సందర్శన

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మర్రిగూడ : 'వీడని ఫ్లోరోసిస్ శాపం అనే కథనం' బుధవారం 'ఆంధ్రజ్యోతి' మెయిన్ ఎడిషన్‌లో ప్రచురితం కావడంతో జాతీయ ఫ్లోరైడ్ నాలెడ్జ్ యాక్షన్ నెట్‌వర్క్ కన్వీనర్ బృందం సుందర్‌రాజన్ మర్రిగూడ మండలంలోని శివన్నగూడ ప్రాథమిక పాఠశాలను గురువారం సందర్శించారు. పాఠశాలలో వాస్తవ స్థితిగతులను పాఠశాల ప్రధానో పాధ్యాయులు జనార్ధన్‌ను అడిగి తెలుసుకున్నారు. కృష్ణానీరు పాఠశాలలకు సరఫరా కావడం లేదని విద్యార్థులు ఇంటి నుంచే బాటిల్‌లో నీరు తెచ్చుకుంటున్నారని తెలిపారు. పలుసార్లు కృష్ణానీటిపై అధికారులకు తెలియపరిచినప్పటికీ పట్టించుకోవడంలేదని, నీటి సమస్య తీవ్రంగా ఉండడం వల్ల స్పందించిన సర్పంచ్ దేసిడి శ్రీలత సురేందర్‌రెడ్డి పైప్ లైన్ వేసినప్పటికీ నీరు రావడంలేదని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా సుందర్‌రాజన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు


పాఠశాలను సందర్శిస్తున్న సుందర్‌రాజన్

చేసిన ఆర్వోఆర్ ప్లాంట్ నుంచి, కృష్ణానీటిని బోరునీటి నమునాలు సేకరిస్తామని ఈ విషయాలపై కలెక్టర్‌కు నివేదికలు అందజేస్తామని తెలిపారు. వీరివెంట జిల్లా ఫ్లోరైడ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రపంచబ్యాంక్ కాన్స్‌టెంట్ శ్రీనివాస్, ఫ్లోరైడ్ మానిటరింగ్ కమిటీ బృందం డాక్టర్ కార్తీక్, సద్గురు ప్రసాద్, స్ఫూర్తి, సౌజన్య తదితరులు ఉన్నారు.

'మధ్యాహ్నా' ఏజెన్సీల మధ్య రాజకీయ గ్రహణం

● రెండు రోజులుగా నిలిచిన భోజనం ● కొలిక్కి వచ్చిన తగాదా

మర్రిగూడ : మండలంలోని నామాపురం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట ఏజెన్సీలకు రాజకీయ గ్రహణం పట్టడంతో రెండు రోజులుగా వంటలు నిలిచిపోయాయి. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం పథకం ద్వారా వంటలు వండడానికి ప్రతి ఏడాది కొత్త ఏజెన్సీలను నియమించుకోవాల్సి ఉంది. అయితే ఈ ఏడాది పాత ఏజెన్సీ మారినప్పటికీ మహిళ సంఘాలనుంచి ఏ ఒక్క గ్రూపు రాకపోవడం వల్ల ముందుకు రాలేదు. దీంతో విద్యాకమిటి ఛైర్మన్, సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు కలిసి మహిళా సంఘం నుంచి ఇద్దరిని ఎంపిక చేశారు. ఈ తీర్మాణం ప్రకారం వంటలు వండుతుండగా, రెండు రోజులుగా వంటలు వండవద్దని మరోవర్గం వారు వంటలను అడ్డుకుని సామగ్రిని చెల్లా చెదురుచేశారు. దీంతో రెండు రోజులుగా వంటలు నిలిచిపోవడంతో విద్యార్థులు పస్తు లుండాల్సి వస్తోంది. దీంతో ఎంఈవో, సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు మరో వర్గంవారితో చర్చించి చివరికి ఒక కొలిక్కి తీసుకువచ్చారు. ప్రస్తుతం వండుతున్న ఒక వ్యక్తిని మరోవర్గం నుంచి మరో సమభావన సంఘం మహిళను సూచించి వంటలు వండడానికి తీర్మాణం చేశారు. ఎట్టకేలకు ఆగిపోయిన మధ్యాహ్న భోజనం పథకం గురువారం విద్యార్థులకు అందించారు.

విద్యుదాఘాతంతో ఆశావర్కర్ మృతి

శాలిగౌరారం : ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై ఓ మహిళ మృతి చెందింది. ఈ సంఘటన శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామంలో గురువారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన సుంకరి శోభ(45) ఆశావర్కర్‌గా పని చేస్తోంది. గురువారం ఉదయం 10గంటలకు ఇంట్లో ఉతికిన దుస్తులు దండెంపై ఆరవేస్తుండగా, దండెం తీగకు విద్యుత్ సరఫరా జరిగి విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. భర్త సీతయ్య ఆరేళ్ల క్రితమే మృతి చెందాడు. తహసీల్దార్ ఎర్ర శ్రీనివాస్‌రెడ్డి, వైద్యాధికారి డి.వెంకన్న ఘటనా స్థలాన్ని పరిశీ లించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం నకిరేకల్ ఆస్పత్రికి తరలించారు. మృతురాలి బంధువుల ఫిర్యా దు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ కృష్ణమాచారి తెలిపారు. శోభ కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించి అన్ని రకాలుగా ఆదుకోవాలని ఎంపీటీసీ సుంకరి కరుణవీరయ్య కోరారు.



ఇసుక లారీ సీజ్

నాగారం: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీని పోలీసులు పట్టు కున్నారు. ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇసుకను తరలిస్తున్న లారీని మండల కేంద్రంలో పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చ రించారు. ఆయన వెంట ఏఎస్ఐ జహంగీర్, కానిస్టేబుళ్లు సతీష్, రషీద్, వీరన్న ఉన్నారు.

మహిళ మృతి

మునుగోడు రూరల్ : మునుగోడు మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన ఇంజం స్వాతి(28) అనే మహిళ గత నెల 24న తన ఇంట్లో కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడగా, ఆమెను చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించగా, గురువారం చికిత్స పొందుతూ మృతిచెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులున్నారు. స్వాతి తండ్రి లక్ష్మారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాములు తెలిపారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

కట్టంగూర్ : కారు, ద్విచక్రవాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన కట్టంగూరు మండలం అయిటి పాముల గ్రామంలో గురువారం జరిగింది. సూర్యాపేట జిల్లా నాగారం మండలం పస్తాల గ్రామానికి చెందిన పిల్లి సోమయ్య (62) అనే వ్యక్తి మండలంలోని అయిటి పాముల గ్రామంలో మృతి చెందిన తన బంధువు ఇంటికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా, విజయవాడనుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సోమయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రంజిత్ తెలిపారు.

వాహనదారుడికి జరిమానా

నిడమనూరు : మద్యం తాగి వాహనాలు నడిపిన నలుగురు నిందితులకు జరిమానా విధిస్తూ నిడమనూరు జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి రాధాకృష్ణమూర్తి గురువారం తీర్పు చెప్పారు. కోర్టు నాజిర్ ధైద శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం త్రిపురారం మండల కేంద్రంలో పోలీసులు ఈనెల 7న వాహనాలు తనిఖీ చేస్తుండగా త్రిపురారం మండల పరిధిలోని బాబాసాహెబ్‌పేట గ్రామానికి చెందిన గోలి కాశయ్య, గౌని సత్యనారాయణ, తాటికొండ యలమంద, త్రిపురారం గ్రామానికి చెందిన ఎస్‌కే.వహీద్ మద్యం తాగి వాహనాలు నడుపుతున్నారని పోలీసులు గుర్తించారు. నిందితులను గురువారం కోర్టులో హాజరుపర్చగా రూ.2 వేల చొప్పున జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారని వెల్లడించారు.

తహసీల్దార్ ఎదుట బైండోవర్

తిరుమలగిరి(సాగర్) : రాజవరం వాగు నుంచి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తూ పట్టుబడిన మేల్కచర్ల గ్రామానికి చెందిన ముడావత్ సూర్యానాయక్‌ను పోలీసులు తహసీల్దార్ ఎడ్ల వెంకటేశ్వర్లు ఎదుట బైండోవర్ చేశారు. రాజవరం వాగునుంచి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండడంతో కేసు నమోదు చేశామని సత్ప్రవర్తన నిమిత్తం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్.ఐ కుర్మయ్య తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలి: ముదిగొండ

నాంపల్లి: ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యా సమస్యల పరిష్కారానికి ఏఐఎస్ఎఫ్ నిరంతర పోరాటాలు చేస్తుందన్నారు. ఈ నెల 12 అన్ని పాఠశాలలు, కళాశాలలు, మండల కేంద్రాలలో జెండాలు ఎగురవేసి, విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో పంబాల శంకర్, రాజు, శ్రవణ్, మల్లేష్, కిరణ్, నరేష్, మహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం

• ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి

నాంపల్లి: ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి విమర్శించారు. గురువారం మండలకేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేజీ టూ పీజీ ఉచిత విద్య, దళితులకు మూడెకరాల భూమి, పేదలకు రెండు పడక గదుల ఇళ్లు తదితర హామీలు నెరవేర్చకుండా సీఎం కేసీఆర్ మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. రెండేళ్లలో డిండీ ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు భూనిర్వాసితులకు పరిహారం ఇవ్వకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఇతర పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులపై తప్పుడు కేసులు పెడుతూ తమ పార్టీలో చేరేలా అధికార పార్టీ నాయకులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను కాంగ్రెస్ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి, 2019లో


సమావేశంలో మాట్లాడుతున్న ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి

గెలుపే లక్ష్యంగా పార్టీ పటిష్టతకు పాటుపడాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మల వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, సర్పంచ్ పి.శైలజశ్యాంసుందర్, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ నక్క చంద్రశేఖర్, ఎస్ఎంసీ చైర్మెన్ ఎదుళ్ల రాములు, వర్కాల కిరణ్‌కుమార్, కస్తూరి గోవర్ధన్, బి.సుదర్శనాచారి, కామనబోయిన యాదయ్య, టిప్పుసుల్తాన్, పి.రాధా కృష్ణ, పూల గిరి, టి.వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

'మొక్కలను రక్షించాల్సిన బాధ్యత మనందరిది'


మొక్కలు నాటుతున్న సర్పంచ్ పారిజాతాజనార్ధన్

చండూరు: నాటిన మొక్కలను రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, దీనికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ కలిమికొండ పారిజాతా జనార్దన్ అన్నారు. గురువారం హరితహారంలో భాగంగా బస్టాండు ఆవరణంలో మొక్కలను నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండల కేంద్రాన్ని పచ్చని పట్టణంగా తీర్చిదిద్దుదామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు దోటి వెంకటేష్‌యాదవ్, ఐతరాజు మల్లేష్, పున్న ధరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకలు

మునుగోడు: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించేలా సత్వర చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్ హెచ్.ప్రమీలకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీజిల్లా ఉపాధ్యక్షుడు కోమటి వీరేశం, మండల పార్టీ అధ్యక్షుడు బొడిగె అశోక్‌కుమార్, ఉదయ్‌కృష్ణ, నాయకులు బొల్గూరి రమేష్, రాజారాం, గజ్జల బాలరాజు, శంకర్‌రెడ్డి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలి


యూటీఎఫ్ అధ్వర్యంలో ధర్నా చేస్తున్న దృశ్యం

చండూరు: పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గురువారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చౌరస్తాలో సంఘం నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రామలింగయ్య మాట్లాడుతూ కొత్త పింఛన్ విధానం వలన ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం పింఛన్ అందకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురవున్నారని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు దోటి భిక్షపతి, ఐ.వెంకటయ్య, జ్ఞానేశ్వర్, అంజయ్య, సైదులు, అలివేలు, రేవతి, శశికళ పాల్గొన్నారు.

మునుగోడు: కాంట్రీబ్యూటరీ పెన్షన్‌పథకాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయసంఘాల పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మునుగోడు తహసీల్దార్ హెచ్.ప్రమీల, ఎంపీడీవో డి.సీతాకుమారిలకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కె.రత్నయ్య, నటరాజ్, సైదులు, సుధాకర్, ఈకారం యాదయ్య, వెంకులు, శేషు కుమార్, నిమ్మల రామేశ్వర్, వెంకటేశ్వర్, రామానుజ చార్యులు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంపై నిర్లక్ష్యం వీడాలి: ఏబీవీపీ


నాంపల్లి జూనియర్ కళాశాలలో బంద్ నిర్వహిస్తున్న దృశ్యం

నాంపల్లి: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై నిర్లక్ష్యం వీడాలని ఏబీవీపీ మండల కోకన్వీనర్ కె.హరికృష్ణ అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, సంక్షేమ వసతిగృహాలకు స్వంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. విద్యార్థులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు నక్క శివ, పన్నాల గణేష్, అశోక్, నాగరాజు, నాంపల్లి రమేష్, ఎస్కే.హాజీ, పూల శివ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


మర్రిగూడ మోడల్ కళాశాల నిరసన తెలుపుతున్న ఏబీవీపీ నాయకులు

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

చండూరు: ఏబీవీపీ కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జీ చేయడాన్ని నిరసిస్తు ఏబీవీపీ ఇచ్చిన కళాశాలల బంద్ విజయవంతమైంది. గురువారం మండల కేంద్రంలో ఏబీవీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తు, చౌరస్తాలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బాగ్ కన్వీనర్ పేర్ల గణేష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై శాంతియుతంగా కలెక్టరేట్ ముందు ధర్నా చేపడుతున్న ఏబీవీపీ కార్యకర్తలపై లాఠీచార్జీ చేయడం అమానుష మన్నారు. విద్యార్థుల త్యాగాల ఫలితంగా అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యార్థి ఉద్యమాలను అణచి వేయాలని చూస్తున్నారని ఆయన


చండూరులో సీఎం దిష్టిబొమ్మ దహనం

ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు దోటి శివ, మాదగోని స్వామి, నాగరాజు, రామకృష్ణ, సోమ రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: ఏబీవీపీ కార్యకర్తలపై పోలీసుల లాఠీచార్జీ నిరసనగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం మండల కేంద్రంలో కళాశాలలు బహిష్కరించి బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు చిలువేరు రమేష్, చిలువేరు శ్రీనులు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై శాంతియుతంగా కలెక్టర్ ముట్టడి చేస్తుండగా పోలీసులు విద్యార్థులపై లాఠీచార్జీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విద్యార్థులపై పెట్టిన కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజురియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

304వ రోజుకు దీక్షలు

చండూరు: గట్టుప్పల మండలం కోసం చేపడుతున్న దీక్షలు గురువారం నాటికి 304వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి వెంటనే మండలం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇడెం కైలాసం, భీమగాని మల్లేశం, బీపీఎల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



దీక్ష చేస్తున్న గ్రామస్థులు

కూరగాయలు

కిలోకు

మునుగోడు : దోస రూ.30, బెండ 20, కాకర 50, బీర 36, ఆలుగడ్డ 15, దొండ 20, వంకాయ 40, గోకరకాయ 30, చిక్కుడు 30, టమాట 50, పచ్చిమిర్చి 45, క్యాబేజీ 10, క్యారెట్ 20, సోరకాయ 20, బీన్స్ 40, కీరా 30, మునగ 15

గ్యాస్ సమాచారం

(మునుగోడు)

విజయలక్ష్మి భారత్ గ్యాస్ ఏజెన్సీలో బుక్ చేసుకున్న మూడు రోజుల్లో గ్యాస్ వస్తుంది. ఆన్‌లైన్ ఫోన్ నెంబర్. 08681 237858, 94401 56789

నల్లగొండ క్రైం : 9542011744
నల్లగొండ టౌన్ : 9441848394
నల్లగొండ అర్బన్ : 9948264839
నల్లగొండ రూరల్ : 9948131477
నల్లగొండ కల్చరల్ : 9989561808
స్టాఫ్ ఫొటోగ్రాఫర్ : 9885651126
రామగిరి : 9848981518

మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాన్ని పూర్తిచేస్తాం

● మునిసిపల్ కమిషనర్ రాజేందర్

రామగిరి: కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో వ్యక్తిగత మరుగు దొడ్ల నిర్మాణ లక్ష్యాన్ని పూర్తి చేస్తామని మునిసిపల్ కమిషనర్ రాజేందర్‌కుమార్, ఓడీఎఫ్ ప్రత్యేక అధికారి, సూర్యాపేట మునిసిపల్ కమిషనర్ సురేందర్ అన్నారు. గురువారం స్థానిక మునిసిపల్ కమిషనర్ ఛాంబర్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడారు. సిబ్బందికి వారికి కేటాయించిన వార్డుల్లో మరుగుదొడ్ల నిర్మాణంపై సమీక్షించారు. ఈనెల 15వ తేదీన మునిసిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మునిసిపాలిటీలను ఓడీఎఫ్‌గా ప్రకటిస్తున్న నేపథ్యంలో నల్లగొండ మునిసిపాలిటీలో కూడా ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ ఈఈ కందుకూరి వెంకటేశ్వర్లు, ఏసీపీ ప్రసాద్‌రావు, డీఈ రాములు, ఏఈలు రవిచంద్ర, అంజలి, యూస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ రాజేందర్‌కుమార్, సురేందర్



వినతిపత్రం అందజేస్తున్న నాగార్జున

నిధుల దుర్వినియోగంపై

ఆర్‌జేడీకి ఫిర్యాదు

నల్లగొండ విద్య: జిల్లా కేంద్రంలోని ఎస్సీ, మహిళ డిగ్రీ కళాశాలల్లో నిధుల దుర్వినియోగంపై టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ ఆర్‌జేడీ దర్శన్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఎస్సీ కళాశాలలో అనేక అక్రమాలకు పాల్పడి నిధుల దుర్వినియోగమయ్యాయని ఆరోపించారు. దీనిపై నామమాత్రపు విచారణ చేసి బాధ్యులపై ఎలాంటి చర్యలు, రికవరీ కాని చేయలేదని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పరీక్ష ఫీజు, స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వసూలు చేసి సుమారు ఐదేళ్లకు సంబంధించిన డబ్బులను జమచేయకుండా సొంత అవసరాలకు వాడుకొని అవినీతికి పాల్పడినట్లు ఆరోపించారు. వీటిపై వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని సంఘం నాయకులు కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మర బోయిన నాగార్జున, నాయకులు శంకర్, విజయ్, శంకర్, కిరణ్, నరేష్ పాల్గొన్నారు.



నోటీసు అంటిస్తున్న దృశ్యం

అద్దె బకాయిదారులకు నోటీసులు జారీ

రామగిరి: మునిసిపాలిటీకి చెందిన మడిగెల్లో అద్దెకు ఉంటూ సంవత్సరాలుగా అద్దె చెల్లించకుండా ఉండే బకాయిదారులకు మునిసిపల్ అధికారులు మూడు రోజులుగా రెడ్ నోటీసులు జారీ చేస్తున్నారు. దానిలో భాగంగా అందుబాటులో లేని బకాయిదారుల షాపుల షట్టర్లకు నోటీసులు అంటించారు. ఈ సందర్భంగా మునిసిపల్ రెవెన్యూ అధికారి ఆరీఫొద్దీన్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కార్యాలయ సమీపంలో ఉన్న 14 మడిగెలకు సంబంధించి యజమానులు 21 ఏళ్లుగా అద్దె చెల్లించడం లేదన్నారు. ఒక్కో మడిగెకు రూ.2లక్షల49వేల చొప్పున 14 మడిగెలకు రూ.35లక్షలు మునిసిపాలిటీకి రావాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. సంబంధిత బకాయిదారులకు రెడ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. రెడ్ నోటీసు అందుకున్న మూడు రోజుల్లో కార్యాలయానికి వచ్చి అద్దె చెల్లించాలని, లేనిచో షాపులో ఉన్న సామగ్రిని స్వాధీనం చేసుకొని సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు.

జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో జిల్లా నేతలు

నల్లగొండ విద్య: ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద నిర్వహిస్తున్న నిరవధిక దీక్షలో జిల్లాకు చెందిన నేతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రేఖల సైదులు, రాష్ట్ర కార్యదర్శి తెల్లమళ్ల యాదగిరి, నర్సింగం, రాజేశ్వరి, దీపక్, యాదగిరి, నరేష్, సురేష్ పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న నాయకులు

గంగపుత్రులకు

'డబుల్' ఇళ్లు మంజూరు చేయాలి

నల్లగొండ విద్య: అర్హులైన గంగపుత్రులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ గంగపుత్ర యువజన సంఘం నాయకులు కోరారు. గురువారం ఆ సంఘం ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జిల్లాలోని 21 గ్రామాల్లో గంగపుత్రులు సుమారు 40వేల మంది ఉన్నారని, వారికి సరైన ఇళ్లు లేక అద్దె ఇళ్లలో కాలం వెల్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన వారికి సర్వే చేసి డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో రాష్ట్ర కార్యదర్శి తాడెం రవికుమార్, నాయకులు గంగుల నాగరాజు, అంబటి పవన్, కొప్పు సోమయ్య, తిరుమలేష్, సతీష్, నాగరాజు, గిరిబాబు, మధు, శ్రీను, మత్స్యగిరి, దినేష్, మునాస సతీష్, నాని పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నల్లగొండ విద్య: సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని సీపీఎస్ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆడెపు జానయ్య, కొర్ర కృష్ణకాంత్ డిమాండ్ చేశారు. గురువారం కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానంలో ఉద్యోగికి పదవీ విరమణ అనంతరం వచ్చే పింఛన్ వృద్ధాప్య పింఛన్ కంటే దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగి చనిపోతే అతనికి వచ్చే గ్రాట్యూటీ సౌకర్యం కూడా లేదన్నారు. ఈ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లో సెప్టెంబర్ 1న మహాధర్నా నిర్వహిస్తున్నామని, ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం నాయకులు అంజయ్య, సైదులు, శ్రీనివాస్, లింగయ్య పాల్గొన్నారు.

పాపన్న జయంతి పోస్టర్ ఆవిష్కరణ

కనగల్: హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈ నెల 13న నిర్వహించే సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాల పోస్టర్‌ను జైగౌడ విద్యార్థి సంఘం నాయకులు గురువారం కనగల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పంతంగి పవన్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్నగౌడ్ బడుగు బలహీన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. నిజాం ప్రభువులకు ఎదురునిలిచిన యోధుడని పేర్కొన్నారు. గీత కార్మికులు, విద్యార్థులు మేధావులు జయంతి వేడుకలకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జైగౌడ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింగ్ చంద్‌గౌడ్, హర్షవర్ధన్, శంకర్, మహేశ్, కోటేశ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ



బెటాలియన్‌లో మాత్రలు వేస్తున్న కమాండెంట్

నల్లగొండ విద్య: అన్నెపర్తిలోని 12వ బెటాలియన్‌లోని పాఠశాలలో గురువారం నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ శ్రీనివాస్ కుమార్ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో....

జిల్లా కేంద్రంలోని మిర్యాలగూడ రోడ్డులో గల ఉన్న కేంద్రీయ విద్యాలయలో నులి పురుగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిప్పర్తి పీహెచ్‌సీ వైద్యులు సయ్యద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేశారు.

కార్యక్రమానికి ముందు కేంద్రీయ విద్యాలయ నుంచి అలకాపురి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థుల ర్యాలీ

నీటి సమాచారం

ఉదయం: సావర్కర్ నగర్, శివాజీ నగర్, గాంధీనగర్, లైన్‌వాడి, తులసినగర్, గొల్లగూడ, క్రాంతి నగర్, సతీష్ నగర్, కలెక్టర్ ఆఫీస్ ఏరియా, రహమత్ నగర్, ఇంజన్‌బావి, శ్రీరాంనగర్ కాలనీ, ఆయేషాకాలనీ, ఎల్లమ్మ దేవాలయ ప్రాంతం.

సాయంత్రం: పోలీస్ హెడ్‌క్వార్టర్స్, శివాజీనగర్, హైదరాబాద్ రోడ్డు, హౌజింగ్ బోర్డు కాలనీ, శ్రీనివాస్ కాలనీ, ప్రియదర్శినికాలనీ, డీవీకే రోడ్డు, అసద్ నగర్, లాయిన్‌నగర్, జీవీ గూడెంరోడ్డు, వీటీఆర్ కాలనీ, రామకృష్ణ కాలనీ.

కూరగాయల ధరలు

ఆలుగడ్డ 40, దోసకాయ 20, సొరకాయ 20, బెండకాయ 40, దొండకాయ 10, వంకాయ 40, పొట్లకాయ 40, కాకరకాయ 60, బీరకాయ 60, టమాటా 70, క్యాప్సికం 60, గోకరకాయ 40, పచ్చిమిర్చి 80, క్యారెట్ 40, క్యాబేజీ 50, బీట్‌రూట్ 60, బీన్స్ 60, ఉల్లిగడ్డ 15.

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: ఒక రోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు. (08682-244684), ఆన్‌లైన్ బుకింగ్ నెం: 9848824365

హైదరాబాద్ రోడ్డు: ఒక రోజు ముందు బుక్ చేసిన వారికి, ఫోన్- 08682-247001/ ఆన్‌లైన్ బుకింగ్- 9440156789

హెచ్‌పీ: ఒకరోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు. 08682-248587 ఆన్‌లైన్ 9666023456

ఇండేన్: ఒకరోజు ముందు బుక్‌చేసుకున్న వారికి (08682-229944), ఆన్‌లైన్ బుకింగ్- 9848824365

సినిమాలు

తిరుమల - ఫిదా

వెంకటేశ్వర - లై

పీవీఎన్ - నేనే రాజు నేనే మంత్రి

(రామగిరి)

సీపీఎస్ విధానం రద్దు చేయాలి: కల్పన

గుర్రంపోడు : రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న సీపీఎస్ విధానంతో ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు నష్టం జరుగుతుందని టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షురాలు కె. కల్పన అన్నారు. గురువారం సీపీఎస్ విధానంలో పాత పింఛన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి అనంతరం తహసీల్దార్ సురిగి సైదులు, ఎంపీడీవో పూలమ్మకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు శ్యాంకుమార్, రమేష్, అబ్దుల్ హకీల్, కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆధునికీకరణకు నోచుకోని కాలువలు

- కంపచెట్లతో కూరుకుపోయిన కాలువలు
- పట్టించుకోని అధికారులు

గుర్రంపోడు : ఏఎమ్మార్పీ కాలువలు గత కొంత కాలంగా ఆధునికీకరణకు నోచుకోవడంలేదు. ఫలితంగా కంపచెట్లతో నిండి కాలువలు ఉనికిని కోల్పోతున్నాయి. దీంతో సక్రమంగా నీరందక చివరి భూములు ఎండిపోయే పరిస్థితి. దీంతో ఆయకట్టు సాగు ప్రశ్నార్థకంగా మారింది. పేరుకు ఆయకట్టులో కాలువలకు నీరు ఇస్తారో ఇవ్వరోన్న సందేహంలో రైతులు ఉన్నారు. ఖరీఫ్‌కు ముందు గతంలో కాలువల్లో కంపచెట్లు తొలగించేవారు. ఈ సారి ఆ ఊసేలేకపోవడంతో ఖరీఫ్ సీజన్‌లో నీరు అందేది ఎలా అని రైతులు ఆందోళన చెందుతున్నారు.



కాలువలో పెరిగిన కంపచెట్లు

లైనింగ్‌లు, మరమ్మతులే పరిష్కారం

ఏఎమ్మార్పీని ఆరుతడి పంటలకే డిజైన్ చేసినందున నిర్దేశించిన నికర జలాలను 15టీఎంసీలు, వరదలు వచ్చినప్పుడు 30టీఎంసీల నీటిని వాడుకోవడానికి మాత్రమే వీలుంది. గత రెండు, మూడు ఏళ్లుగా సకాలంలో సాగర్ రిజర్వాయర్‌లో సరిపడా నీరులేక నీటి విడుదల అస్తవ్యస్తంగా మారింది. గతంలో నీరు వదిలినప్పుడు వారబందీ పద్ధతిలో 10రోజులకు ఓ సారి నీరు అందిస్తున్నా చివరి భూములకు నీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఏఎమ్మార్పీ ప్రధాన కాలువకు మేజర్‌కాలువలకు సిమెంట్ లైనింగ్‌లు, పకడ్బందీగా గేట్ల నిర్వహణ చేపట్టాల్సి ఉన్న అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడంలేదు. 130కిలోమీటర్ల పొడవు గల కాలువకు రూ. 100కోట్లు, 250 కిలోమీటర్ల పొడవు గల మేజర్ కాలువలకు రూ. 150 కోట్లతో 2005 సంవత్సరంలో పరిపాలన పరమైన అనుమతులు లభించాయి. బడ్జెట్ కేటాయింపులు జరగకపోవడంతో పనులు చేపట్టలేదు. ఇటీవల సవరించిన రేట్ల ప్రకారం గత ఏడాది ప్రధాన కాలువలకు రూ. 200ల కోట్లు, మేజర్‌లకు రూ. 250 కోట్లకు సీసీ లైనింగ్‌లకు ప్రతిపాదనలు పంపించారు. నేటికి అధికారులు ఆ ఊసే ఎత్తడంలేదు. కాలువలు ఆధునీకరించి పూర్తి స్థాయిలో నీరందించాలని రైతులు కోరుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



ఏఎమ్మార్పీ ప్రధాన కాలువలు, మేజర్ కాలువలకు మరమ్మతులు చేపట్టాలి. కాలువల్లో పెరిగిన కంపచెట్లు, పిచ్చిమొక్కలు తొలగించాలి. చెట్లు పెరగడంతో చివరి భూములకు నీరు అందడంలేదు.

-రేపాక లక్ష్మీపతి రైతు, గుర్రంపోడు

ఇంటర్వ్యూ



నిరంతరాయంగా
విద్యుత్ సరఫరా

ప్రభాకర్‌రెడ్డి, విద్యుత్ ఏఈ

ఆంధ్రజ్యోతి : మండలంలో 24 గంటల సరఫరా ఎలా ఉంది?

ఏఈ : మండలంలో అన్ని సబ్‌స్టేషన్ల పరిధిలో నిరంతర కరెంట్ ఇస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : నిరంతర కరెంట్‌పై రైతుల స్పందన ఎలా ఉంది?

ఏఈ : నిరంతర కరెంట్‌తో తమ బోర్లు వట్టిపోతున్నాయని, కరెంట్ తగ్గించాలని తమ మోటర్లు బంద్ చేసిన బోర్లలో బాగా ఉన్న రైతులు మోటర్లు బంద్ చేయడంలేదని కరెంట్ తగ్గించాలని రైతులు కోరుతున్నారు.

ఆంధ్రజ్యోతి : అక్రమ విద్యుత్ వినియోగదారులకు మీరిచ్చే సూచనలు ఏమిటి?

ఏఈ : దీన్‌దయాల్ కింద రూ.120కే ఇంటికి మీటర్, సర్వీస్ వైరు, బల్బు అందిస్తున్నాం. అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు ఇస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.

● గుర్రంపోడు

విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి

గుర్రంపోడు : తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ తహసీల్దార్ సురిగి సైదులుకు బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం ఈ ఉత్సవాలను నిర్వహించకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో మట్టిపల్లి శేఖర్, విశ్వరూపచారి, ఐతేరాజునాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలల బంద్ విజయవంతం

హాలియా: రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏబీవీపీ ఆధ్వర్యంలో మండలంలో నిర్వహించిన కళాశాలల బంద్ విజయవంతంగా ముగిసింది. ఈసందర్భంగా ఏబీవీపీ మండల కన్వీనర్ మనోహర్‌నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను నీరుకారుస్తుందన్నారు. కార్యక్రమంలో ఆకుల నరేష్, సురభి మహేష్, శ్రీకాంత్, ఆనంద్‌రెడ్డి, గోపి, సాయి, విక్రమ్, మహేష్, పవన్‌కుమార్, జగదీష్, రాజు పాల్గొన్నారు.

నిడమనూరు మండల సమావేశం నేడు

నిడమనూరు: నిడమనూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో తుంగతుర్తి వెంకటాచారి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ దాసరి నర్సింహ అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్న జనరల్ బాడీ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, గౌరవ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు. అధికారులు తమ శాఖలకు సంబంధించిన నివేదికలతో హాజరుకావాలని సూచించారు.

మెగ్యాతండాలో తీజ్ సంబరాలు



తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఎంసీ. కోటిరెడ్డి

తిరుమలగిరి(సాగర్): మండల పరిధిలోని మెగ్యాతండాలో గిరిజన సంప్రదాయ తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తండాలో గిరిజనులు, గిరిజనయువతులు మొలకల బుట్టలను నెత్తిన పెట్టుకొని సంప్రదాయ నృత్యాలు చేశారు. శ్రావణమాసంలో ఈ పండుగను గిరిజనులు ఎంతో వేడుకగా జరుపుకుంటారని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా టీఆర్ఎస్ నాయకుడు ఎమ్.సి. కోటిరెడ్డి హాజరయ్యారు.

జనరల్‌బాడీ సమావేశానికి విధిగా హాజరుకావాలి

● ఎంపీపీ అల్లి నాగమణి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నాగమణిపెద్దిరాజు

హాలియా: మండల సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు విధిగా హాజరు కావాలని మండల ఎంపీపీ అల్లి నాగమణిపెద్దిరాజు అన్నారు. హాలియాలోని అనుముల ఎంపీడీవో కార్యాలయంలో పాత అనుముల మండలం సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. పాత అనుముల మండలంలో 26 గ్రామ పంచాయతీలకు గాను 5గురు సర్పంచ్‌లు, 7గురు ఎంపీటీసీలు సమావేశానికి హాజరయ్యారు. కొంత మంది అధికారులు గైర్హాజరు కావడం, మరికొంత మంది హాజరైన తమ శాఖకు సంబంధించిన సమావేశంలో పాల్గొన్న ఎంపీటీసీ మాకమళ్ల జంగయ్య మరుగుదొడ్లు నిర్మించినా నేటికి బిల్లులు అందడం లేదని ప్రశ్నించగా మరో వారం రోజుల్లో బిల్లులు అందుతాయని జవాబు ఇచ్చారు. అదే విధంగా ఎంపీటీసీ వెంకటేశ్వర్లు హరిత హారం కింద నాటిన మొక్కలు 80శాతం చనిపోయాయని, నాటడంతో పాటు సంరక్షించడానికి కంచెలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీవో జానయ్య, సలహాదారుడు అల్లి పెద్దిరాజు, ఎంపీటీసీలు చెరుపల్లి ముత్యాలు, మాకమళ్ల జంగయ్య, యడవల్లి దిలీప్‌రెడ్డి, బుర్రి రాంరెడ్డి, కూరాకుల వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు ఆంగోతు భగవాన్‌నాయక్, చంద్రయ్య, సుదర్శన్, రంగసాయి, అధికారులు తరిరాము, హరీష్, సంతోషి, సాయిప్రసాద్, సుభాష్, పద్మావతి, వరలక్ష్మి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు

డిప్యూటీ డీఎంహెచ్‌వో కృష్ణకుమారి

నాగార్జునసాగర్: ఒక సంవత్సరం వయస్సు నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు ఆరునెలలకు ఓ సారి తప్పక వేసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో కృష్ణకుమారి అన్నారు. గురువారం సాగర్‌లో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ ఆమె కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ రోజు మాత్రలు వేసుకోని విద్యార్థులకు ఈ నెల 23వ తేదిన మాప్‌అప్ డే నిర్వహించి మాత్రలు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ సిబ్బంది హరికృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, ఎంపీహెచ్‌ఏలు విజయలక్ష్మీ, గంగాబాయి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జైసన్, లలిత, ఆహల్య లక్ష్మీ, రవీందర్‌రెడ్డి, యాదులాల్, బ్రహ్మాచారీ, జ్యానేష్, జగదీష్, వనజాత తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు మాత్రలు వేస్తున్న దృశ్యం

కనుల విందుగా బోనాలు



బోనాలతో మహిళలు

త్రిపురారం: మండలంలోని సత్యనారాయణపురంలో బోనాల పండుగను మహిళలు సాంప్రదాయ బద్ధంగా గురువారం నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపు చేసి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదయ్య మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా జరుపుకుంటున్న పండుగకు ప్రభుత్వం చేయూత నివ్వాలని కోరారు. కార్యక్రమంలో బొల్లం సైదులు, రాములు, మంజు తదితరులు పాల్గొన్నారు.

పంటలో కలుపు నివారణ కీలకం

త్రిపురారం: వరి పంటలో కలుపు నివారణ కీలకం అని భారతీయ కలుపు నివారణ కేంద్రం శాస్త్రవేత్త ఉమాదేవి అన్నారు. మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో వరి పంటలను పరిశీలించి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నివారణ చర్యలను సూచించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు బాలాజీనాయక్, శంకర్ పాల్గొన్నారు.

కూరగాయలు

మార్కెట్ ధరలు (కిలో)

హాలియా: టమాట 50, వంకాయ 30, పచ్చిమిర్చి 70, బెండకాయ 30, దొండకాయ, 25, దోసకాయ 15, గోకర 35 ఆలుగడ్డ 35, చామగడ్డ 35 ఉల్లిగడ్డ 15, కీరా 40, క్యారెట్ 70, బీట్‌రూట్ 40

గ్యాస్ సమాచారం

వివేకానంద గ్యాస్ఏజెన్సీ (హాలియా)
ఫోన్ నెంబర్: 08680 278999

జూలై 15వరకు బుక్ చేసుకున్న వారికి సరఫరా చేస్తారు.

సినిమాలు (హాలియా)

అచ్చిరెడ్డి: ఫిదా

ఆంధ్రజ్యోతి
5 దేవరకొండ
నల్లగొండ ● శుక్రవారం 11 ఆగస్టు 2017
దేవరకొండ | పీఏ.పల్లి | చింతపల్లి | డిండి | చందంపేట | నేరేడుగొమ్ము | కొండమల్లేపల్లి

దేవరకొండ ముఖ్య ప్రజాప్రతినిధులు, అధికారుల ఫోన్ నెంబర్లు

జడ్పీ చైర్మన్	నేనావత్ బాలూనాయక్	9440867082	నగర పంచాయతీ వైస్‌చైర్మన్	జాన్‌యాదవ్	9440113830
ఎమ్మెల్యే	ఆర్.రవీంద్రకుమార్	9440140755	దేవరకొండ డీఎస్పీ	రవికుమార్	9440795638
ఎంపీపీ	శ్రీనివాస్ యాదవ్	9949014329	దేవరకొండ ఆర్డీఓ	లింగ్యానాయక్	8332843720
నగరపంచాయతీ చైర్మన్	మంజ్యానాయక్	9618455166	జడ్పీటీసీ	ఆలంపల్లి నర్సింహ	9440335121

శిథిలావస్థలో పాఠశాల భవనం

● పెచ్చులు ఊడిపడుతున్న పైకప్పు
● ఆందోళనలో డిండి జెడ్పీ విద్యార్థులు
● పట్టించుకోని అధికారులు

డిండి: మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల భావనం శిథిలావస్థకు చేరుకుంది. సరస్వతి నిలయాలుగా చెప్పుకుంటున్న ప్రభుత్వ పాఠశాలలపై పాలకులు, అధికారులు నిర్లక్ష్యం చూపతున్నారు. ఈ శిథిలావస్థకు చేరిన భవనాలలోనే వి ద్యార్థులు విద్యను అభ్యసిస్తు న్నారు. విద్యకు అరకొర నిధులు కేటాయించడంతో ప్రభుత్వ పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. కాగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ఉపాధ్యాయులు లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. డిండి మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల భవనాన్ని 60 ఏళ్ళ క్రితం నిర్మించారు. పాఠవాల భవనం శిథిలాస్థలకు చేరడంతో పాఠశాల పైకప్పు పెచ్చులు పెచ్చులుగా రాలిపడుతుంది. ఇనుప చువ్వలు కనిపిస్తున్నాయి. వర్షం కురిస్తే పైకప్పు నుంచి తరగతి గదుల నిండా నీరు చేరుతుంది. తెలుగు, ఆంగ్ల మాధ్యమం ద్వారా విద్యా బోధన చేయబడుతున్న ఈ పాఠశాలలో 400ల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అదనపు తరగతి గదులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శిథిలావస్థకు చేరుకున్న భవనం ఎప్పుడు కూలి మీద పడుతుందోనన్న భయాందోళన విద్యార్థుల్లో నెలకొంది. ఈ పాఠశాలతోపాటు మండలంలోని తవక్లాపూర్, కందుకూర్, డిండి పాఠశాలల భవనాలు సైతం శితిలావస్థకు చేరుకున్నాయి. పాఠశాలకు అసంపూర్తి ప్రహరీ నిర్మాణం ఉండడంతో పలు కార్యక్రమాలకు నిలయంగా మారింది.

వర్షం పడితే తరగతులు జరుగవు



వర్షం కురిస్తే తరగతి గదులలోకి పైకప్పుల నుంచి నీరు వస్తుంది. తరగతి గదులు నీటితో నిండిపో తాయి. ఆరోజు పాఠాలు సాగవు. పైకప్పు పెచ్చులు ఊడి రాలుతున్నాయి. తరగతి గదులలో కూర్చోవాలంటేనే భయంగా ఉంది.

- కృష్ణ, విద్యార్థి



డిండి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, (ఇన్ సెట్లో) చువ్వలు తేలిన పై కప్పు

ఇంటర్వ్యూ



ప్రయాణికులు కోరిన ప్రాంతాలకు

ఆర్టీసీ బస్సులు

- రవీందర్, ఆర్టీసీ డీఎం

ఆంధ్రజ్యోతి: దేవరకొండ డిపో పరిధిలోని గ్రామీణ ప్రాంతాలకు బస్సులు నడపడంలేదన్న ఫిర్యాదులమాటేమిటి?

డీఎం: రోడ్డు సౌకర్యం ఉన్న అన్ని గ్రామాలకు బస్సులు నడుపుతూనే ఉన్నాం. సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి.

ఆంధ్రజ్యోతి: దేవరకొండ డిపోలో ఎన్ని బస్సులు ఉన్నాయి?

డీఎం: దేవరకొండ డిపోలో 101 బస్సులు నడుస్తున్నాయి.

ఆంధ్రజ్యోతి: ప్రయాణికులకు మీరిచ్చే సలహాలు, సూచనలు ఏమిటి?

డీఎం: ఆర్టీసీ ప్రయాణం సురక్షితం. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించవద్దు. ప్రయాణికుల కోరిక మేరకు అదనపు బస్సులు నడుపుతాం.

- దేవరకొండ

ఎంపీ గుత్తా సఖేందర్‌రెడ్డికి వినతి



గుత్తా సుఖేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

దేవరకొండ టౌన్: ఆలిండియా గ్రామీణ డాక్‌సేవక్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. నాలుగు నెలలు గడుస్తున్నా తమ సమస్యలు ఇంతవరకు పరిష్కరించలేదని, పార్లమెంట్‌లో ఈ అంశాన్ని లేవనెత్తి త్వరగా పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసినవారిలో దామోదర్ రెడ్డి, లక్ష్మీనర్సయ్య, యాదయ్య, దస్రు, రవీందర్‌రెడ్డి, హనుమంతు, వీరయ్య, రామకృష్ణ, యాదగిరి, నారయ్య పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మ పండుగ



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

దేవరకొండ టౌన్: పట్టణంలోని ముత్యాలమ్మ వీధిలోని పెద్దమ్మ దేవాలయంలో యాదవులు పెద్దమ్మ పండగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భారీ ఎత్తున మహిళలు దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం యాదవ సంఘం ఆధ్వర్యంలో అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దేవరకొండ సీఐ రామకృష్ణ, ఏఎస్ఐ నందులాల్‌ను సన్మానించారు. కార్యక్రమంలో యాదవసంఘం నాయకులు నక్క వెంకటేష్, సత్తయ్య, వెంకటయ్య, యాదయ్య, ఇద్దయ్య, నేతాళ్ల వెంకటేష్, మల్లిఖార్జున్, రాములు, శీను, శంకర్, సైదులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

● డీఎంవో డాక్టర్ ఓం ప్రకాష్



విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు వేస్తున్న మండల వైద్యాధికారి

చింతపల్లి: నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రవణ్‌కుమార్ అన్నారు. గురువారం ప్రపంచ నులిపురుగుల నివా రణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పీహెచ్‌సీ సిబ్బంది అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో నులిపురుగుల మాత్రలు అందజేశారు. 6312 మంది పిల్లలకు మాత్రలు వేసినట్లు వైద్యాధికారి పేర్కొన్నారు. నులిపురుగుల వల్ల ఆకలి మందగించడంతోపాటు ఇతర అనారోగ్యాలకు గురవుతారని తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది పద్మ, మాస రవికుమార్, డి.జయ, ఎల్.యాదయ్య, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

డిండి: నులిపురుగల నివారణకు వ్యక్తిగత పరి శుభ్రత పాటించాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఓం ప్రకాష్ విద్యార్థులకు సూ చించారు. గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. మలమూత్ర విసర్జన తరువాత ఆహారం తీసు కునేముందు తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈనెల 17 నుంచి సెప్టెంబర్ 23వ తేది వరకు వేయనున్న మీజిల్స్, రూబెల్లా టీకాలను 9 నెలల వయస్సు నుంచి 15 ఏళ్లలో పు పిల్లలందరికి వేయించాలని తెలిపారు. కార్య క్రమంలో మండల వైద్యాధికారి రఘురాంనాయక్, సబ్ యూనిట్ అధికారి ఖలీం, హెల్త్ సూపర్‌వైజర్ విజయమ్మ, ప్రిన్సిపాల్ అనురాధ, సిబ్బంది పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వాడాలి...

పెద్దఅడిశర్లపల్లి: నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వాడాలని ఎంపీపీ మేడారం రాజమ్మ నారాయణ అన్నారు. గురువారం నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలో కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి మాట్లాడారు. మండల వైద్యాధికారిణి హిమబిందు మాట్లాడుతూ సంవత్సరం నుంచి 15 ఏళ్లలోపు వయస్సు లోపు చిన్నారులు మాత్రలు వాడాలని సూచించారు. గ్రామాల్లో కూడా మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో వేమారెడ్డి, ఉపాధ్యాయులు మునా, విద్యార్థులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలల తరగతుల బహిష్కరణ

డిండి: ఏబీవీపీ కార్యకర్తలపై లాఠీచార్జి నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలల విద్యార్థులు తరగతులు బహిష్కరించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు రాఘవేందర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి జరపడం అమానుషమని అన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సైదులు, సాయి, నాగభూషణ్, సాయి గౌడ్, శివ, నరేష్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

'వసతిగృహాల్లో మౌలిక వసతులు కల్పించాలి'

దామరచర్ల : ఎస్సీ వసతిగృహాల్లో ప్రభుత్వం తక్షణమే మౌళిక వసతులు కల్పించాలని ఎస్‌టీఆర్ఎస్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు పోలేపల్లి ఉదయ్‌కుమార్ కోరారు. గురువారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ చెప్పిన కేజీ టూ పీజీ ఉచిత విద్య మాటలకే పరిమితమైందన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో పలు సమస్యలు నెలకొన్నాయని ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమావేశంలో నాయకులు చంద్రశేఖర్, నవీన్, సతీష్, సంజీవ్, నాగరాజు, శివాజీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు

కూరగాయల ధరలు

టమాట కిలో రూ.60, ఆలుగడ్డ40, పచ్చిమిర్చి80, బెండకాయ40, కాకరకాయ 40, దొండకాయ40, క్యాబేజీ 45, దోసకాయ40, క్యారెట్30, బీరకాయ40, చిక్కుడు60, చామగడ్డ25, వంకాయ30, పాలకూరకట్ట10, కొత్తిమీర5, పుదీన5.

సినిమాలు

దేవరకొండ
మనోజ్ - ఫిదా
శ్రీవెంకటేశ్వర - జయ జానకి నాయక

గ్యాస్ సమాచారం

ఈనెల 5 వరకు బుక్ చేసుకున్న హెచ్‌పీగ్యాస్ వినియోగదారులకు దేవరకొండ పట్టణంతోపాటు పెద్దవూర మండలంలో శుక్రవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

'వసతిగృహాల్లో మౌలిక వసతులు కల్పించాలి'

దామరచర్ల : ఎస్సీ వసతిగృహాల్లో ప్రభుత్వం తక్షణమే మౌలిక వసతులు కల్పించాలని ఎస్‌టీఆర్ఎస్ రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు పోలేపల్లి ఉదయ్‌కుమార్ కోరారు. గురువారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ చెప్పిన కేజీ టూ పీజీ ఉచిత విద్య మాటలకే పరిమితమైందన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో పలుసమస్యలు నెలకొన్నాయని ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమావేశంలో నాయకులు చంద్రశేఖర్, నవీన్, సతీష్, సంజీవ్, నాగరాజు, శివాజీ, రమేష్ పాల్గొన్నారు

మునిసిపల్ కార్యాలయంలో లోపించిన పారిశుధ్యం


శిథిలావస్థకు చేరిన మునిసిపల్ డంపింగ్ తొట్లు(ఫైల్ ఫోటో)

● పట్టించుకోని మునిసిపల్ అధికారులు

మిర్యాలగూడ టౌన్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమాలతో ప్రజలను చైతన్య పరుస్తున్నాయి. కానీ పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన మునిసిపల్ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. ఆదర్శంగా ఉండాల్సిన మునిసిపల్ కార్యాలయ ప్రాంగణం అపరిశుభ్రంగా మారింది. కార్యాలయ ప్రాంగణంలో చెత్తకుప్పలు దర్శనం ఇస్తున్నాయి. గత ఏడాది స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో మిగిలి పోయిన మొక్కలు మూలన పడిఉండగా వాటిపై మరమ్మతులకు గురైన వాహనాలను నిలిపిఉంచారు. మునిసిపల్ పారిశుధ్య వాహనాలు పార్క్ చేసే స్థలంలో గుంతలు ఏర్పడడంతో వర్షం కురిసిన సమయంలో నీరు అధికంగా నిలుస్తోంది. మినీ రవీంద్రభారతి వైపున ఉన్న కార్యాలయ పహారి నిర్మించిన కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో అనతి కాలంలోనే పూడిపోయింది. గోడ కూలి నెలలు గడుస్తున్నప్పటికీ అటు అధికారులు ఇటు పాలకవర్గ సభ్యులు పట్టించుకోవడం లేదు. పట్టణ పరిధిలో కాలం చెల్లిన ట్యూబ్‌లైట్లను కార్యాలయం ప్రాంగణంలో ఓ మూలన వేస్తున్నారు. కుప్పలుతెప్పలుగా పేరుకుపోయిన ట్యూబ్‌లైట్ల కింద విష పురుగులు చేరుతున్నాయని పారిశుధ్య కార్మికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయ రూఫ్ శిథిలావస్థకు చేరుకుంది. ఓవర్ ట్యాంకు తరచుగా నిండి నీరు వృథాగా అవుతుండటంతో కార్యాలయ పైభాగమంతా పాకురు పట్టింది. ఆదర్శ మునిసిపాలిటీగా పట్టణాన్ని తయారు చేస్తామని పేర్కొంటున్న అధికారులు, పాలకవర్గ సభ్యులు కార్యాలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పౌరసేవలను పొందేందుకు వచ్చే ప్రజలంటున్నారు.


కూలిన మునిసిపల్ కార్యాలయం ప్రహరీ(ఫైల్ ఫోటో)

కార్యాలయ ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచుతాం



కార్యాలయ సిబ్బంది, కార్మికులు విధి నిర్వహణలో ఉంటున్నారు. అంతేగాక సిబ్బంది కొరత అధికంగా ఉంది. స్వచ్ఛ తెలంగాణ, మూడో విడత హరితహార కార్యక్రమం, పనులతో పాటు జియో ట్యాగ్ఇన్ పనుల్లో నిమగ్నం అవుతున్నారు. కార్యాలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

- సత్యబాబు, కమిషనర్

ఇంటర్వ్యూ



గ్రంథాలయ అభివృద్ధికి దాతలు సహకరించాలి

చంద్రకళ, గ్రంథాలయ అధికారి

ఆంధ్రజ్యోతి: గ్రంథాలయంలో ఎన్ని పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి?

గ్రంథాలయ అధికారి: పాఠకుల కోసం గ్రంథాలయంలో 23వేలకుపైగా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. పట్టణ పరిసర ప్రాంత దాతలు సహరిస్తే గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం.

ఆంధ్రజ్యోతి: పాఠకులకు వసతి సౌకర్యాలు ఎలా ఉన్నాయి?

గ్రంథాలయ అధికారి: పాఠకులకు పూర్తి స్థాయిలో వసతి సౌకర్యాలు కల్పిస్తున్నాం. పది దినపత్రికలతో పాటు వార, పక్ష, మాస పత్రికలను అందుబాటులో ఉంచుతున్నాం.

ఆంధ్రజ్యోతి: పోటీ పరీక్షలకు సంబంధించి అన్ని పుస్తకాలు అందుబాటులో ఉన్నాయా?

గ్రంథాలయ అధికారి: పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల కోసం 90శాతం పుస్తకాలు అందుబాటులో ఉంచాం. మరి కొన్ని పుస్తకాలకోసం ఇండెంట్ పెట్టాం.

● మిర్యాలగూడ టౌన్

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

● ఎంపీడీవో ఉమాదేవి

దామరచర్ల : ప్రజలు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎంపీడీవో ఉమాదేవి సూచించారు. గురువారం మండలంలోని వాచ్యాతండలో జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఆమె వెంట ఐకేపీ ఏపీఎం లక్ష్మినారాయణ, ఏపీవో నాగేశ్వరరావు, సర్పంచ్ శశికళ, కార్యదర్శి భిక్షంరాజు ఉన్నారు.


మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

రేషన్‌షాపులో విజిలెన్స్ తనిఖీలు

మిర్యాలగూడ : ఈదులగూడలోని 33వ నెంబర్‌గల రేషన్ షాపులో విజిలెన్స్ అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. నల్లగొండ విజిలెన్స్ ఎస్ఐ అయూబ్ గౌస్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు స్టాక్ రికార్డును పరిశీలించారు. బియ్యం నిల్వలో 3.54క్వింటాళ్ల బియ్యం అధికంగా ఉండడంతో సదరు రేషన్ డీలర్ నాగమణేమ్మపై సివిల్ సప్లయ్ చట్టంలోని 6(ఏ) కింద అధికారులు కేసు నమోదు చేశారు. తనిఖీల్లో ఎంఆర్ఐ శ్రీకాంత్, వీఆర్‌వో మల్లేశం పాల్గొన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

ఆంగ్ల మాధ్యమంపై పట్టు సాధించాలి

మిర్యాలగూడ టౌన్: విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంపై పట్టు సాధించేందుకు కృషి చేయాలని బకాల్‌వాడీ ప్రభుత్వం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తమరావు అన్నారు. పాఠశాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన లెర్నింగ్ ఎన్‌హాన్‌మెంట్ కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ఆంగ్ల భాషలో చదవటం, రాయటం, మాట్లాడటం లాంటి సామర్థ్యాలను పెంపొందించుకుంటేనే పోటీని ఎదుర్కోవచ్చన్నారు. విద్యార్థుల్లో ఆంగ్ల భాష నైపుణ్యాలను పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం అభ్యసన అభివృద్ధి కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మౌజామ్ హుస్సేన్, బ్రహ్మాచారి, ఆనందగిరి, కస్తూరి ప్రభాకర్, చంద్రయ్య, శౌరి, శ్రీనివాసరెడ్డి, వెంకట్‌రెడ్డి, సరస్వతి, శైలజ, పుష్పలత, మాధవి, స్కైలాబ్, సైదాచారి, నాగరాణి, పద్మ, సోమ్లా తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వేములపల్లి: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని టీఆర్ఎస్ మండల నాయకులు చిర్ర మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఉప్పల శంకర్ కుమారుడు మహేష్ అనారోగ్యంతో చికిత్స పొందగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు సహకారంతో సీఎం సహాయ నిధినుంచి మంజూరైన రూ.60వేల చెక్కును ఆయన అందజేశారు. అదేవిదంగా బొంగర్ల నాగమ్మకు రూ.12వేల చెక్కు మంజూరు కాగా అందజేశారు. కార్యక్రమంలో పుట్టల భాస్కర్, గోపాల్‌రావు, పౌల్, ప్రతాప్, రాజు పాల్గొన్నారు.


చెక్కును అందజేస్తున్న దృశ్యం

విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

మిర్యాలగూడ టౌన్: ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరించిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఖమ్మంపాటి శంకర్ అన్నారు. గిరిజన గురుకుల పాఠశాలలో పాముకాటుకు గురై పట్టణంలో చికిత్స పొందుతున్న విద్యార్థి తేజావత్ చందర్‌ను గురువారం ఆయన పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జగన్‌నాయక్, ఎర్ర శ్రీకాంత్, సిద్దు, నవీన్, అహ్మద్, సాయి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల బంద్ విజయవంతం

మిర్యాలగూడ టౌన్: విద్యార్థులపై లాఠీచార్జికి నిరసనగా ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన కళాశాల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏబీవీపీ నగర విభాగ్ కన్వీనర్ చిత్రాల అజయ్ మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం విద్యార్థులే అణచివేతకు గురి కావడం దురదృష్టకరమన్నారు. బంద్‌కు సహకరించిన విద్యార్థులకు, కళాశాల యాజమాన్యాలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మనోజ్, రాంబాబు, రాజేష్, శ్రీనివాస్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'చట్టసభల్లో సమన్యాయం కోసం పోరాడాలి'

మిర్యాలగూడ అర్బన్ : చట్టసభల్లో సమన్యాయం కోసం బడుగు, బలహీన వర్గాల ప్రజలు సవిష్టిగా పోరాటాలు చేపట్టాల్సిన అవసరం ఉందని సకలజనుల డివిజన్ కన్వీనర్ డాక్టర్ జాడి రాజు అన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 70ఏళ్లు గడిచినా బడుగు, బలహీన వర్గాలకు సముచిత న్యాయం దక్కలేదన్నారు. అనంతరం అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను యువకులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమసంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు, మహేష్‌చారి, భరత్, కల్యాన్, కృష్టంరాజు, లక్ష్మయ్య, నరేష్, కొండల్, లోకేష్, అంజి, దుర్గాప్రసాద్, నిఖిల్, అమర్‌సింగ్ పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కిలోకు : టమాట రూ.50, వంకాయ 30, పచ్చిమిర్చి 60, బెండ 32, దొండ 20, దోసకాయ24, బీర 40, చిక్కుడు40, గోకర 30,ఆలుగడ్డ20, చామగడ్డ 40, ఉల్లిగడ్డ26, కీర40, క్యారెట్80, బీట్‌రూట్ 60.

మాంసం ధరలు (కిలోకు)

మటన్ కేజీ ధర - రూ.460
చికెన్ కేజీ ధర - రూ.146

గ్యాస్ సమాచారం

ఇండేన్: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9848824365

హెచ్‌పీ: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9666023456

సినిమాలు

రాఘవ	నక్షత్రం
శ్రీనివాస	ఫిదా
వెంకటేశ్వర	గౌతమ్‌నందా

● మిర్యాలగూడ టౌన్

కస్టం మిల్లింగ్ కోటాకు కోత

గడువులోగా లక్ష్యం పూర్తయ్యేనా..!

ఇప్పటి వరకు చెల్లించింది 62శాతమే...

బియ్యం ధరలకు రెక్కలే కారణం



మిర్యాలగూడ: బహిరంగ మార్కెట్లో బియ్యం ధరలు భగ్గుమంటున్నాయి. ఫలితంగా రైస్‌మిల్లర్లు కస్టం మిల్లింగ్ (సీఎంఆర్) బియ్యం కోటాకు కత్తెరేసి ప్రభుత్వానికి సరఫరా చేయాల్సిన బియ్యం కోటాను బహిరంగ మార్కెట్లో విక్రయించి లాభాలు ఆర్జిస్తున్నారు. ప్రభుత్వ సొమ్ముతో రైస్‌మిల్లర్లు పెట్టుబడి లేకుండా దర్జాగా వ్యాపారం సాగిస్తున్నారు. గత యాసంగి సీజన్‌లో 109 ఇందిరా క్రాంతి పథం (ఐకేపీ) ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన 18 లక్షల పైచిలుకు క్వింటాళ్ల ధాన్యాన్ని రైస్‌మిల్లులకు సరఫరా చేశారు. కస్టం మిల్లింగ్ కింద ఆ ధాన్యాన్ని మరాడించగా వచ్చిన బియ్యాన్ని పౌర సరఫరాల శాఖ (సివిల్ సప్లయ్)కు ఇవ్వాల్సి ఉంది. సీఎంఆర్ కోసం జిల్లా వ్యాప్తంగా 86 రైస్‌మిల్లులకు ధాన్యాన్ని జిల్లా అధికారులు సరఫరా చేశారు. ఇప్పటి వరకు సీఎంఆర్ కింద ప్రభుత్వానికి 6లక్షల 58వేల 440 క్వింటాళ్ల బియ్యాన్ని మాత్రమే సరఫరా చేశారు. ఆగస్టు 31వ తేదీలోగా నూరు శాతం సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తిచేయాలని పౌర సరఫరాలశాఖ కమిషనర్ సీవీ ఆనంద్ ఇప్పటికే పలు పర్యాయాలు హెచ్చరించారు. అయినా రైస్‌మిల్లర్లు సీఎంఆర్ ధాన్యాన్ని గతంలోనే మరాడించి వచ్చిన బియ్యాన్ని అధిక ధరకు బహిరంగ మార్కెట్లో విక్రయించుకున్నారు. దీంతో మిగిలిన సీఎంఆర్ కోటా బియ్యాన్ని మిల్లర్లు ఈ నెల చివరి నాటికి ప్రభుత్వానికి అందించడం ప్రశ్నార్థకంగా మారింది. గత వారంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రభుత్వ ఉన్నతాధికారులను కలిసి సీఎంఆర్ చెల్లింపునకు గడువుపెంచాలని కోరారు. కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి వెసులుబాటు లభించలేదు. అయినా మిల్లర్లు మందకొడిగానే సీఎంఆర్ కోటా చెల్లింపు ప్రక్రియను కొనసాగిస్తున్నారు. మరో 20 రోజుల వ్యవధిలో మిగతా 4లక్షల 3వేల 560 క్వింటాళ్ల బియ్యం సీఎంఆర్ కోటాను పౌరసరఫరాల శాఖకు చెల్లించాల్సి ఉంది. మిగులు కోటాను మిల్లర్లనుంచి రాబట్టేందుకు జిల్లా అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

సొమ్ము చేసుకునే ప్రయత్నం

సాధారణంగా మిల్లర్లు ఐకేపీ ధాన్యాన్ని తీసుకున్న రోజు నుంచి 45 వ్యవధిలో కస్టం మిల్లింగ్ కింద బియ్యాన్ని ప్రభుత్వానికి తిరిగి ఇవ్వాల్సి ఉంటుంది. అయినా పలు కారణాల దృష్ట్యా ప్రభుత్వం ఆగస్టు 31వ తేదీలోగా సీఎంఆర్ బియ్యాన్ని ఇవ్వాలని గడువు విధించింది. కానీ ఆదిశగా మిల్లర్లు బియ్యాన్ని ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో సన్న, దొడ్డురకం బియ్యం ధరల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రసుత్తం సన్నరకం బియ్యం క్వింటా ధర రూ.3600 నుంచి 4200 వరకు పలుకుతోంది. అదేవిధంగా ఐఆర్ 1010 రకం దొడ్డు బియ్యానికి సైతం ధర దండిగానే లభిస్తోంది. ఈ బియ్యం ధర బహిరంగ మార్కెట్లో రూ.2800 నుంచి 3400 వరకు ఉంది. దీంతో రైస్ మిల్లర్లు తమ వద్ద ఉన్న ధాన్యాన్ని మరాడించి వచ్చిన బియ్యాన్ని ఎప్పటికప్పుడు మార్కెట్లోకి తరలించి సొమ్ము చేసుకునేందుకు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఈ క్రమంలో సీఎంఆర్ కోటాపై మిల్లర్లు అంతగా దృష్టి సారించడం లేదు. గతంలో సీఎంఆర్ బియ్యాన్ని ఇవ్వకుండా మిల్లులను మూసివేసిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. అలాంటి మిల్లులపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసినా సీఎంఆర్ లక్ష్యం నెరవేరలేదు.


దీంతో ఈ ఏడాది ధాన్యాన్ని మిల్లర్లకు ఇచ్చిన నాటినుంచే అధికారులు పకడ్బందీ చర్యలు చేపడుతూ వచ్చారు. కానీ కొందరు మిల్లర్లు అధికారుల ఆదేశాలు ఖాతర్ చేయకుండా ప్రభుత్వమిచ్చిన ధాన్యాన్ని తమ వ్యాపార అవసరాలకు వాడుకొని మొండిచెయ్యి చూపుతున్నారు. సీఎంఆర్ బియ్యం సేకరణ లక్ష్యాన్ని చేరుకునేందుకు అధికారులు కఠిన చర్యలు ప్రారంభించకపోతే ఈ ఏడాది కూడా లక్ష్యానికి గండిపడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

మినీ లోకం



మంచి మాట

భగవంతుడు విగ్రహాల్లో ఉండడు. మీ భావాలే భగవత్ స్వరూపం. మీ మనసే దేవాలయం



● చాణక్యుడు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

చెర్వుగట్టు దేవస్థాన ఇన్‌చార్జి

ఈవోగా అంజనారెడ్డి



బాధ్యతలు స్వీకరిస్తున్న అంజనారెడ్డి

నార్కట్‌పల్లి: మండలంలోని చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానం ఇన్‌చార్జి ఈవో సహాయ కమిషనర్‌గా సైకం అంజనారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్‌లో గల ఆంజనేయ స్వామి దేవాలయం ఈవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న అంజనారెడ్డికి చెర్వుగట్టు దేవస్థాన పూర్తి అదనపు బాధ్యతలను ఇస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనాలపై విచారణ జరిపిన దేవాదాయశాఖ అ ధికారులు ఇంతకాలం ఇక్కడ పనిచేసిన మనోహర్‌రెడ్డిని చెర్వుగట్టు దేవస్థాన బాధ్యతల నుంచి తప్పించారు. యథావిధిగా మత్స్యగిరి ఆలయ ఈవోగా ఆయన బాధ్యతలు కొనసాగిస్తారు.

ఏబీవీపీ విద్యాసంస్థల బంద్ విజయవంతం

● ఎంజీయూలో సీఎం దిష్టిబొమ్మ దహనం



నల్లగొండలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఏబీవీపీ నాయకులు



సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

నల్లగొండ విద్య: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కలెక్టరేట్‌ల ధర్నాలో పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపులో భా గంగా గురువారం జిల్లా వ్యాప్తంగా విద్యా సం స్థల బంద్ విజయవంతంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా సంఘం ఆధ్వర్యంలో విద్యా సంస్థలను బంద్ చేయించారు. ఈ సందర్భం గా ఏబీవీపీ అంబేద్కర్ జోనల్ ఇన్‌చార్జి ఏపూ రి దయాకర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ చేపట్టిన క ళాశాలల బంద్ విజయవంతమైందని అన్నా రు. ఎన్నో త్యాగాల ఫలితంగా ఉద్యమాల ద్వా రా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నేడు ప్రభుత్వం విద్యను ప్రైవేటీకరణ చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో పేరుకుపోయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అవినీతి అక్రమాలు, అన్యాయాలపై నిరసన కార్యక్రమాలు చేపడుతుంటే సీఎం కేసీఆర్ చూసి తట్టుకోలేక రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేసులు నమోదు చేయించడం సరైంది కాదన్నారు. యూనివర్సిటీల్లో మెస్ డిపాజిట్ విధానాన్ని ఎత్తివేసి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించాలని అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంపై నిర్లక్ష్యం వహిస్తే సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కలెక్టరేట్ ధర్నాలో అక్రమంగా 700 మంది విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సిలువేరు అశోక్, కారంపూడి సాయికుమార్, లింగస్వామి, కిరణ్, శంకర్‌స్వామి, చిన్నా, శశి, గోపి, సంపత్, మధుసూదన్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, వంశీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంజీయూ బంద్ విజయవంతం....

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఎంజీయూ బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ యాక్ట్ 30 చట్టాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న నాయకులపై పోలీసులు లాఠీచార్జి చేయడం సరైందికాదన్నారు. 700 మంది విద్యార్థులపై అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. అనంతరం యూనివర్సిటీలో తెలంగాణ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నర్సోళ్ల గణేష్, జిట్టగోని బాలరాజు, చందాల అనిల్, వెంకట్, వంశీ, పవన్, ఉమాకర్, పూర్ణ, హతిరాం, నర్సింహ, బాజీబాబా, సతీష్, క్రాంతి, నరేందర్ పాల్గొన్నారు.

సమాచారం

13 నుంచి ఉమ్మడి జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13న సీనియర్ షటిల్ బ్యాడ్మింటన్ ఉమ్మడి జిల్లా స్థాయి టోర్నమెంట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ సభ్యులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవడానికి సెల్ 9063336699, 9989216686, 9848959215 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

13 నుంచి జర్నలిస్టులకు క్రీడా పోటీలు

నల్లగొండ స్పోర్ట్స్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎన్డీసీ చానెల్ ఆధ్వర్యంలో ఈ నెల 13, 14 తేదీల్లో స్థానిక ఎన్జీ కళాశాల మైదానంలో జర్నలిస్టులకు క్రీడోత్సవాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మురళి, విజయ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రికెట్, కబడ్డీ, క్యారమ్స్, చెస్ తదితర క్రీడా విభాగాల్లో పోటీలు జరుగుతాయని తెలిపారు. క్రీడల్లో పాల్గొనే వారు ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు 9010159797, 9985444424 నెంబర్లను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

దరఖాస్తు చేసుకోవాలి

నల్లగొండరూరల్: గ్రామీణ ప్రాంతాల ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువతీ యువకులు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అందించే ఉచిత కంప్యూటర్ శిక్షణ కోసం శుక్ర, శనివారాల్లో దరఖాస్తు చేసుకోవాలని డీఆర్‌డీఏ అధికారి ఆర్. అంజయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐసీఏ ఎడ్యుకేషన్ స్కిల్స్ సంస్థ ఆధ్వర్యంలో నల్లగొండలోని రవీంద్రనగర్‌లో శిక్షణ కేంద్రం, హాస్టల్ సదుపాయం కల్పించబడుతున్నట్లు తెలిపారు.

వర్గీకరణ కోసం

ఎమ్మార్పీఎస్ కలెక్టరేట్ ముట్టడి

● అడ్డుకున్న పోలీసులు, పలువురి అరెస్టు



ఎమ్మార్పీఎస్ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించిన దృశ్యం

నల్లగొండ టౌన్: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించే విధంగా కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ముట్టడిని నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో ముట్టడిలో పాల్గొన్నారు. మొదట స్థానిక డైట్ కళాశాల వద్దకు చేరిన ఆందోళనకారులు అక్కడి నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ ముట్టడి నేపథ్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసు యంత్రాంగం ఆందోళనకారులు కలెక్టరేట్‌కు చేరుకోగానే బలవంతంగా అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి యాతాకుల రాజయ్య మాట్లాడుతూ వర్గీకరణ కోసం 24 ఏళ్లుగా మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమిస్తున్నా ప్రభుత్వాలు స్పందించకపోవటం శోచనీయమన్నారు. ఆందోళనకారులను అరెస్టులు చేయడం హేయమని పేర్కొన్నారు. అక్రమ అరెస్టులకు ఎమ్మార్పీఎస్ నాయకులు ఎవరూ భయపడరని, వర్గీకరణ సాధించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. లేనిచో ఇటు రాష్ట్రంలో, అటు కేంద్రంలో రానున్న రోజుల్లో మాదిగల సత్తా చాటుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు జానకిరామయ్య చౌదరి, కొమిరె స్వామి, బకరం శ్రీనివాస్, బొజ్జ సైదులు, మేడి శంకర్, చింతా శివశంకర్, చేపూరి గణేష్, ఇరిగి శ్రీశైలం, గూడపూరి సంజయ్, బొజ్జ దేవయ్య, కొండా కోటేష్, బీపంగి అనిల్, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

కానరాని.. ఈ-పాలన



ఈ-పంచాయతీ సేవలు సామాన్యులకు అందని ద్రాక్షలా మారాయి. గ్రామపంచాయతీల్లో వివిధ ధ్రువపత్రాల జారీ, అభివృద్ధి ప్రణాళికలు, ఆదాయ వ్యయాల వివరాలతోపాటు ప్రతీపాలనా వ్యవహారాలు ఈ-పంచాయతీ ద్వారా అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించాయి. కానీ ఈ సేవలు అమలుకు నోచడం లేదు.

- పంచాయతీల్లో మూలకు పడిన కంప్యూటర్లు
- ఆపరేటర్లను నియమించని ప్రభుత్వం
- గ్రామాల్లో ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించని తీరు
- అమలుకు నోచని మంత్రి కేటీఆర్ ఆదేశాలు
- ఈనెల 15నాటికి ఈ-పంచాయితీలుగా మార్చాలని ఆదేశాలు

ఆంధ్రజ్యోతి పరిశీలన

ఈ-పంచాయతీలపై నీలినీడలు

(నల్లగొండ)

తెలంగాణ ప్రభుత్వం గ్రామపంచాయతీల్లో పారదర్శక, జవాబుదారీ పాలనకోసం అన్ని గ్రామ పంచాయతీలను ఈ-పంచాయతీలుగా మారుస్తామని ఇచ్చిన హామీ అమలుకు నోచడం లేదు. ఈ ఆగస్టు 15 నాటికి అన్ని గ్రామాల్లో ఆన్‌లైన్ వ్యవస్థీకరణ జరగనుందని పేర్కొనప్పటికీ అందుకనుగుణంగా చర్యలు తీసుకోలేదు. ఈ-పంచాయతీ వ్యవస్థ అందుబాటులోకి వస్తే జనన, మరణ ధ్రువీకరణపత్రాలతోపాటు గ్రామపంచాయతీల రికార్డులను ఆన్‌లైన్‌లో పొందుపర్చడం, ఇంటి పన్ను, గ్రామ పంచాయతీ వివరాలవివరాలను పొందుపర్చడం, గ్రామ జ్యోతి కమిటీ వివరాలు సేకరించడం, అభివృద్ధి పనులను అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. అదేవిధంగా గ్రామానికి మంజూరవుతున్న 14వ ఆర్థికసంఘం నిధుల గురించి, చేపడుతున్న అభివృద్ధి పనులను సవివరంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లయితే ఎలాంటి ఇబ్బందులు ఉండవు. అయితే ఈ విధానం అమలు చేయడంకోసం అనేక ఆటంకాలు ఎదురవుతున్నాయి. జిల్లాలో 502 గ్రామ పంచాయతీలు, 268 క్లస్టర్లు ఉన్నాయి. ఆయా గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం కంప్యూటర్లను పంపిణీ చేయడంలో భాగంగా 301 కంప్యూటర్లను అందజేసింది. అంటే 301 గ్రామాల్లో కంప్యూటర్లు ఉన్నప్పటికీని జిల్లా వ్యాప్తంగా 45 మంది ఆపరేటర్లు మాత్రమే ఉన్నారు. గ్రామాల యూనిట్‌గా ఈ-పంచాయతీలను కొనసాగించాల్సి ఉనప్పటికీ కొన్నిచోట్ల మాత్రమే మండలాలు యూనిట్‌గా చేసి ఆ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.

(కలెక్టరేట్, సూర్యాపేట)

ప్రస్తుత సమాజంలో రోజురోజుకూ వస్తున్న మార్పులతో పాలనను కూడా అదే స్థాయిలో ప్రజలకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రతి గ్రామంలో గ్రామానికి చెందిన సమాచారం కావాలంటే వెంటనే తెలుసుకునేందుకు శ్రీకారం చుట్టింది. గతంలో మాదిరిగా కేవలం దస్త్రాలపైనే ఆధారపడకుండా సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వ సేవలను ప్రజలకు త్వరగా అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా గ్రామాలను ఈ-పంచాయతీలుగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వం ఇది వరకే ప్రకటించింది. అందుకోసం పూర్వ నల్లగొండ జిల్లాలోని గ్రామ పంచాయతీలకు రెండేళ్ల క్రితం కంప్యూటర్లను అందించింది. అయితే గ్రామాల్లో అందించిన కంప్యూటర్లు మూలకు పడ్డాయి. గ్రామాల్లోని పూర్తి సమాచారాన్ని దస్త్రాలతోపాటు కంప్యూటర్‌లో పొందుపరిచేందుకు గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం కంప్యూటర్లను అందించింది. కానీ వాటిని ఆపరేట్ చేసేందుకు అవసరమైన కంప్యూటర్ ఆపరేటర్లను మాత్రం నియమించలేదు. దీంతో ప్రభుత్వ లక్ష్యం ప్రభుత్వాధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాలను ఈ-పంచాయతీలుగా మార్చి ప్రజలకు ఆన్‌లైన్ ద్వారా పౌర సేవలందించాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి కేటీఆర్ మే నెలలో సమీక్ష నిర్వహించారు. ఈనెల 15వ తేదీనాటికి రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీలను ఈ-పంచాయతీలుగా మార్చాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాలు జిల్లాలో అమలుకు నోచుకోలేదు.

పూర్వ నల్లగొండ జిల్లాలో 666 గ్రామాలకు కంప్యూటర్లు

పూర్వ నల్లగొండ జిల్లా పరిధిలో ఉన్న 1,176 గ్రామపంచాయతీలకు గానూ ప్రభుత్వం మూడు దశల్లో కంప్యూటర్లను అందించింది. మొత్తం మూడు దశల్లో కలిపి 666 గ్రామపంచాయతీలకు కంప్యూటర్లను అందజేసింది. మొదటి దశలో 171గ్రామ పంచాయతీలకు అందించగా అప్పుడు 101మందిని అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా ఆపరేటర్లుగా నియమించారు. అనంతరం రెండోదశలో 402, మూడో దశలో 93గ్రామాలకు కంప్యూటర్లను పంపిణీచేశారు. వారికి నెలకు రూ.6700అప్పుడు వేతనం చెల్లించారు. కొన్నాళ్లపాటు ఆపరేటర్లు పనిచేశారు. మిగిలిన గ్రామ పంచాయతీలకు ఆపరేటర్లను నియమించలేదు. అనంతరం ఏజెన్సీ కాలపరిమితి ముగియడంతో ఆపరేటర్లను తొలగించారు. ప్రస్తుతం సూర్యాపేట జిల్లాలో 323 గ్రామాలకు 229 గ్రామాల్లో కంప్యూటర్లున్నాయి. ఎక్కడా కూడా ఆపరేటర్లు లేకపోవడంతో కంప్యూటర్లు మూలకు పడి ఉన్నాయి. అయితే నూతనంగా ఆపరేటర్లను నియమించి వారికి నెలకు రూ.8వేల వేతనం అందించాలని పంచాయతీరాజ్ అధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, నేటికీ అమలుకు నోచుకోలేదు.

త్వరలో ఈ-పంచాయతీలుగా..



జిల్లాలో ఉన్న అన్ని గ్రామపంచాయతీలను ఈ-పంచాయతీలుగా మార్చేందుకు చర్యలు చేపడుతున్నాం. ఇప్పటికే పలు గ్రామాలకు కంప్యూటర్లు అందించాం. కంప్యూటర్లు అందించిన గ్రామ పంచాయతీలకు వాటి నిర్వహణ కోసం ఆపరేటర్లను త్వరలోనే నియామకం చేస్తాం. నెట్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నాం. త్వరలోనే గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన కంప్యూటర్ల ద్వారా పలు రకాల ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వస్తాయి.

● రాంమోహన్‌రాజు, డీపీవో సూర్యాపేట

ఆర్థికంగా భారం



గ్రామపంచాయతీల్లో ఆన్‌లైన్ సౌకర్యం లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వ సేవలు పొందాలంటే మండల, జిల్లాకేంద్రాలకు వెళ్లాల్సి వస్తుంది. దీంతో డబ్బులు ఖర్చవుతున్నాయి. గ్రామ పంచాయతీల్లో పౌర సేవలు అందిస్తే గ్రామంనుంచే ప్రభుత్వ సేవలు పొందే అవకాశముంది.

● కీసర సతీష్, నామవరం, మోతె మండలం

కంప్యూటర్లు ఉన్నాయి...ఆపరేటర్లే లేరు..!

నార్కట్‌పల్లి: మండలంలో మొత్తం 19 గ్రామపంచాయతీలకు ఈ-పంచాయతీ కింద 10 గ్రామ పంచాయతీలను ఎంపికచేశారు. కానీ ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించకపోవడం, కంప్యూటర్ ఆపరేటర్లను నియమించుకుని గ్రామ పంచాయతీ ఆదాయం నుంచే వేతనం చెల్లించుకోవాలని చెప్పడంతో ఆపరేటర్లను నియమించుకునే పరిస్థితులులేక దాదాపు సగానికిపైగా ఈ-పంచాయతీల్లో కంప్యూటర్లు మూలనపడ్డాయి. కేవలం నార్కట్‌పల్లి, చెర్వుగట్టు, ఎల్లారెడ్డిగూడెం, ఎం.ఎడవల్లి గ్రామాల్లో మాత్రమే కంప్యూటర్‌ల ద్వారా ఈ-పంచాయతీ సేవలు అందుతున్నాయి. ఆపరేటర్లను ఇంటర్‌నెట్ సౌకర్యంలేని కొన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు ప్రత్యేకించి ఇద్దరు ఆపరేటర్లను నియమించుకొని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తమ పనులను ఈ-పంచాయతీ ద్వారా చక్కబెట్టుకుంటున్నారు.



బీ.వెల్లెంలలో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్

అమలుకు నోచని ఈ-పంచాయతీ

తిప్పర్తి: గ్రామాల్లో అభివృద్ధి నిధులు, ఖర్చులు, ఇంటి పన్నులు, జనన, మరణ వివరాల నమోదు తదితర వివరాలను కంప్యూటరీకరణ చేసేందుకు 2015 జనవరి 1నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఈ-పంచాయతీలను ప్రారంభించింది. మండల పరిషత్ పరిధిలో 21 గ్రామపంచాయతీలకు కంప్యూటర్లను కూడా అందజేసింది. అయితే కంప్యూటర్ ఆపరేటర్లను మాత్రం ముగ్గురినే నియమించారు. దీంతో గ్రామస్థాయిలో ప్రభుత్వ లక్ష్యం నెరవేరటం లేదు. ఇచ్చిన కంప్యూటర్లు కూడా నిరుపయోగంగా ఉంటున్నాయి. ప్రస్తుతం ఉన్న ఆపరేటర్లకు కూడా గ్రామ పంచాయతీ నిధుల నుంచి జీతాలివ్వాలని ఉండటంతో గ్రామసర్పంచ్‌లు నెల నెలా జీతాలివ్వక పోవటంతో ఇబ్బందులెదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అవసరమైన ఆపరేటర్లను నియమించి సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో ఉంచేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



దుప్పలపల్లిలో..

నిరుపయోగంగా..

చౌటుప్పల్ రూరల్: ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలనే ఉద్ధేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈపంచాయతీలు నిరుపయోగంగా మారాయి. ఈ పంచాయతీల నిర్వహణకు ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించకపోవడంతో అలంకారప్రాయంగా మారుతున్నాయి. పౌర సేవలన్నీ ఆగస్టు 15లోపు ఆన్‌లైన్‌లోనే అందించాలని మంత్రి కేటీఆర్ గత ఏడాది ఆదేశించారు. దీంతో అనేక గ్రామాల్లో ఈ పంచాయతీలను ఏర్పాటుచేశారు. ఇందులో భాగంగా చౌటుప్పల్ మండలంలో 25గ్రామ పంచాయతీలుండగా 12 గ్రామాల్లో ఈ పంచాయతీలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం నాలుగు గ్రామ పంచాయతీల్లో మాత్రమే పౌర సేవలు అందుతున్నాయి. మిగతా గ్రామపంచాయతీల్లో ఆపరేటర్లు లేకపోవడంతో పౌరసేవలు నిలిచిపోయాయి. ఆపరేటర్ల వేతనాలు చెల్లించలేక గ్రామ పంచాయతీలు చేతులెత్తేశాయి.




నాగారం గ్రామ పంచాయతీ కార్యాలయం

అమలు జాడేదీ..?

(ఆంధ్రజ్యోతి- యాదాద్రి)

యాదాద్రి భువనగిరి జిల్లాలోని 16మండలాల్లో 334 గ్రామపంచాయతీలను పాలనా సౌలభ్యంకోసం 128 క్లస్టర్లుగా ఏర్పాటు చేశారు. ప్రతి క్లస్టర్‌ను ఈ-పంచాయతీగా ఏర్పాటు చేసి ఆ పంచాయతీ పరిధిలోని పాలనా వ్యవహారాలు పూర్తిగా పౌరులకు ఆన్‌లైన్‌లో అందించాలనేది లక్ష్యం. ఇందుకోసం ప్రతి క్లస్టర్‌కు కంప్యూటర్లు, ఆపరేటర్లను నియమించాల్సి ఉంది. అయితే కేంద్ర ప్రభుత్వ డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా అమలు కంప్యూటర్లను సమకూర్చిన ప్రభుత్వం విధులు నిర్వహించడానికి మాత్రం కంప్యూటర్లను ఏర్పాటు చేయలేదు. జిల్లాలోని 128 క్లస్టర్ పంచాయతీలో ఈపంచాయతీ సేవలకుగాను రెండు క్లస్టర్లకు ఒక ఆపరేటర్ చొప్పున 64 మంది ఆపరేటర్లను నియమించాల్సి ఉంది. కానీ ప్రస్తుతం జిల్లాలో 23మంది ఆపరేటర్లు మాత్రమే పనిచేస్తున్నారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానం ద్వారా నియమితులైన ఈ ఆపరేటర్లకు ఆరేడుమాసాలుగా వేతనాలు కూడా అందడంలేదు. మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో కంప్యూటర్లలో తమ పంచాయతీ పరిధిలో ఆదాయ, వ్యయాల వివరాలు నమోదు చేయడం తప్ప ఆన్‌లైన్ సదుపాయాలు అందుబాటులో లేవు.



తిమ్మాపురం గ్రామపంచాయతీ

పౌర సేవల అమలు జాడేదీ..?

పంచాయతీల్లో పౌరులకు అవసరమైన సేవలు ఆన్‌లైన్‌ద్వారా పారదర్శకంగా.. సులభతరం చేయడానికి ఏర్పాటు చేయాలని ఈ-పంచాయతీ వ్యవస్థ తమతమ నివేదికలు కంప్యూటరీకరణ చేయడానికి మాత్రమే పరిమితమయ్యాయి. జిల్లాలోని ప్రతి మండలకేంద్రంలో ఇద్దరు ఆపరేటర్లను నియమించి.. వారి ద్వారానే అధికారికంగా ప్రభుత్వనికి అందజేసే నివేదికలు కంప్యూటరీకరణ చేస్తున్నారు తప్ప పౌర సేవలు మాత్రం ఎక్కడా అమలు కావడం లేదు. జిల్లాలో ప్రస్తుతం ఈ పంచాయతీ విధానంలో ప్రియ సాఫ్ట్ ప్రభుత్వంనుంచి వచ్చిన నిధులు, వాటి వినియోగం, ఇంటిపన్నుల వసూళ్లు, అసెట్ డైరెక్టరీ, గ్రామ అభివృద్ధికి గ్రామజ్యోతి కమిటీల ప్రతిపాదనలు, అమలు తీరుతెన్నులను నమోదు చేయడానికి పంచాయతీరాజ్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. అయితే కంప్యూటర్ ఆపరేటర్ల కొరత, పంచాయతీ కార్యదర్శులకు వీటిపై అవగాహన లేకపోవడంతో ఈ నాలుగువివరాలు నమోదు చేయడంలో కూడా జిల్లాలో పూర్తిగా వెనుకబడిపోయింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు నేరుగా అందిస్తున్న నిధులు, వాటి వినియోగంపై ఈ పంచాయతీ ప్రియసాఫ్ట్ నివేదికను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అయితే 2016-17 సంవత్సరానికి జిల్లాలోని 334 పంచాయతీలకుగాను 246 పంచాయతీల్లో అప్‌లోడ్‌చేశారు. మరో 88 పంచాయతీల్లో పెండింగ్‌లోనే ఉన్నాయి. అదేవిధంగా గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్నులు, తదితర ఆదాయ వ్యయాలను ఈ పంచాయతీ మాడ్యులర్‌లో ఆన్‌లైన్ చేయాల్సి ఉంటుంది. కాని జిల్లాలో 2016-17 సంవత్సరానికి చెందిన ఇంటిపన్నుల వసూళ్ల ప్రక్రియ కేవలం 40 పంచాయతీల్లో మాత్రమే పూర్తిచేశారు. మరో 294 పంచాయతీల నమోదు పెండింగ్‌లోనే పడింది.

గ్రామీణ అభివృద్ధి ప్రణాళిక గ్రామంలోనే తయారు చేయడానికి ఏర్పాటైన గ్రామ జ్యోతి కార్యక్రమాలు ఆన్‌లైన్ చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ప్రణాళికలు, వాటి అంచనాలు తదితర అంశాలను గ్రామజ్యోతి సభలో చర్చించి తయారు చేసిన నివేదికల తయారీకి ఈ పంచాయతీ వ్యవస్థలో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సిద్ధంచేశారు. అయితే ఇప్పటివరకు జిల్లాలో గ్రామజ్యోతి సాఫ్ట్‌వేర్‌లో ఏ ఒక్క గ్రామానికి చెందిన ప్రగతిని నమోదు చేయలేదు. దీనికి అసలు కారణం ఈ గ్రామజ్యోతి సాఫ్ట్‌వేర్ పనిచేయడం లేదని పంచాయతీ కార్యదర్శులు అంటున్నారు.

కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో...

ప్రత్యేక వైద్యం



ఆలేరులోని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్

- స్పెషలిస్టు డాక్టర్లతో వైద్య సేవలు
- పీజీ వైద్య విద్యార్థుల తప్పనిసరి సేవల వినియోగం
- మారుమూల, గ్రామీణ ప్రాంతాల్లో సేవలకు రెట్టింపు వేతనం
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆలేరు, దేవరకొండ ఎంపిక

(ఆంధ్రజ్యోతి - యాదాద్రి)

ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు విశ్వాసం కలిగించే దిశలో ప్రత్యేక కార్యక్రమాలు ముమ్మరమయ్యాయి. వైద్య విధానపరిషత్తు నిర్వహణలోని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్లలో ప్రత్యేక వైద్య నిపుణులను నియమించి మెరుగైన వైద్యసేవలు అందించడానికి ప్రభుత్వం సన్నాహాలు పూర్తిచేసింది. ఆసుపత్రులో గైనకాలజీ, పిల్లల వైద్య నిపుణులతో పాటు అవసరమైన శస్త్ర చికిత్సలు చేయడానికి అనస్తీషియా వైద్యులను నియమించడం ద్వారా సీహెచ్‌సీలలో వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని నిర్ణయించింది. దీని కోసం ప్రభుత్వం పీజీ వైద్య విద్యను పూర్తిచేసిన స్పెషలిస్టు వైద్యులను తప్పనిసరి నిబంధనల ప్రకారం నియామకం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 870 మంది స్పెషలిస్టులను తప్పనిసరి వైద్య సేవల నిబంధనల ప్రకారం సీహెచ్‌సీలకు కేటాయిస్తున్నారు. అయితే కొంతమంది మారుమూల గ్రామీణ పట్టణాలు, గిరిజన ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో విధులు నిర్వహించడానికి నిరాసక్తి చూపుతున్నారు. అయితే ఇటువంటి ప్రాంతాల్లో విధులు నిర్వహించే స్పెషలిస్టులకు సాధారణ వేతనం రూ.40వేలకు రెట్టింపుగా.. రూ.80 వేలు చెల్లించడానికి నిర్ణయించారు. దీంతో అరకొర వైద్యం అందుతున్న కమ్యూనిటీ హెల్త్‌సెంటర్లలో సుఖ ప్రసవాలు, చిన్నపిల్లల సంరక్షణ, అవసరమైన శస్త్ర చికిత్సలకు సమీపంలోని పట్టణాలు, నగరాలకు తరలించే అవకాశం లేకుండా పోతుందని భావిస్తున్నారు.

అమ్మఒడి కేసీఆర్ కిట్ అమలులో భాగంగానే..

మాతా, శిశు సంరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుంచి ప్రవేశపెట్టిన అమ్మఒడి కేసీఆర్ కిట్ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేసే కార్యక్రమంలో భాగంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో వైద్య నిపుణులను(స్పెషలిస్టులు) నియమిస్తున్నారు. కేసీఆర్ కిట్ పథకం ప్రవేశపెట్టిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవానికి గర్భిణులు వరుస కట్టారు. ఈ పథకం కింద నమోదవుతున్న వారి సంఖ్య పెరుగుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్లలో వైద్యుల కొరత అధికమైంది. దీంతో సరైన మానవ వనరులు లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అయితే ఆసుపత్రుల్లో నేరుగా వైద్యుల నియామక ప్రక్రియ జాప్యంతో కూడినది కావడంతో పీజీ వైద్య కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు తప్పనిసరి ప్రభుత్వ వైద్యం చేయాలన్న నిబంధనలపై దృష్టిసారించారు. దీనిలో భాగంగా పీజీ పూర్తిచేసిన ప్రత్యేక వైద్యులను సీహెచ్‌సీల్లో నియమించడం ద్వారా అక్కడి స్కానింగ్, ఆధునాతన లేబర్‌రూమ్‌లు, ఆపరేషన్ థియేటర్లను వినియోగించుకుని మెరుగైన వైద్యం అందించే అవకాశాలు ఏర్పడుతున్నాయి. అయితే తప్పనిసరి నిబంధన కింద నియమితులైన స్పెషలిస్టులకు నెలకు రూ.40వేల వేతనంపై గ్రామీణ పట్టణాలు, గిరిజన ప్రాంతాల్లో గల సీహెచ్‌సీలల్లో పనిచేయడానికి అనాసక్తి చూపుతున్నారు. దీంతో గ్రామీణ, మారుమూల పట్టణ, గిరిజన ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో స్పెషలిస్టులు విధులు నిర్వహించేందుకు వారి వేతనాన్ని రూ.40 వేల నుంచి రూ.80 వేలకు పెంచారు. ఆ విధంగా రెట్టింపు వేతనం చెల్లించే సీహెచ్‌సీలను ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించింది. వీటిలో ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ఆలేరు, నల్లగొండ జిల్లా పరిధిలోని గిరిజన ప్రాంతం దేవరకొండను ఎంపిక చేశారు. దీంతో రాష్ట్రంలో ప్రభుత్వం రెట్టింపు వేతనానికి ఎంపిక చేసిన సీహెచ్‌సీ కేంద్రాల్లో ఏడాది కాలం పనిచేయడానికి స్పెషలిస్టులు ముందుకు వచ్చినట్టుగా వైద్య ఆరోగ్యశాఖ వర్గాలు పేర్కొంటున్నాయి.

ఆలేరులో తీరునున్న వైద్యుల కొరత

ఆలేరులోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం 8 వైద్యుల పోస్టులను మంజూరు చేసింది. అయితే ఎనిమిది మంది వైద్యులకుగాను రెగ్యులర్‌గా ఇద్దరు వైద్యులు మాత్రమే పనిచేస్తున్నారు. మరో ఇద్దరు వైద్యులను భువనగిరి ఏరియా ఆసుపత్రి నుంచి డిప్యుటేషన్‌పై బదిలీ చేసి విధులు బదలాయించారు. మరో నాలుగు పోస్టులను కాంట్రాక్టు విధానంలో నియమించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే ప్రభుత్వం ఇటీవల తప్పనిసరి సేవ నిబంధనల కింద జరిపిన నియామకాల్లో రెట్టింపు వేతనాలపై ఆలేరు సీహెచ్‌సీని ఎంపిక చేయడంతో ఈ ఆసుపత్రికి గైనకాలజీ, చిన్నపిల్లల, అనస్తీషియా వైద్య నిపుణుల కేటాయింపు జరగనున్నట్టుగా తెలుస్తోంది.

యాదాద్రి కొండపై నుంచి జారిన బండరాళ్లు



కందకంలో పడ్డ బండరాయి

యాదాద్రి టౌన్ : యాదాద్రిలో ఇటీవల కురిసిన వర్షాలకు మట్టి పూర్తిగా కరిగి గురువారం కొండ పైనుంచి బండరాళ్లు జారిపడ్డాయి. అయితే ఆ రాళ్లు కందకంలో పడడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. దీంతో అధికారులంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆలయ విస్తరణ పనుల కారణంగా కొండ చుట్టూ వైటీడీఏ రక్షణగోడ నిర్మాణాన్ని చేపడుతున్న సంగతి తెలిసిందే... ఈ మేరకు కొండ పైభాగంలో ఆర్‌అండ్‌బీ అడ్డుగా ఉన్న బండరాళ్లను తొలగిస్తోంది. తొలగించిన బండరాళ్లను కొండ భాగంలోనే వదిలివేసి మట్టిని నింపారు. దీంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మట్టి కరిగిపోయి కొండపై నుంచి పట్టణంలోని రోడ్డు మీదకు వచ్చి చేరుతోంది. బుధవారం కురిసిన భారీ వర్షానికి కొండపై మట్టి కిందకు రాగా.. గురువారం బండరాళ్లు కిందకు దూసుకు వచ్చాయి. అయితే ఆ రాళ్లు కొండ కింద ప్రాంతంలో తీసిన కందకంలో పడడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే కందకంలో ఉన్న వర్షం నీరు, చిన్నచిన్న రాళ్లు ఎగిరి పడ్డాయి. ఆ సమయంలో వాహనాల రద్దీ ఎక్కువగా లేక పోవడంతో ప్రమాదం తప్పింది. రక్షణగోడ వచ్చే పాంత్రంలో కొండకింది భాగంలో వర్షం నీటితో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఆర్‌అండ్‌బీ అధికారులు రెండు మీటర్ల గోడను నిర్మించేందుకు తవ్విన కందకంలో బండరాయి పడడంతో ప్రమాదం తప్పింది కానీ భవిష్యత్తులో మరిన్ని బండరాళ్లు కిందకు దొర్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా కొండచుట్టూ సరైన రక్షణ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



బండరాళ్లు జారిపడ్డ ప్రాంతం ఇదే...

శాస్త్రోక్తంగా నిత్యారాధనలు



బాలాలయంలో హోమ పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

యాదాద్రి టౌన్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో గురువారం నిత్యారాధనలు శాస్త్రోక్తంగా జరిగాయి. సుప్రభాతంతో స్వామిని మేల్కొలిపి బాలాలయ కవచమూర్తులకు హారతి నివేదించారు. మండపంలో ఉత్సవమూర్తులను అభిషేకించి అర్చించారు. విశ్వక్సేనుడికి తొలి పూజలతో సుదర్శన హోమం చేసి నిత్యకల్యాణ పర్వాల తంతు చేపట్టారు. ఆగమ శాస్త్ర పద్ధతిలో జరిగిన కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు అర్చకులు స్వామివారి ఆశీస్సులు అందజేశారు. శివాలయంలో రామలింగేశ్వరుడికి ఆరాధనలు, సత్యనారాయణస్వామి వ్రత పూజలు శైవ సంప్రదాయరీతిలో నిర్వహించారు. బాలాలయంలో సాయంత్రం వెండి జోడు సేవలు, స్వామి, అమ్మవార్లకు సహస్రనామార్చనలు కొనసాగాయి.

నిత్య ఆదాయం రూ.6.87 లక్షలు

స్వామికి గురువారం భక్తుల నుంచి రూ.6,87,404 ఆదాయం సమకూరింది. ప్రధానబుకింగ్ ద్వారా రూ.63,242, ప్రత్యేకదర్శనాల ద్వారా రూ.41,000, వ్రతపూజల ద్వారా రూ.72,500, కల్యాణకట్ట ద్వారా రూ.24,000 గదుల విచారణశాఖ ద్వారా రూ.64,750, ప్రసాదాల విక్రయం ద్వారా రూ.2,82,720, శాశ్వత పూజల ద్వారా రూ.18,000 వచ్చినట్టు ఆలయ అధికారులు తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చే సే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. చర్చలు, ప్రయాణాలకు అనుకూలం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ఆస్పత్రి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరవేసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయల్లో నిదానం పాటించాలి. సహోద్యోగులో ఆర్థిక విషయాలో చర్చకు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి.ఆర్థిక విషయాల్లో సోదరీసోదరుల సహకారం అందుకుంటారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

భగీరథ పనులు 15 రోజుల్లోగా పూర్తిచేయాలి : కలెక్టర్

నల్లగొండ టౌన్: మిషన్ భగీరథ వ్యవసాయ పొలాల్లో వేసే పైప్‌లైన్ పనులు 15 రోజుల్లోగా పూర్తి చేయాలని కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ పథకంపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మిషన్ భగీరథ పథకం ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని, నిర్ణయించిన సమయానికి ప్రతి ఇంటికి మంచినీరు అందించే విధంగా పనులు వేగవంతం చేయాలని సూచించారు. పైప్‌లైన్ పనులు, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనులు, ఓహెచ్‌ఆర్‌ఎస్ పనులు పనుల త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. రెవెన్యూ, మైనింగ్ వాఖల అధికారులతో సమన్వయం చేసుకొని పనులు వేగవంతం చేయాలని అన్నారు. స్ట్రక్చర్ నిర్మాణ పనులు ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ పనులు చేయడంలో నిర్లక్ష్యం చేసిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకునేందుకు సిఫార్సు చేయనున్నట్లు కలెక్టర్ కాంట్రాక్టర్లను హెచ్చరించారు. ఉదయ సముద్రం, టేల్‌పాండ్, ఏకేబీఆర్ సిగ్మెంట్ల వారీగా పనుల ప్రగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈలు, డీఈలు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

28లోగా ఉత్తమ ఉపాధ్యాయ

అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలి

నల్లగొండ విద్య: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కోసం ఈ నెల 28వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని డీఈవో చంద్రమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. నిర్ణీత నమూనాలో చూపిన దరఖాస్తు ప్రకారం సంబంధిత ఎంఈవో కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మెరుగైన వైద్యం, ఉపాధి కోసం ఉద్యమించాలి

నల్లగొండ విద్య: ప్రజలందరికీ వైద్యం, ఉపాధి కోసం ఉద్యమించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాములుయాదవ్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షుడు లింగానాయక్ అధ్యక్షతన జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సౌకర్యాలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగం, ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో డెంగ్యూ, మలేరియా లాంటి విషజ్వరాలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వైద్యశాఖలో ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బందిని నియమించడంలో మూడేళ్లుగా కాలయాపన చేస్తోందని అన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నెల్లికంటి సత్యం, సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాయకులు జిల్లా సత్యం, బూడిద సురేష్, రమేష్, పరమేశం, చంద్రమోళి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



పట్టాలను పరిశీలించి మాట్లాడుతున్న వెంకట్

'రాంకీ' నుంచి రైతులను కాపాడాలి

చిట్యాల: మండలంలోని వెలిమినేడు, గుండ్రాంపల్లి, సుంకెనపల్లి గ్రామాల్లో రాంకీ సంస్థ రైతుల నుంచి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న భూములను తిరిగి రైతులకు ఇవ్వాలని భూనిర్వాసితుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సాగర్ డిమాండ్ చేశారు. గురువారం గ్రామాల్లో పర్యటించి బాధిత రైతులను కలిసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోర్జరీ సంతకాలు చేసి రాంకీ సంస్థ అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకుందని ఆరోపించారు. దీనికి సహకరించిన రిజిస్ట్రార్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కలెక్టర్, ఆర్డీవో జోక్యం చేసుకొని రైతులకు న్యాయం చేయాలని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొంతల చంద్రారెడ్డి, ప్రసాద్, జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, నారబోయిన శ్రీనివాస్, అర్రూరి వీరయ్య, వెంకటరామయ్య పాల్గొన్నారు.

అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

రామగిరి: భారతీయ దళిత సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఇచ్చే అవార్డులకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు బీడీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కత్తుల సూర్యానారాయణ, అమరారపు తిరుమలేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వాల్మీకి, బాబు జగ్జీవన్‌రాం, కొమరంభీం, జయశంకర్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, సర్వాయి పాపన్నగౌడ్, రావి నారాయణరెడ్డి పేర్ల మీద ఈ అవార్డులను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవార్డులు కేరళ రాష్ట్రంలోని మునార్‌లో సెప్టెంబర్ 10న అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు 9703116845, 9849133960, నెంబర్లను సంప్రదించాలని కోరారు.

హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేయాలి

- జడ్పీ సీఈవో హనుమానాయక్

కేతేపల్లి: జిల్లాలో వచ్చే నెల 15వ తేదీ నాటికి హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేయాలని జడ్పీ సీఈవో హనుమానాయక్ అన్నారు. గురువారం సాయంత్రం ఆయన కేతేపల్లి ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈజీఎస్, గ్రామీణాభివృద్ధి శాఖల పనితీరును సమీక్షించారు. మండలంలో హరితహారం కింద నాటాల్సిన మొక్కలు, ఇప్పటి వరకు నాటిన మొక్కల వివరాలు తెలుసుకున్నారు. హరితహారం కింద నాటేందుకు సరఫరా చేసిన మలబార్ వేప మొక్కలు ఏపుగా ఎదిగి లేకపోవడాన్ని ఎంపీడీవో బి.కరుణ సీఈవో దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మలబార్ వేప మొక్కలను ఆయన పరిశీలించారు. అనంతరం సీఈవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీల నుంచి కృష్ణా తాగునీటి సెస్ వసూలు చేయాలని ఈవోపీఆర్డీకి సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటా మరుగుదొడ్డి నిర్మించే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో బి.కరుణ, ఈవోపీఆర్డీ జయమ్మ, ఈజీఎస్ ఏపీవో రమణయ్య ఉన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో హనుమానాయక్



వేదం... భారతీయ సనాతన ధర్మానికి మూలం. ఈ వేదమే జీవన నాదం. అలాంటి ప్రాముఖ్యం గల వేదాలను నేర్చుకోవాలంటే ఎంతో కఠోర దీక్ష. ఓర్పు అవసరం. ఓ తపస్సులా భావించాలి. బాల్యాన్ని వేద పారాయణకే కేటాయించాలి. మన ధర్మం మూలాలు భావితరాలకు అందించాలని దేవాలయాల్లో ప్రమాణాలు పెంచి భక్తులకు మెరుగైన సేవలు అందాలని తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నాలుగేళ్లుగా నల్లగొండలో ఎస్వీ వేద పాఠశాలను నడుపుతోంది. ఈ పాఠశాలలో 100మంది విద్యార్థులు వేదాలను ఓపోసన పడుతున్నారు. మన ధర్మాన్ని నిలబెట్టడానికి కార్యోన్ముఖులవుతున్నారు. పవిత్రమైన ఈ వేద పాఠశాలపై 'ఆంధ్రజ్యోతి' కథనం..

● నల్లగొండ

వేదం జీవన నాదం

- వేదంలా ఘోషిస్తున్న నీలగిరి
- ఉదయ సముద్రుడి చెంత వేద పాఠశాల
- ఔపోసన పడుతున్న విద్యార్థులు
- తీర్చిదిద్దుతున్న గురువులు
- తీరని స్థలం సమస్య

మన సనాతన ధర్మానికి వేదాలే మూలం. ఇవి శాస్త్రీయమైన, తర్క బద్ధమైన, హేతుబద్ధమైన మార్గాన్ని మానవ జాతికి నిర్దేశిస్తున్నాయి. వేలాది మంది పురుష పుంగవులు తమ వేలాది గ్రంథాల ద్వారా వేల సంవత్సరాల నుంచి సనాతన ధర్మానికి మార్గదర్శనం చేశారు. వాటిన్నటికీ మూలం వేదాలు. వేదం అంటే జ్ఞానం. 'విద్' అనే సంస్కృత ధాతువు నుంచి ఉద్భవించిన పదాలు విద్య.. వేద. "ఒక రాశిగా ఉన్న వేదాలను వేదవ్యాస మునీంద్రుడు నాలుగు భాగాలుగా అంటే రుగ్, యజుర్, సామ, అధర్వణ వేదాలుగా విభజించి నలుగురు శిష్యు లైన.. పైలుని ద్వారా ఋగ్వేదం, వైశంపాయనుడి ద్వారా యజుర్వేదం, జైమిని ద్వారా సామవేదం, సుమం తుడి ద్వారా అదర్వణ వేదం మనకు అందించారు. ఈ వేదాలు ఏ ఒక్కరో రాసినవి కావు. 200మంది రుషులు మనకు అందించిన జ్ఞానసారం.

వేదాల్లోని ప్రతి మంత్రంలో మూడు విషయాలుంటాయి.

1. రాసిన/దర్శించిన రుషి పేరు
2. ఏ చందస్సులో చెప్పబడింది.. అంటే ఎన్ని అక్షరాలున్నాయి.
3. ఏ దేవతను ఆరాధించే మంత్రం

నల్లగొండ పానగల్‌లోని శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ క్వార్టర్స్ స్థలంలో ఎస్వీ వేద పాఠశాలను నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలలో 8, 12 సంవత్సరాల కోర్సులు ఉన్నాయి. ఐదు విభాగాలుగా వీటిని నేర్పుతున్నారు.

1. కృష్ణ యజుర్వేదం
2. ఆపస్తంబస్మార్థం (పౌరోహిత్యం)
3. శైవాగమం (శివాలయంలో అర్చకత్వం)
4. పాంచరాత్రాగమనం (విష్ణాలయంలో అర్చకత్వం)
5. దివ్య ప్రబంధము



వీటిలో కృష్ణ యజుర్వేదం 12సంవత్సరాల కోర్సు. ఇది నేర్చుకోవడం క్లిష్టమైనది. మిగిలినవి ఎనిమి దేళ్ల కోర్సులు.

కృష్ణ యజుర్వేదం

వేద విభజన చేసిన వ్యాసుడి నుంచి వైశం పాయనుడు యజుర్వేదం నేర్చుకున్నాడు. వైశం పాయనుడి నుంచి యజ్ఞవల్కుడు తెలుసుకున్నాడు. అయితే వైశం పాయనుడికి, యజ్ఞవల్కుడికి ఏదో వివాదం రావడంతో యజ్ఞ వల్కుడు తాను నేర్చిన వేదాన్ని వదిలి వేయాల్సి వచ్చింది. మంత్రాలను కక్క వలసి వచ్చిందని, అలా కక్కిన మంత్రాలను దేవతలు తిత్తిరి పక్షుల రూపంలో వచ్చి తినేశారని ఒక కథ ప్రచారంలో ఉంది. కక్కిన మంత్రాలు నల్లగా ఉండ డంచేత వాటి సంహితకు కృష్ణ యజుర్వేదం అని పేరు వచ్చిందంటారు.

దివ్య ప్రబంధము

దక్షిణ భారతదేశానికి చెందిన 12మంది అళ్వారులు ఒక కాలానికి చెందిన వారు కాదు. ఒకే ప్రాంతానికి చెందిన వారు కాదు. ఎవరూ ఒక్కరి వద్దే నేర్చుకోలేదు. అందరిదీ ఒకేసారం. ఆ తత్వం లోపల ఇముడ్చుకోలేక బయటికి పొంగింది. అది పాటగా స్వరం నుంచి బయ టకు వచ్చింది. అది గానామృ తంగా లోకంలో ప్రవ హించింది. 12మంది అళ్వారులు ఏకకంఠంతో పాడారు. అళ్వారులు పాడిన పాటలకు 'దివ్య ప్రబంధములు' అని పేరు. వేదములు ఎంత గొప్పవో ఇవి అంత గొప్పవి.

ప్రవేశం ఇలా..

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని కీసరగుట్ట, భీమవరం, చిలుకూరు, విజయనగరం, నల్లగొండ, కోటప్పకొండలో వేద పాఠశాలలు నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఈ ఆరు పాఠశాలల్లో ప్రవేశానికి ఒకసారి నోటిఫికేషన్ విడుదల చేస్తారు. ఈ పాఠశాలలన్నీ తిరుపతిలోని వేద పాఠశాల నుంచి పర్యవేక్షిస్తారు. 12సంవత్సరాల కోర్సు(కృష్ణ యజుర్వేద)లో చేరాలనుకునేవారు 5వ తరగతి, 8 సంవత్సరాల కోర్సులో చేరగోరు వారు ఏడో తరగతి పూర్తి చేసి ఉండాలి. నల్లగొండలోని ఎస్వీ వేద పాఠశాలలో చేరాలనుకునే విద్యార్థులు పానగల్ సమీపంలోని ఏఎం ఆర్, ఎస్ ఎల్‌బీసీ క్యాంపస్‌లో ఈ వారంలో సంప్రదించవచ్చు. ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారం www.tirupati.org, www.tirumala.org వెబ్ సైట్లను చూడవచ్చు.

ఏడాదిలో 20 రోజులే సెలవులు

వేద పాఠశాల అకడమిక్ సంవత్సరం జూన్ ఒకటో తేదీ ప్రారంభమై మే 10తో ముగుస్తుంది. ఏడాదిలో కేవలం 20 రోజులు మాత్రమే సెలవులు ఉంటాయి. మిగతా రోజుల్లో కూడా అత్యవసరమైతే మినహా విద్యార్థులను ఇంటికి పంపరు.

ఆంగ్ల భాషను ప్రవేశపెడుతున్నాం



వేదం నేర్చుకున్న విద్యార్థులు బయటికి వెళ్లినా ఉద్యోగ, వ్యవహార విషయంలో ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఆంగ్ల భాషను పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టే ఆలోచనలో ఉన్నాం. ప్రస్తుతం ఈ పాఠశాలలో ఆరుగురు ఉపాధ్యాయులు ఉన్నారు. ఒక్కొక్కరు రెండు పాఠ్యాంశాలను బోధిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఏడు వేద పాఠశాలల్లో కామన్ పరీక్షా పేపర్లు ప్రవేశ పెట్టాలనే ఆలోచనలో టీటీడీ ఉంది. ధారణ, ఉచ్చారణ పాలు రాత పరీక్ష కూడా ఉంటుంది. బయటి నుంచి పేపర్ వస్తుంది. పాఠ్యాంశంలో ఎక్కడి నుంచైనా ప్రశ్నలు అడగవచ్చు. విద్యార్థులకు ఎంతో ఓపికగా వేద పాఠాలు నేర్పుతున్నాం. వేద పాఠశాలకు స్థలం సమస్యతో పాటు కొన్ని మౌలిక సౌకర్యాల కొరత ఉంది. దాతలు ముందుకు రావాలి.

● డి.వేణుగోపాల్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్

సంతగా..



ఒక పాఠాన్ని ఒక్కో విద్యార్థి 10సార్లు చెప్పాలి. దీనినే సంత అంటారు. పెద్ద వాక్యాలు ఇలా సంతగా చెబితేనే నోరు తిరిగి చెప్పగలిగే నేర్పువస్తుంది. ఇలా విద్యార్థి తర్ఫీదు పొందితేనే ఈ పాఠం పూర్తయినట్లు. ఆ పాఠం కంఠస్థా నోటికి వచ్చేయాల్సిందే. ఈ సమయంలో ఏమైనా తప్పుదొర్లితే గురువులు సరి చేస్తారు. పూర్వ కాలం నుంచి ఈ వేదాల అక్షరాలు ఉచ్చారణ మారలేదు. స్వరంలో తేడా ఉండదు. గత పాఠ్యాంశాలను మర్చిపోకుండా పునఃశ్చరణ ఉంటుంది. వేదాలను అక్షరంలో స్వరంలో తేడా లేకుండా అందరూ ఏకరీతిన పలకాలి. వేదంలో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత కావడం చాలా కష్టం. అకాడమిక్ ఇయర్‌లో ఏ ఒక్కరి, ఇద్దరికో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులవుతారు. మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులైన వారికి దేవాదాయ ధర్మాదాయ శాఖలో ఉద్యోగాలకు అధిక ప్రాధా నం ఉంటుంది. మిగిలిన విద్యార్థులు స్వయంగా అర్చక, పౌరోహిత్య ఉపాధి మార్గాలను వెదుక్కోవాల్సి ఉంటుంది. వేదం చదివిన విద్యార్థులకు అమెరికా లాంటి దేశాల్లో కూడా ఉద్యోగ అవకాశాలున్నాయి.

పూర్తిగా ఉచితం

విద్యార్థులకు దుప్పటి, దుస్తులు ఉతుక్కునే సబ్బు, స్నానం చేసే సబ్బు, తలస్నానానికి షీకాయ పౌడరు/షాంపు, తలంటు ఆయిల్ ఉచితంగా ఇస్తారు. ఇక్కడ వసతి, భోజనం కూడా ఉచితమే. ఉచితంగా వైద్యం చేయిస్తారు.

డబ్బు డిపాజిట్..

వేద పాఠశాలలో చేరిన ఒక్కో విద్యార్థి పేరు మీద ప్రభుత్వం డబ్బు డిపాజిట్ చేస్తుంది. 12సంవత్సరాల కోర్సులో చేరిన విద్యార్థికి రూ.3లక్షలు, 8 సంవత్సరాల వ్యవధిగల కోర్సులో చేరిన విద్యార్థికి రూ.లక్ష చొప్పున బ్యాంకులో డిపాజిట్ చేస్తుంది. ఈ మొత్తాన్ని కోర్సు పూర్తయిన అనంతరం వడ్డీ సహా విద్యార్థికి అందజేస్తారు. కోర్సు పూర్తయిన తర్వాత బాహ్య ప్రపంచంలోకి వచ్చిన విద్యార్థులు ఆర్థిక అవసరాలకోసం ఈ డబ్బు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతోనే ఈ డిపాజిట్ పథకాన్ని ప్రవేశపెట్టారు.

10నుంచి 14ఏళ్ల పిల్లలకు మాత్రమే

వేదం నేర్పడానికి 10నుంచి 14సంవత్సరాల పిల్లలకే అడ్మీషన్ ఇస్తారు. పిల్లవాడి ఉచ్చారణను పరీక్షించి వేదం చదవడానికి పనికివస్తాడని నిర్ధారించుకున్న తర్వాతే వేద పాఠశాలలో చేర్పించుకుంటారు.

సమస్యలతో సహవాసం

నల్లగొండ పానగల్‌లో ఎస్ఎల్‌బీసీ లెఫ్ట్ కెనాల్ క్వార్టర్స్ ప్రాంగణంలో వేద పాఠశాల ఉంది. ఇక్కడి పాత భవనాలను వేద పాఠశాలకు ఉపయోగిస్తున్నారు. ఇవి అంత సౌకర్యవంతంగా లేవు. వర్షం పడితే కురుస్తున్నాయి. మరుగుదొడ్లు కూడా సరిపోను లేవు. తాగునీటి కోసం కిలోమీటర్ దూరం వెళ్లాల్సి వస్తోంది.



వేద పాఠశాల గురువులతో విద్యార్థులు

వ్యక్తిగత శుభ్రతకు ప్రాధాన్యం





నెలలో ఐదు రోజులు సగం రోజు సెలవు ఇస్తారు. ఈ సమయంలో వ్యక్తి గత పనులు దుస్తులు ఉతుక్కోవడం, పుస్తకాలకు అట్టలు వేసుకోవడం వంటి పనులను చక్కబెట్టుకోవాలని చెబుతారు. ఈ సమయలో తల్లిదండ్రులు వేద పాఠశాలకు రావచ్చు. మిగిలిన రోజుల్లో సాయంత్రం ఆటలకు కేటాయించిన సమయంలో కూడా తల్లి దండ్రులు కలవవచ్చు. విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా పాఠశాలలో భోజన వసతి కల్పిస్తారు. విద్యార్థులు అనారో గ్యం బారిన పడితే గురువు/అటెండరు పర్యవేక్షణలో ఆ విద్యార్థిని నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సకోసం అందిస్తారు.

స్థలం సమస్య

ప్రస్తుతం పాఠశాల నడుస్తున్న స్థలాన్ని ఉచితంగా ఇస్తే తరగతి గదులు, వసతిగృహం, సిబ్బంది క్వార్టర్స్ నిర్మించడానికి టీటీడీ సిద్ధంగా ఉంది. వేద పాఠశాలకు 10ఎకరాలు అవసరమని ప్రతిపాదనలు పంపగా, సాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు ఆమోదంతో ఐదెకరాలు ఇవ్వడానికి ఇరిగేషన్ ప్రిన్సిపల్ కార్యదర్శి అంగీకరించారు. ఆ తర్వాత మూడు ఎకరాలకు కుదించారు. ఈ మూడు ఎకరాల్లో ఒక ఎకరంలో పాఠశాల భవనాలు, మరో ఎకరంలో వసతిగృహం, మరో ఎకరం ఆట స్థలానికి కేటాయించనున్నారు. ఈ మూడు ఎకరాల స్థలం ఇవ్వడానికి 2016 నవంబరులో ప్రభుత్వం అనుమతి కూడా ఇచ్చింది. భూవిస్తీర్ణ ప్రతిపాదనలు మారిన ప్రతిసారి కొత్తగా సర్వే చేయాల్సివస్తోంది. వీటి నివేదికలు అందడం ఆలస్యమవుతోంది. దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించలేదన్న చందంగా తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లోనే చిన్న చిన్న సాంకేతిక కారణాలతో టీటీడీకి స్థలం ఇవ్వడానికి అడుగు ముందుకుపడడం లేదు. కలెక్టర్ చొరవతో ఈ సమస్యకు పరిష్కారం లభించనుంది. స్థలాన్ని అప్పగించనందున ప్రస్తుతం వేద పాఠశాల నడుస్తున్న భవనాలకు మరమ్మతు చేయించడానికి టీటీడీ వెనుకంజ వేస్తోంది. అత్యవసర పనులకోసం దాతల సహకారం తీసుకుంటున్నారు. స్థలాన్ని వీలైనంత తొందరగా టీటీడీకి బదలాయించితే అంతే వేగంగా వేద పాఠశాల రూపురేఖలు మారనున్నాయి.











ఎస్వీ వేద పాఠశాలలో ఉదయం 5గంటల నుంచే విద్యార్థుల దినచర్య ప్రారంభమవుతుంది. కాలకృత్యాలు తీర్చుకుని సంధ్యావందనం చేస్తారు. ఆరు గంటలకు శ్రీవేంకటేశ్వర సుప్రభాతం చెబుతారు. విద్యార్థులతో చెప్పిస్తారు. ఆపై గ్లాసు పాలు ఇస్తారు. 6.40నుంచి 8.00గంటల వరకు స్టడీ అవర్ ఉంటుంది. ఈ సమయంలో సొంతంగా చదువుకోవాలి. రెండు రోజుల క్రితం నేర్పిన పాఠాల పర్యవేక్షణ గురువు పర్యవేక్షణలో పునఃశ్చరణ చేస్తారు. 8.00 - 8.30 మధ్య మితాహారం పెడతారు. 8.10-8.45మధ్య అసెంబ్లీ.

దినచర్య ప్రారంభమవుతుందిలా...

8.45నుంచి 11.45వరకు మూడు గంటలు తరగతులు ఉంటాయి. పెద్ద పాఠాలైతే రెండు గంటలు, చిన్న పాఠాలైన గంట వ్యవధి బోధన ఉంటుంది. 11.45నుంచి అర గంట సంధ్యావందనం చేయిస్తారు. 12.15నుంచి ఒంటి గంట వరకు లంచ్ బ్రేక్..నాలుగు రకాల కూరగాయలతో సాత్విక ఆహారం పెడతారు. మధ్యాహ్నం ఒంటి గంటనుంచి సాయంత్రం 4గంటల వరకు 3గంటల పాట తరగతులు ఉంటాయి. నాలుగు గంటలనుంచి 6గంటల వరకు ఆటవిడుపు. విద్యార్థులు క్రికెట్, వాలీబాల్, షటిల్, క్యారమ్స్ వంటి ఆటలకు ప్రాధాన్యం ఇస్తారు. 4 నుంచి సాయంత్రం 4.30గంటల వరకు స్నాక్స్ ఇస్తారు. 5.30-6-30 మధ్య కాలకృత్యాలు తీర్చుకున్న తర్వాత సంధ్యావందనం చేయిస్తారు. సాయంత్రం 6.30-7.45వరకు స్టడీ అవర్ ఈ సమయంలో ఉదయం నేర్చుకున్న సంస్కృత పాఠ్యాంశంలోని అర్థాలను తెలుసుకుంటారు.

What is 'BHARAT 22' ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these

2. Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10

3. Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these

4. Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these

5. Cash Management Bills will have the generic character of which of the following ?
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques

6. The Reserve Bank of India, in consultati on with the Government of India, has iss ued eight tranches of Sovereign Gold Bo nds for a total value of how much till date?
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these

7. It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these

8. Which banks names have been excluded from the Second Schedule to the Re serve Bank of India Act, 1934 recently?
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks

9. Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these

10. Which categories come under 'priority sector' in banks?
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above

11. What is 'BHARAT 22' ? Give details ?
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these

12. What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these

13. During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these

14. Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these

15. Government had decided to open six new DRTs at which places ?
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),
c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above

16. Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above

17. Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above

18. The term "all-inclusive interest" includes which of the following?
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these

19. What is currency of South African?
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen

20. Banks are allowed, at the time of sancti on of project loans, to sanction a 'stand-by credit facility' to fund unforseen pro ject cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these

21. At present in RBI, how many Dy. Governors are working?
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these

22. Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?
a) Textile mill owners
b) Weavers by bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines

23. Under MUDRA scheme, weavers can avail how much loan with no requirement for any security whatsoever?
a) Rs.20 Lakhs
b) Ranging from Rs. 50,000/- to Rs. 10 lakh
c) Rs.30 Lakhs d) Rs.40 lakhs
e) None of these

24. What is the prime objective of holding National Handloom Day (2017) in Guwahati?
a) Environment protection
b) To empower women and girls
c) Girls marriage d) Road transport
e) None of these

25. Weavers' Service Centres (WSCs) will henceforth serve as a one-stop centre for weavers, providing which services?
a) Banking, passport,
b) Insurance, PAN card, c) Voter ID
d) AADHAAR e) All the above

BANK PO/ CLERKS EXAM SPECIAL

26. How many 28 WSCs are there under the Office of Development Commissioner (Handlooms), Ministry of Textiles, functioning in various parts of the country ?
a) 50 b) 28 c) 100 d) 75
e) None of these

27. Accepting the request of Dr. Arvind Pa nagaria to relieve him from the post of Vice-Chairperson, NITI Aayog w.e.f. 31. 08.2017, who is appointed in that post?
a) Rajiv Gauba b) Dr. Rajiv Kumar
c) DurgaShanker Mishra d) NK Sinha
e) Aruna Sundararajan

28. What is the current grading pattern of NAAC for accreditation?
a) A++, A+, A, grades
b) B++, B+, B, grades
c) C grade d) D grade e) All the above

29. As per Reserve Bank of India (RBI), there were 11517 Non Banking Finan cial Companies (NBFCs) (as of March, 2017) registered with them. What are the different types of NBFCs?
a) Deposit accepting NBFCs (NBFC-D)
b) Systemically Important Non Deposit accepting NBFCs (NBFC-ND-SI)
c) State run NBFCs d) All the above
e) None of these

30. Under the 'Indradhanush Plan', the Government of India proposed to make available how much, out of budgetary allocations for four years (upto Fina ncial Year 2018-19)?
a) Rs.70,000 crores b) Rs.1 Lakh crores
c) Rs.2 Lakh crores d) Rs.3 Lakh cores
e) None of these

31. 1.71 crore assets of MGNREGS have be en geo-tagged so far and are in the public domain. 5.5 crore workers are alrea dy on the ABPS and the Aadhaar numbers of 9.23 crore workers have been see ded so far in NREGA Soft MIS. What is ABPS?
a) Income - Tax
b) Aadhaar-based Payment System
c) GST d) Passport e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) b 2) a 3) a 4) b 5) b 6) a 7) a 8) e 9) a 10) e 11) d 12) a 13) a 14) a 15) e 16) e 17) e 18) d 19) c 20) a 21) d 22) b 23) b 24) b 25) e 26) b 27) b 28) e 29) d 30) a 31) b

JOBS ఉద్యోగాలు

ఎన్ఐఎ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద(ఎన్ఐఎ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: లెక్చరర్స్(ద్రవ్యగుణ, ప్రసూతి తంత్ర & స్త్రీ రోగ, శరీర్ క్రియ& శరీర్ రచన, పంచకర్మ వైద్య), పాథాలజిస్ట్, మెడికల్ లేబొరేటరీ టెక్నాలజిస్ట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
వయసు: పోస్టును అనుసరించి 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: పోస్టును అనుసరించి (పీజీ/ఎండి)(ఆయుర్వేద/పంచకర్మ/ పాథాలజీ)/ డిగ్రీ(మెడికల్ లేబొరేటరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.2000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.1000)
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: Director, National Institute of Ayurveda, Jorawar singh Gate, Amer Road, Jaipur- 302002
వెబ్‌సైట్: www.nia.nic.in

ఐఐఎం(కోజికోడ్)

కోజికోడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: జూనియర్ ఇంజనీర్(సివిల్ 2, ఎలక్ట్రికల్ 1), అసిస్టెంట్ 5, అకౌంటెంట్ 2, చీఫ్ పర్చేజ్ మేనేజర్ 1, చీఫ్ మేనేజర్(హెచ్ఆర్ 1), ఇఆర్‌పి అడ్వైజర్ 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
చిరునామా: Senior Administrative Officer(HR), Indian Institute of Management Kozhikode, IIM Kozhikode Campus PO, Kunnamangalam Kozhikode, Kerala - 673570
వెబ్‌సైట్: www.iimk.ac.in

ఎన్‌సిడిసి

నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్(ఎన్‌సిడిసి)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్ 1, మెడికల్ సోషల్ వర్కర్ 6, ల్యాబ్ టెక్నీషియన్ 3, ఫీల్డ్ వర్కర్ 3
అర్హత: పోస్టును అనుసరించి పిహెచ్‌డి(లైఫ్ సైన్స్/ స్టాటిస్టిక్స్/ ఎపిడిమియాలజీ/ పబ్లిక్ హెల్త్)/ డిగ్రీ(సోషల్ వర్క్/ సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ పీజీ(సోషల్ వర్క్/సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ ఇంటర్ + డిప్లొమా(మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్)/డిఎంఎల్‌టి పూర్తిచేసి ఉండాలి.
వయసు: 28 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు రిజిస్టర్ చేసుకొనే తేదీ: ఆగస్టు 23
చిరునామా: Central Seminar Hall, NCDC, 22- Sham Nath Marg, Civil Lines, Delhi - 54
వెబ్‌సైట్: www.ncdc.gov.in

ఒఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఒఎన్‌జిసి), సదరన్ సెక్టర్‌లో పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
భర్తీ చేసే పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-3 (కెమిస్ట్రీ), జూనియర్ అసిస్టెంట్ టెక్నీషియన్ (డిజిల్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ మోటార్ వెహికిల్ డ్రైవర్, జూనియర్ ఫైర్‌మ్యాన్, అసిస్టెంట్ గ్రేడ్-3 (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్).
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 17, 2017
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 1, 2017
వెబ్‌సైట్: http://www.ongcindia.com/

మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?

రసాయన పదార్థాలు

1. ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు

2. కాగితం మీది పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?
ఎ) బెనెడిక్ట్ ద్రావణం బి) నిన్ హైడ్రిన్ ద్రావణం
సి) టోలెన్స్ ద్రావణం డి) అన్నీ

3. మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?
ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%

4. రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?
ఎ) నిద్ర రావడానికి
బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
డి) మత్తు కోసం

5. గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?
ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్
సి) రిసర్పిన్ డి) నిన్ హైడ్రిన్ ద్రావణం

6. జిప్సం రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్

7. హైపో రసాయన నామం?
ఎ) క్లోరోఫాం బి) సోడియం క్లోరైడ్
సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు

8. కోల్‌తారు, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?
ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం
సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం

9. గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?
ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్
సి) డీజిల్ డి) వంటగ్యాస్

10. ఏ వస్త్రానికి ఎఫ్‌బిఏను అద్దకంగా ఉపయోగిస్తారు?
ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాన్ డి) టెర్లిన్

11. అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?
ఎ) ఆస్పిరిన్ బి) రిసర్పైన్
సి) ఇన్సులిన్ డి) సల్ఫాథయాజోల్

12. మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?
ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్

13. రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----
ఎ) స్వచ్ఛమైన ఈథైల్ ఆల్కహాల్
బి) శుద్ధి చేసిన ఈథనోల్
సి) పెట్రోలియం హైడ్రో కార్బన్‌ల మిశ్రమం
డి) ఏదీకాదు

14. -273.2°C వద్ద పదార్థ రూపం?
ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ

15. గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?
ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్
సి) పొటాషియం నైట్రేట్ డి) టిఎన్‌టి

16. ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?
ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
సి) సోడియం కార్బొనేట్
డి) సోడియం మెటా బై సల్ఫేట్

17. వెల్లుల్లి వాసనకు కారణం?
ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం
సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిన్ సమ్మేళనం

18. పెట్రోలియం దొరికే ప్రాంతం?
ఎ) బురద నేల బి) అవక్షేప శిలలు
సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు

19. గాసోలిన్ అంటే?
ఎ) పెట్రోల్ బి) ముడి చమురు
సి) సహజవాయువు డి) డీజిల్

20. చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?
ఎ) మీథేన్
బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్
డి) కార్బన్ మోనాక్సైడ్

21. మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?
ఎ) పేహ్లింగ్ బి) టోలెన్స్
సి) బెనెడిక్ట్ డి) ఏదీకాదు

22. నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?
ఎ) పొటాషియం సల్ఫేట్
బి) పొటాషియం బ్రోమైడ్
సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్

23. పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?
ఎ) పెట్రోల్ బి) కొరోసిన్ సి) టర్పెంటేన్ డి) డీజిల్

24. కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?
ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్
సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్

25. ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్
సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

26. ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?
ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం
సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం

27. టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?
ఎ) ఫినోల్ - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్
సి) కాప్రోలక్టమీ డి) బెంజాల్డిహైడ్

28. హెయిర్ సాల్ట్ రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
సి) అల్యూమినియం సల్ఫేట్
డి) అమ్మోనియం క్లోరైడ్

29. ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?
ఎ) సున్నం బి) అల్యూమినియం
సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు

30. ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?
ఎ) ఇనుము బి) స్టెయిన్‌లెస్ స్టీలు
సి) టంగ్‌స్టన్ స్టీలు డి) డ్యూరాల్యుమినాన్

31. మైలతుత్తం రసాయన నామం?
ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్
సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్

32. ముత్యపు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?
ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్

33. యూరియా రసాయన నామం?
ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్
సి) బెంజమైడ్ డి) ఏదీకాదు

34. LSD అంటే?
ఎ) Lyrergic Acid di ethylamide
బి) Lithium - Sodium devices
సి) Lanthamide Series diatoms
డి) Low Starch drugs

35. Taxol అనే రసాయనం ఒక
ఎ) యాంటి వైరటిక్ బి) యాంటి బయాటిక్
సి) యాంటి కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్

36. యాంటిఫ్రీడ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం
ఎ) నీరు బి) ఈథైల్ ఆల్కహాల్
సి) గ్లైకాల్ డి) మిథనాల్

37. సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) డేకనాల్ డి) ఎరైల్ ఆల్కహాల్

38. గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, ------- మిశ్రమాన్ని వాడతారు
ఎ) మిథైల్ ఆల్కహాల్
బి) టెట్రా ఈథైల్ లెడ్
సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యుటేన్

39. సిల్వర్ హలైడ్‌లను ఫొటోగ్రఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?
ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
బి) వర్ణరహితం
సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది

40. లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?
ఎ) నికెల్ బి) సిస్ - ప్లాటిన్
సి) గుడ్డులోని తెల్లసొన
డి) ఈథైల్ డైమైన్ టెట్రా ఎసిటేట్

41. కింది వాక్యాల్లో ఏది సరైనది?
ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్‌లో మితకారిగా వాడతారు
బి) టూత్ పేస్ట్‌ల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
సి) బొరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైన్‌లు ఉంటాయి.
డి) జింక్ ఆమ్లాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోస్తారు.

42. కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?
ఎ) జింక్, సల్ఫర్
బి) పొటాషియం - పాదరసం
సి) స్ట్రాన్షియం - బేరియం డి) క్రోమియం - నికెల్

43. కింది రసాయనాలను పరిశీలించండి
1. బెంజీన్ 2. కార్బన్ టెట్రా క్లోరైడ్
3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథిలీన్
పై వాటిలో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ

44. ఆర్డీఎక్స్‌కు మరో పేరు?
ఎ) సయనోహైడ్రిన్ బి) డెక్స్ ట్రాఫ్
సి) సైక్లో హిక్సెన్ డి) సైక్లోనైట్

45. మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం పాస్ఫేట్స్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?
ఎ) గ్లూకోజన్ బి) వృద్ధి హార్మోన్
సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్

46. కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?
ఎ) చెవ్రాన్ బి) నికోలస్ పిరమిడల్
సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా

47. కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది
ఎ) పాస్పరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్
సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్

48. మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?
ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిన్
సి) సల్ఫర్ డి) ఏదీకాదు

49. అయోడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?
ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి

50. ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) తేమకారిణి బి) సువాసనలు
సి) షాంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు

		15) డి	24) ఎ	33) ఎ	42) సి
1) ఎ	8) డి	16) ఎ	25) సి	34) ఎ	43) డి
2) బి	9) సి	17) సి	26) డి	35) సి	44) డి
3) సి	10) బి	18) సి	27) ఎ	36) సి	45) సి
4) బి	11) సి	19) డి	28) సి	37) డి	46) ఎ
5) ఎ	12) సి	20) సి	29) ఎ	38) సి	47) డి
6) డి	13) సి	21) ఎ	30) సి	39) ఎ	48) సి
7) సి	14) బి	22) బి	31) బి	40) డి	49) సి
		23) సి	32) ఎ	41) ఎ	50) సి

ఉద్యోగాలు

ఎస్‌జిఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జిఎంహెచ్)- **సీనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 79
విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్థీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డిఎన్‌బి గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.
వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్స్‌కు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టోరల్ డిగ్రీ హోల్డర్స్‌కు 35 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.67,700
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్థీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083
వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్స్
క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా
అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పిహెచ్‌డి(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పిడిఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.
వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డిసి

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబిఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com



థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయ్ పట్టణానికి సమీపంలో ఉన్న అడవుల్లో ఓ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఉంది. దాని పేరు 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'. అక్కడ చూస్తే.. ఓ వైపు ఏనుగులు.. ఫుట్‌బాల్‌తో బిజీగా ఆడుకుంటుంటాయి. ఇంకో వైపు గొప్ప కళాకారులకి మల్లే.. కాన్వాస్‌పై అందంగా బొమ్మలేస్తుంటాయి. మరోవైపు సందర్శకులను అంబారీపై కూర్చొపెట్టుకుని అరణ్య సోయగాల్ని చూపిస్తుంటాయి. జలకాలాడుతూ ఆనందించేవి కొన్నయితే.. భారీ దుంగలు మోస్తూ శ్రమించేవి ఇంకొన్ని.

ఎలిఫెంటాస్టిక్ ఆర్ట్

థాయ్‌లాండ్‌కు, ఏనుగులకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం! అందుకే థాయ్‌లాండ్ వాసులకు ఏనుగులంటే అమితమైన ప్రేమ. థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య కూడా ఎక్కువే. వాటి సంరక్షణ కోసం చియాంగ్ మాయ్‌లో 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' అనే ఓ సంరక్షణ కేంద్రం ఉంది. అందులో ఏనుగుల బాగోగులు చూడటంతో పాటు, వాటికి రకరకాల విద్యలు నేర్పిస్తారు. మేసా క్యాంప్‌లోని ఏనుగులు ఫుట్‌బాల్ ఆడతాయి, రన్నింగ్ రేసులో పాల్గొంటాయి. ముఖ్యంగా అందంగా బొమ్మలేస్తాయి. సందర్శకులను ప్రేమతో ఆశీర్వదిస్తాయి.



ఒకప్పటితో పోల్చితే థాయ్‌లాండ్‌లో ఏనుగులు సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటి సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతోనే 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' ప్రారంభమైంది. అంతేకాదు వయసు అయిపోయిన, గాయపడిన ఏనుగులకు రక్షణ కల్పించాలన్నది కూడా ఈ క్యాంప్ ఉద్దేశం. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఈ సంరక్షణ కేంద్రానికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. 'చూచార్ట్ కల్మపిజిత్' అనే పర్యావరణవేత్త 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'ను స్థాపించాడు.



- మేసా క్యాంప్‌లో ఉండే దాదాపు ఓ పది ఏనుగులు బొమ్మలు వేయడంలో మంచి పట్టు సాధించాయి. కాన్వాసులపై అవి చకచకా బొమ్మలు గీసేస్తుంటాయ్.
- కళాకారులు వాటికి బొమ్మలు వేయడంతో శిక్షణ ఇస్తారు. వారి సూచనల ఆధారంగా కాన్వాసులపై అందమైన బొమ్మలు వేస్తుంటాయి. కొన్ని ఏనుగులు రంగుల్ని తొండంలో నింపుకుని కాన్వాస్‌పై చిమ్మేస్తాయి. అంతే ఓ 'ఆర్ట్' రెడీ అయిపోతుంది.
- అవి వేసిన చిత్రాలు దాదాపు 17 వేలు మొదలుకొని లక్ష రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.
- ఏనుగులు వేసిన చిత్రాలతో అక్కడ 'ద ఎలిఫెంట్ ఆర్ట్ గ్యాలరీ'ని ఏర్పాటు చేశారు. దేశ, విదేశీ సందర్శకులను ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు వారికి నచ్చిన పెయింటింగ్‌లు వీటితో వేయించుకునే సదుపాయం కూడా ఉంది.
- పెయింటింగ్స్ అమ్మగా వచ్చిన డబ్బులను, ఏనుగుల సంరక్షణ కోసమే వినియోగిస్తారు.
- ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగిస్తారు.
- ఏనుగులకు సౌకర్యవంతంగా ఉండే బ్రష్‌లను ప్రత్యేకంగా తయారు చేశారు.
- తొమ్మిది సంవత్సరాల క్రితం చైనాకు చెందిన కళాకారుడు మొదటగా వీటికి శిక్షణ ఇచ్చారు.

'మావటి' కోర్సు

సింహాలను కూడా భయపెట్టే ఏనుగులను.. చిన్న చిన్న సైగలతోనే కంట్రోల్ చేయడమంటే మాటలా? అది 'మావటి'కి మాత్రమే సాధ్యం. ఏనుగులను ఎలా అదుపులో పెట్టుకోవాలి? ఏనుగులకు ఏ వేళల్లో ఆహారం తినిపించాలి? ఎంత వరకు తినిపించాలి? వాటితో ఎలా కమ్యూనికేట్ కావాలి? ఏనుగులను ఎలా చూసుకోవాలి? మొదలైన ఎన్నో అంశాలు తెలుసుకోవాలంటే 'మేసా క్యాంప్'లో నేర్పించే 'బేసిక్ మాహౌట్ కోర్సు'లో చేరాల్సిందే.

జంతర్‌మంతర్

1. శఆయం ▸ ....
2. రుబవు ▸ ....
3. రువుత ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▸ ....
2. HROE ▸ ....
3. SWET ▸ ....

రంగులు వేయండి



మీకు తెలుసా?

ప్రపంచవ్యాప్తంగా ఎవరి ఫేస్‌బుక్ అకౌంట్ అయినా బ్లాక్ చేయచ్చు... కానీ మార్క్ జుకర్ బర్గ్ ఖాతా మాత్రం ఎవరూ బ్లాక్ చేయలేరు. కావాలంటే ప్రయత్నించి చూడండి.




ఔనా!

మన కనురెప్పలు కంటిగుడ్డుపై సులువుగా కదలాడేందుకు రోజూ కనీసం 5 నుంచి 10 ఔన్సుల ప్రత్యేకమైన ద్రవం ఉత్పత్తి అవుతుంది.



దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి



Peter Pan
Captain Hook
Never Land
Shadow
Fairy
Tinkerbell
Flying
Magic

L	Y	N	Y	L	G	H	R	T	V	Z
J	U	U	K	Q	N	Q	T	I	P	Z
C	W	V	O	W	I	H	D	N	J	R
K	A	O	F	A	Y	H	J	K	H	Z
X	W	P	D	Q	L	N	U	E	Y	O
W	A	W	T	A	F	J	Y	R	V	L
C	U	D	K	A	H	R	T	B	N	M
J	D	M	O	J	I	S	Q	E	R	D
S	T	E	M	A	G	N	V	L	M	D
H	V	W	F	V	X	E	H	L	I	W
M	A	G	I	C	R	T	U	O	X	M
A	Q	N	K	L	D	D	U	M	O	Q
O	U	N	A	P	R	E	T	E	P	K
V	N	N	E	O	B	K	C	M	P	G
L	D	A	M	H	O	X	F	E	T	E

చుక్కలు కలపండి



నవ్వుల్ నవ్వుల్



యాచకుడు : అమ్మా! కాస్త అన్నం ఉంటే పెట్టండి తల్లీ!
అక్షిత : వంట పూర్తి కాలేదు. తరువాత రా!
యాచకుడు : తల్లీ! నా మొబైల్ నెంబర్ నోట్ చేసుకో! వంట పూర్తి కాగానే ఒక్క మిస్డ్ కాల్ ఇవ్వమ్మా! క్షణాల్లో వచ్చేస్తాను.
అక్షిత : !!!!!!!!!!!!!!

జవాబులు

జంతర్‌మంతర్ : 1. ఆశయం 2. బరువు 3. రుతువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW 2. HERO 3. WEST

నేడే బ్రహ్మాండమైన విడుదల



PRASADS	8.45,10.30,11.30,2.15,5.00,7.45,8.15,10.30
PVR Cinemas Inorbit Mall	10.30,1.35,4.20,7.05,10.10
PVR Cinemas RK Complex	బంజారాహిల్స్ - 10.25,4.05,11.00
PVR Cinemas Central Mall	10.55,2.00,4.25,7.15,10.25
PVR Cinemas Froum Mall	10.20,11.35,1.25,4.30,7.35,10.40
INOX GVK One Mall	10.05,1.10,4.10,7.15,10.20
INOX	- 9.50,12.50,4.20,7.20,10.20
BIG Cinemas Ameerpet	- 10.30,4.30,7.40,10.30
BIG Cinemas Shameerpet	శామీర్‌పేట్ - 10.20,4.20,10.40
Cinépolis Kukatpally	- 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis CCPL - Malkajgiri	- 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis Attapur	- 10.10,1.10,4.10,7.10,10.10
Asian GPR Multiplex Kukatpally	10.25,4.20,7.40,10.20
Asian Cinemas Attapur	10.25,1.20,1.40,4.15,7.15,10.15
Asian Radhika Movieplex	10.30,4.20,7.20,10.20
Asian Cine Square Uppal	10.40,1.40,1.45,4.40,7.25,10.40
Cine Planet	10.35,1.15,4.30,7.20,10.15
Miraj	- దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20
T	ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00
BVK Multiplex L.B.Nagar	10.45,4.15,7.15,10.15
Asian Cinemas	10.40,1.40,4.35,4.45,7.30,10.25
Geetha Asian	10.35,1.25,4.20,7.20,10.20
SVC	కరీంనగర్ - 11.15,7.40,10.25
S2 Cinemas	9.40,10.00,12.40,3.50,6.55,10.00

సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,6.00

SVC Cinemas **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45

టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50

సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15

గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00

షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30

కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30

స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00

సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00

లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

వ్యవసాయ యంత్ర పరికరాలతో..

● దెబ్బతింటున్న రహదారులు

చండూరు: ట్రాక్టర్లకు వ్యవసాయ యంత్ర పరికరాలతో రహదారులగుండా వెళ్లడంతో రోడ్లు దెబ్బతింటున్నాయి. వ్యవసాయానికి సంబంధించిన నాగళ్లు, బురదమళ్ల దున్నడానికి ఉపయోగించే కల్టివేటర్లను, పుల్‌వీల్స్, హాఫ్‌వీల్స్‌ను ట్రాక్టర్లకు బిగించుకొని రహదారుల గుండా వెళ్లడంతో రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడుతున్నాయి. యంత్ర పరికరాలతో రోడ్లపైకి ట్రాక్టర్లు రావద్దనే నిబంధనలు ఉన్నాయి. అయినా ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు నిబంధనలు పట్టించుకోవడం లేదు. గతంలో ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు పోలీసులు కేసులు కూడా నమోదు చేశారు. గతంలో ట్రాక్టర్లకు యంత్ర పరికరాలను బిగించుకొని రోడ్డు మీదకు వస్తే చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు పత్రికా ప్రకటనలు ఇచ్చారు. దాంతో ట్రాక్టర్ యజమానులు భయపడి ట్రాక్టర్లను రోడ్లపైకి తెచ్చేవారు కాదు. కానీ ఇటీవల జిల్లా పోలీసు అధికారుల నుంచి అటువంటి హెచ్చరికలకు సంబంధించిన పత్రికా ప్రకటనలు వెలువడక పోవడంతో ట్రాక్టర్ల యజమానులు నేరుగా పోలీసుల ముందు నుంచే వెలుతున్నారు. ఈ విషయమై ఆర్ అండ్ బీ అధికారులకు కూడా కేసులు పెట్టే అధికారం ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడంలేదు. దీంతో రోడ్లపైన ట్రాక్టర్లు యంత్రపరికరాలతో ఇష్టా రాజ్యంగా తిరుగుతున్నారు. ఫలితంగా రోడ్లు గుంతలమయమై, ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లే పరిస్థితి లేకుండాపోతుంది. ఇకనైనా అధికారులు తక్షణమే స్పందించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి. అంతే కాకుండా గుంతల మయమైన రోడ్లకు తాత్కాలిక మరామ్మతులు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.


దెబ్బతిన్న రోడ్డు...

తక్షణ చర్యలు చేపట్టాలి



సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపంతో రోడ్లు దెబ్బతింటున్నాయి. అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటే ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయి.

– కట్ట భిక్షం, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట యూటీఎఫ్ ధర్నా


చింతపల్లిలో ధర్నా చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

చింతపల్లి: కాంట్రిబ్యూటరీ పింఛన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పోలే వెంకటయ్య మాట్లాడుతూ త్రిపుర, పశ్చిమబెంగాల్, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో పాత పింఛన్ విధానాన్ని అమలు చేస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో కూడా పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ ఎం.దేవదాస్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు జింకల సత్యనారాయణ, కోట్ల యాదగిరి, జిల్లా నాయకులు ఈ.హనుమంతునాయక్, వై.శ్రీరాములు, చిన్న వెంకటేశ్వర్లు, యాదయ్య, లక్ష్మణ్, ఆనంద్‌బాబు, పుష్పరాణి, నర్సింహ పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

● ఎంపీడీవో ఉమాదేవి

దామరచర్ల : ప్రజలు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎంపీడీవో ఉమాదేవి సూచించారు. గురువారం మండలంలోని వాచ్యాతండలో జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఆమె వెంట ఐకేపీ ఏపీఎం లక్ష్మీనారాయణ, ఏపీవో నాగేశ్వరరావు, సర్పంచ్ శశికళ, కార్యదర్శి భిక్షంరాజు ఉన్నారు.


మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

ఆంగ్ల మాధ్యమంపై పట్టు సాధించాలి

మిర్యాలగూడ టౌన్: విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంపై పట్టు సాధించేందుకు కృషి చేయాలని బకల్‌వాడీ ప్రభుత్వం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తమరావు అన్నారు. పాఠశాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన లెర్నింగ్ ఎన్‌హాన్‌మెంట్ కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ఆంగ్ల భాషలో చదవటం, రాయటం, మాట్లాడటం లాంటి సామర్థ్యాలను పెంపొందించుకుంటేనే పోటీని ఎదుర్కోవచ్చన్నారు. విద్యార్థుల్లో ఆంగ్ల భాష నైపుణ్యాలను పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం అభ్యసన అభివృద్ధి కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మౌజామ్ హుస్సేన్, బ్రహ్మచారి, ఆనందగిరి, కస్తూరి ప్రభాకర్, చంద్రయ్య, శౌరి, శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, సరస్వతి, శైలజ, పుష్పలత, మాధవి, స్టైలాబ్, సైదాచారి, నాగరాణి, పద్మ, సోమ్లా తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

పంటలో కలుపు నివారణ కీలకం

త్రిపురారం: వరి పంటలో కలుపు నివారణ కీలకం అని భారతీయ కలుపు నివారణ కేంద్రం శాస్త్రవేత్త ఉమాదేవి అన్నారు. మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో వరి పంటలను పరిశీలించి రైతుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నివారణ చర్యలను సూచించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు బాలాజీనాయక్, శంకర్ పాల్గొన్నారు.

విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి

గుర్రంపోడు : తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ తహసీల్దార్ సురిగి సైదులుకు బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం ఈ ఉత్సవాలను నిర్వహించకపోవడం విచారకరమన్నారు. కార్యక్రమంలో మట్టిపల్లి శేఖర్, విశ్వరూపాచారి, ఐతేరాజునాగరాజు పాల్గొన్నారు.

మండల సమావేశం నేడు

నిడమనూరు: నిడమనూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో తుంగతుర్తి వెంకటాచారి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ దాసరి నర్సింహ అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్న జనరల్ బాడీ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, గౌరవ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు.

చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించాలి

చింతపల్లి: ఐదేళ్లలోపు చిన్నారులందరిని అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని ఐసీడీఎస్ సీడీపీవో లావణ్యకుమారి, సూపర్‌వైజర్ దేవ వెంకటమ్మలు అన్నారు. గురువారం బాల్యారంభ విద్యాదినం పురస్కరించుకొని మండలంలోని తిరుమలాపురం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చదివే చిన్నారులకు శారీరక, మానసిక, మనోవికాసం తదితర అంశాలపై అవగాహన చేసి, చిన్నారులను భాషాభివృద్ధిపై చేస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ వి.రమాదేవి, కళమ్మ పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ వేడుకలు


పెద్దగట్టు గ్రామంలో మొలకల తట్టలు ఎత్తుకున్న గిరిజన యువతులు

పెద్దఅడిశర్లపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో గిరిజనులు గురువారం తీజ్‌పండగను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని పెద్దగట్టు, వద్దిపట్ల, మాదపురం, కేశంనేనిపల్లి తండాలలో గిరిజన యువతులు సాంప్రదాయబద్ధంగా మొలకల తట్టలను ఎత్తుకున్నారు. వర్షాలు పడి, పంటలు పండాలని మొక్కులు చెల్లించుకున్నారు. వేడుకలలో గ్రామపెద్దలు, మహిళలు, యువతులు పాల్గొన్నారు.

రేషన్‌షాపులో విజిలెన్స్ తనిఖీలు


రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

మిర్యాలగూడ : ఈదులగూడలోని 33వ నెంబర్‌గల రేషన్‌షాపులో విజిలెన్స్ అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. నల్లగొండ విజిలెన్స్ ఎస్ఐ అయూబ్ గౌస్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు స్టాక్ రికార్డును పరిశీలించారు. బియ్యం నిల్వలో 3.54క్వింటాళ్ల బియ్యం అధికంగా ఉండడంతో సదరు రేషన్ డీలర్ నాగమణెమ్మపై సివిల్ సప్లయ్ చట్టంలోని 6(ఎ) కింద అధికారులు కేసు నమోదు చేశారు. తనిఖీల్లో ఎంఆర్ఐ శ్రీకాంత్, వీఆర్వో మల్లేశం పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వేములపల్లి: ప్రజా సం క్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని టీఆర్ఎస్ మండల నాయకులు చిర్ర మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఉప్పల శంకర్ కుమారుడు మహేష్ అనారోగ్యంతో చికిత్స పొందగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు సహకారంతో సీఎం సహాయ నిధినుంచి మంజూరైన రూ.60వేల చెక్కును ఆయన అందజేశారు. అదేవిధంగా బొంగర్ల నాగమ్మకు రూ.12వేల చెక్కు మంజూరు కాగా అందజేశారు. కార్యక్రమంలో పుట్టల భాస్కర్, గోపాల్‌రావు, పౌల్, ప్రతాప్, రాజు పాల్గొన్నారు.

'చట్టసభల్లో సమన్యాయం కోసం పోరాడాలి'

మిర్యాలగూడ అర్బన్ : చట్టసభల్లో సమన్యాయం కోసం బడుగు, బలహీన వర్గాల ప్రజలు సవిష్టిగా పోరాటాలు చేపట్టాల్సిన అవసరం ఉందని సకలజనుల డివిజన్ కన్వీనర్ డాక్టర్ జాడి రాజు అన్నారు. బీసీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్య్రం వచ్చి 70ఏళ్ల గడిచినా బడుగు, బలహీన వర్గాలకు సముచిత న్యాయం దక్కలేదన్నారు. అనంతరం అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను యువకులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమసంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు, మహేష్‌చారి, భరత్, కల్యాణ్, కృష్ణంరాజు, లక్ష్మయ్య, నరేష్, కొండల్, లోకేష్, అంజి, దుర్గాప్రసాద్, నిఖిల్, అమర్‌సింగ్ పాల్గొన్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ

శాలిగౌరారం: జిల్లాలోను, హైదరాబాద్‌లోను కురిసిన భారీ వర్షాలకు గురువారం ఉదయం నుంచి మూసీనదిలో నీటి ప్రవాహంపెరిగింది. మూసీ ఉధృతికి గురజాల నుంచి మానాయకుంటకు, వంగమర్తి నుంచి జాజిరెడ్డిగూడెం వెళ్లడానికి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. తుడిమిడి, వంగమర్తి, చిత్తలూరు గ్రామాల్లో మూసీనదిలో రైతుల మోటార్లు కొట్టుకపోయాయి.



గురజాల వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ నది

డ్రైనేజీ సమస్య పరిష్కారమెన్నడు?

●నార్కట్‌పల్లిలో రోడ్డుపై పారుతున్న మురుగునీరు ●మూలమలుపులో పొంచి ఉన్న ప్రమాదం



నల్లగొండ క్రాస్ రోడ్ వద్ద రోడ్డుపై పారుతున్న మురుగునీరు

నార్కట్‌పల్లి: నల్లగొండ క్రాస్ రోడ్‌లోని తిరుమల కాంప్లెక్స్ వద్ద ఉన్న డ్రైనేజీ సమస్యతో స్థానికులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఈ సమస్యను పట్టించుకోరా...? అని బాధిత పట్టణ వాసులు పంచాయతీ పాలకవర్గాన్ని ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు జడ్పీహెచ్ఎస్ నుంచి మొదలుకుని మరోవైపు నల్లగొండ రోడ్డు నుంచి రెండు వైపులా వచ్చే మురుగునీరు తిరుమల కాంప్లెక్స్ వద్ద ఉన్న డ్రైనేజీ ద్వారా ఇదే కాంప్లెక్స్‌కు ఎదురుగా మల్లికార్జున ఆటోమొబైల్స్ దుకాణం ఎదురుగా ఉన్న డ్రైనేజీలో కలవాల్సి ఉంది. అయితే తిరుమల కాంప్లెక్స్ నుంచి రోడ్డు ఆవలి వైపునకు మెయిన్ రోడ్డు అడుగు భాగం నుంచి వేసిన డ్రైనేజీ పైప్‌లైన్ కొన్నేళ్ల క్రితం అప్పటి మురుగునీటి ప్రవాహ పరిమాణానికి తగ్గట్టుగా నిర్మించారు. ప్రస్తుతం పట్టణం విస్తరించి రెండు వైపులా నివాసాల సంఖ్య కూడా గణనీయంగా పెరగడంతో రెండు కాల్వల్లో వచ్చే మురుగునీటి ప్రవాహం ఎక్కువైంది. దీంతో మురుగునీటి కాల్వ ద్వారా కొట్టుకొచ్చే చెత్తాచెదారంతో మెయిన్‌రోడ్‌కు అడుగున ఉన్న మురుగుకాల్వ మూసుకుపోయి తరుచూ మురుగునీరు రోడ్డు పైనే పారుతోంది. దీంతో దుర్వాసన రావడంతో పాటు మూలమలుపు వద్ద ఇసుక పేరుకుని ద్విచక్రవాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. సమస్య ఏర్పడినప్పుడల్లా పంచాయతీ సిబ్బందితో మూసుకుపోయిన డ్రైనేజీని అతికష్టం మీద శుభ్రపర్చి పునరుద్ధరిస్తున్నారు. మెయిన్‌రోడ్‌కు అడుగుభాగంలో ఉన్న మురికి కాలువ సామర్థ్యాన్ని పెంచేందుకు ఇటీవల పంచాయతీ పాలకవర్గం చేసిన ప్రయత్నాలు రోడ్డు విస్తరణతో ముడిపడి ఆగిపోయినట్టు సమాచారం.

రోడ్డు విస్తరణతో ముడిపడింది



డ్రైనేజీ సామర్థ్యాన్ని పెంచడమే శాశ్వత పరిష్కారంగా గుర్తించాం. రోడ్డును పగులగొట్టి డ్రైనేజి కాల్వను విస్తరించడానికి ఎమ్మెల్యే ద్వారా ఆర్‌అండ్ బీ అధికారుల అనుమతి కోసం ప్రయత్నించాం. రోడ్డు మధ్యలో డివైడర్‌ను నిర్మించి బట్టర్ ఫ్లై లైట్లను ఏర్పాటు చేసి మోడల్ టౌన్‌గా మార్చడానికి కృషి చేస్తున్నామని అదే సమయంలో ఈ డ్రైనేజీ సమస్యను శాశ్వత పరిష్కారించుదామని అధికారులు సూచించారు. అందుకే పనుల్లో జాప్యం జరుగుతోంది.

●పుల్లెంల అచ్చాలుగౌడ్, సర్పంచ్, నార్కట్‌పల్లి

భక్తి శ్రద్ధలతో బోనాలు



కేతేపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం ముత్యాలమ్మ పండగను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రం కేతేపల్లితో పాటు చెరుకుపల్లి, కొర్లపహాడ్, ఉప్పలపహాడ్ గ్రామాల్లో బోనాల పండగను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలు అందంగా అలంకరించిన బోనాలను నెత్తిన పెట్టుకుని ప్రదర్శనగా ఆలయాల వద్దకు చేరుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనాలలో వండి తెచ్చిన నైవేద్యాన్ని, చీర, సారెలను తమ ఆరాధ్య గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లికి సమర్పించారు. కోర్కెలు తీరిన భక్తులు ముత్యాలమ్మ తల్లికి కోడి పుంజులు, జీవాలను బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకలలో యువకులు భక్తి గీతాలు ఆలపిస్తూ నృత్యాలు, కోలాటాలు వేశారు. ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లను రైతులు అమ్మవారి ఆలయం చుట్టూ తిప్పారు. ఈ వేడుకలో కేతేపల్లి ఎంపీపీ మంజుల, టీవీవీ నాయకురాలు చెరుకు లక్ష్మి, సర్పంచ్‌లు పి.మనోజ్ఞలత, బంటు స్వరూపమహేందర్, కె.నాగయ్య, నాయకులు గుత్తా మాధవరెడ్డి, కె.ప్రదీప్‌రెడ్డి, ఎ.అంజయ్యగౌడ్, ఎ.జోగిరెడ్డి, ఎస్.వెంకటరెడ్డి, వీభద్రయ్య, పీబీ.యల్లయ్య, జి.రమేష్, సీబీ రవి, పులుసు రాజు, పి.రాంబాబు పాల్గొన్నారు.

కట్టంగూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం బోనాల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని కట్టంగూర్, కల్మెర, అయిటిపాముల తదితర గ్రామాల్లో మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి గ్రామ శివారులో ఉన్న ముత్యాలమ్మకు నైవేద్యం సమర్పించారు.



కేతేపల్లిలో బోనాలతో ప్రదక్షిణలు చేస్తున్న మహిళలు, యువతులు

శాలిగౌరారం: శాలిగౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల్లో గురువారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఆకరణీయంగా అలకంకరించిన బోనాలను డప్పుచప్పుళ్లతో తీసుకువెళ్లి ముత్యాలమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

●డిపో ఎదుట ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా

నార్కట్‌పల్లి: ఆర్టీసీ మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక డిపో గేటు ఎదుట ధర్నా నిర్వహించారు. మహిళా ఉద్యోగులకు ప్రతి నెలా మూడు రోజులు ప్రత్యేక సెలవులు ఇవ్వాలని, ఉద్యోగుల తల్లిదండ్రులకు కూడా ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ (ఎస్‌డబ్ల్యూఎఫ్) మండల శాఖ అధ్యక్షుడు ఎస్‌కే నన్నేసాహెబ్ డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో జిల్లా కార్యదర్శి కాసాని పాపయ్య, రంగు వెంకన్న, ఐ.వెంకటేశ్వర్లు, వెంకటేశ్‌లు పాల్గొన్నారు.

●గులాబీ రంగు పురుగు నివారణ చర్యలు చేపట్టాలి

ఎం.ఎడవల్లి (నార్కట్‌పల్లి): పత్తి పంటను ఆశించిన గులాబీ రంగు పురుగు నివారణకు రైతులు తక్షణమే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి వై,గిరిప్రసాద్ సూచించారు. మండలంలోని పోతినేనిపల్లిలో రైతు గుర్రం శ్రీను సాగుచేస్తున్న పత్తి పైరును గురువారం పరిశీలించి గులాబీ రంగు పురుగు ఆశించినట్లు గుర్తించారు. ఈ పురుగు ఆశిస్తే పూతదశలోనే పుష్పాలు సరిగా విచ్చుకోక పంటకు నష్టం కలుగుతుందన్నారు. ఈ పురుగు నివారణకు ఒక లీటర్ నీటిలో 1.5 గ్రాముల థయోడికార్బ్ రసాయనాన్ని, అయిదు గ్రాముల వేపనూనెను కలిపి పిచికారి చేయాలని సూచించారు. అదేవిధంగా ఎకరానికి ఎనిమిది లింగాకర్షక బుట్టలు వినియోగించి రెక్కల పురుగుల బెడదను నివారించుకోవచ్చన్నారు. ఏవో వెంట ఏఈవో లియాఖత్ అలీ ఉన్నారు.

●వృత్తి విద్యాకోర్సుల్లో శిక్షణకై ఇంటర్వ్యూలు

నార్కట్‌పల్లి: నిరుద్యోగ యువతీ యువతకు జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృత్తి విద్యాకోర్సుల్లో ఉచితంగా శిక్షణ నిచ్చేందుకు ఈనెల 14న నకిరేకల్ జడ్పీహెచ్ఎస్‌లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారని ఆసక్తి ఉన్న అభ్యర్థులు ధ్రువీకరణపత్రాలు(ఒరిజినల్) తో హాజరు కావాలని ఎంపీడీవో సురేశ్ ఒక ప్రకటనలో సూచించారు.

●ఏబీవీపీ ఆధ్వర్యంలో కళాశాలల బంద్

నార్కట్‌పల్లి: ప్రభుత్వ నిర్వహిస్తోన్న టీఎస్‌పీఎస్‌సీ గ్రూప్-2 పరీక్షల నిర్వహణలో అక్రమాలు జరుగుతున్నాయని ఏబీవీపీ పిలుపు మేరకు గురువారం స్థానికంగా కాలేజీలను బంద్ చేయించారు. ఈ కార్యక్ర మంలో ఏబీవీపీ నకిరేకల్ భాగ్ కన్వీనర్ ముక్కెర భరత్, కిరణ్, మధు, సురేశ్, జానీ, కృష్ణ, రాజు, శ్రీకాంత్, రాకేష్‌లు పాల్గొన్నారు.

●టీఎస్‌యూ ఇన్-ఛార్జిగా శివ

కట్టంగూరు: తెలంగాణ స్టూడెంట్స్ యూనియన్ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఎం.శివను నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

●అలుగు పోస్తున్న కొత్తపల్లి చెరువు

శాలిగౌరారం: మూసీనది పల్లివాడ ఆనకట్ట నుంచి ఇటీవల కురిసిన వర్షాలకు నీరు భారీగా వచ్చి చేరుతోంది. ఈ ఫీడర్ చానల్ పరిధిలోని రామంజాపురం, కొత్తపల్లి కందికుంట, ఊరకుంట చెరువులు నిండి అలుగు పోస్తున్నాయి. అలుగు ద్వారా వచ్చే నీరు శాలిగౌరారం ప్రాజెక్ట్‌లోకి చేరుతున్నందున రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

●14న ఉచిత వృత్తి శిక్షణ ఎంపిక మేళా

నకిరేకల్: జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్, ఉద్దీపన నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో ఈనెల 14న ఉదయం 11 గంటల నుంచి మూడు గంటలవరకు స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో ఉచిత వృత్తి విద్యా శిక్షణ కోసం ఎంపిక మేళా నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. శంషాబాద్‌లో మూడు నెలల పాటు ఉచిత భోజన వసతిలో శిక్షణ ఇస్తామన్నారు. అనంతరం ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. 18 నుంచి 30 సంవత్సరాలు ఉన్న యువకులు విద్యార్హతలు, ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్‌లు, ఐదు ఫోటోలతో మేళాకు హాజరుకావాలన్నారు.

●విద్యారంగ అభివృద్ధికి సీఎం కృషి: సైదులు

నకిరేకల్: రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని టీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కొమ్మనబోయిన సైదులు అన్నారు. పట్టణంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో 294 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉండగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత టీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీలకు 104, బీసీలకు 51, మైనార్టీలకు 201 రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసిందన్నారు. సమావేశంలో టీఆర్ఎస్వీ నాయకులు గాదె శివ, పెండెం సంతోష్, శివప్రసాద్, వంశీ, సంపత్, శౌర్య తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన

నకిరేకల్: పట్టణంలోని 19వ వార్డు సుందరయ్యకాలనీలో మాజీ ఎమ్మెల్యే దైద సుందరయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, జిల్లా పెట్రోల్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దైద రవీందర్ నిర్మించనున్న వాటర్ ట్యాంక్ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా రవీందర్ మాట్లాడుతూ సొంత ఖర్చులతో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపడతానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పన్నాల రంగమ్మ, వైస్ ఎంపీపీ బాలమ్మ, యాదగిరిరెడ్డి, సామ శ్రీనివాస్‌రెడ్డి, కిరణ్, యాదగిరి, మహబూబ్‌అలీ, సునంద, జ్యోతి, ఊర్మిళ, యల్లమ్మ పాల్గొన్నారు.

మూడు రోజుల్లో పెళ్లి.. యువకుడి మృతి

కట్టంగూరు: మూడు రోజుల్లో వివాహం జరగాల్సిన యువకుడు తన పెళ్లి శుభలేఖలను పంచడానికి వెళుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో పాటు అతడి స్నేహితుడు గాయపడ్డాడు. శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామానికి చెందిన యామగాని నవీన్ (23)కు ఈనెల 15న వివాహం జరగాల్సి ఉంది. తన పెళ్లి శుభలేఖలను బంధువులకు పంచేందుకు అదే గ్రామానికి చెందిన స్నేహితుడు జహంగీర్‌తో కలిసి స్కూటీపై హైదరాబాద్‌కు వెళ్లి తిరిగి స్వగ్రామానికి తిరిగివస్తుండగా మండంలోని ముత్యాలమ్మగూడెం వద్ద విజయవాడ వైపునకు వెళ్తున్న కంటైనర్ వెనక నుంచి ఢీ కొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిని ఇద్దరినీ చికిత్స కోసం నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ నవీన్ మృతి చెం దాడు. బంధువుల ఫిర్యాదు మేరకు కట్టంగూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్ నాయకుడి మృతి

కేతేపల్లి: మండల కేంద్రం కేతేపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మారగోని సైదులుగౌడ్(47) కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమార్తె ఇరువురు కుమారులు ఉన్నారు. సైదులుగౌడ్ మృతదేహాన్ని స్థానిక జడ్పీటీసీ లక్ష్మమ్మ, సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోట పుల్లయ్య, డీసీసీ నాయకులు జె.వెంకటనర్సయ్యయాదవ్, ఎండీ.యూసుఫ్ జానిలు నివాళులర్పించారు.

కూరగాయల ధరలు

కిలో: దోస రూ.25, బెండ 40, కాకర 40, బీర 35, ఆలుగడ్డ 18, దొండ 25, వంకాయ 30, గోకరకాయ 30, చిక్కుడు 50, టమాట 60, సొరకాయ 25, క్యాప్సికం 50, మిర్చి 60, క్యాబేజీ 20, బీన్స్ 55, క్యారెట్ 60, బీట్‌రూట్ 40, బీన్స్ 55, కీర 30, మునగ 80

సినిమాలు

నకిరేకల్

రామకృష్ణ - నక్షత్రం

-వెంకటేశ్వర - నేను రాజు నేనే మంత్రి

చిట్యాల

సుజన - ఫిదా

'కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం'

నకిరేకల్: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రా వడం ఖాయమని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని వల్లభాపురం గ్రామంలో ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిధులు రూ. 3 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌ను గురువారం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ధనలక్ష్మి, నకిరేకంటి ఏసుపాదం, నడికుడి వెంకటేశ్వర్లు, గుర్రం గణేష్, మాద నగేష్, మాద లక్ష్మినారాయణ, దుబ్బాక యాదగిరిరెడ్డి, పల్లెబోయిన బద్రి, పన్నాల రాఘవరెడ్డి, గుండ్లపల్లి పవన్, ఎం. సైదులు, వెంకటేశ్వర్లు, వెంకన్న పాల్గొన్నారు.

'పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలి'

చిట్యాల: పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని కోరుతూ టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కుక్కుడాల గోవర్ధన్ సంఘం మండల అధ్యక్షులు పగిడిపాటి నర్సింహా, త్రివేణి ప్రసాద్, కె.అనంత రెడ్డి, సోమయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు

చిట్యాల: కురుస్తున్న వర్షాలకు చిట్యాల బస్టాండ్‌లోని రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో గురువారం జడ్పీటీసీ శేపూరి రవీందర్ తన సొంత ఖర్చులతో గుంతలను పూడ్చించారు. ఈ కార్యక్రమంలో వనమా వెంకటేశ్వర్లు, మేడి ఉపేందర్, పల్లపు బుద్ధుడు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

నకిరేకల్: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం ఉచితంగా నులిపురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఓగోడు పీహెచ్‌సీ హెచ్‌ఈవో, వైస్ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ అన్నారాణి, ఏఎన్ఎం మంగమ్మ, ఆశా వర్కర్ శోభ పాల్గొన్నారు.

పట్టణంలో భారీ వర్షం

● జలమయమైన ప్రధాన వీధులు



జలమయమైన నల్లగొండ – మిర్యాలగూడ ప్రధాన రహదారి

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలో గురువారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు గంట పాటు కురిసిన వర్షానికి పట్టణంలోని ప్రధాన వీధులన్నీ జలమయమైయ్యాయి. ప్రధానంగా సాగర్‌రోడ్డు, నల్లగొండ, కోదాడ రహదారులపై వరదనీరు ఎక్కువగా వచ్చి చేరడంతో వాహనాల రాకపోకల్లో అంతరాయం కలిగింది. చిన్నపాటి వర్షాలకే వరదనీరు అధికమై ఇళ్లలోకి వచ్చి చేరుతుండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

దామరచర్ల : జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా బుధవారం దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల్లోని పాఠశాలల్లో నులిపురుగుల నివారణ మందులను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా దామరచర్లలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి శంకర్‌నాయక్ మాట్లాడుతూ పిల్లల అనారోగ్యానికి కారణమైన నులిపురుగులను నిర్మూలించే కార్యక్రమానికి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు గార్లపాటి సత్యనారాయణ, నేతల వేణు, ఏఎన్‌ఎంలు లక్ష్మి, అంజయ్య, ఉపాధ్యాయులు సైదిరెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

హాలియా: మండల కేంద్రం హాలియాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నులిపురుగుల దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు నులిపురుగుల నివారణ మందులను రెండు సార్లు వేయవల్సి ఉంటుందని అందులో భాగంగా గురువారం హాలియాలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థులకు మందులను అందజేశామన్నారు. ఈ మందులతో విద్యార్థుల్లో రక్తహీనత రాకుండా ఆరోగ్యంగా, మానసికంగా, చురుగ్గా ఉంటారన్నారు. కార్యక్రమంలో సైదులు, జాహెద్, సోమాచారి, లక్పతి, దయాసాగర్, మున్వర్, శివాని, రాణి, జ్యోతి రమ పాల్గొన్నారు.

ఎన్‌సీసీ ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛ భారత్



స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహిస్తున్న ఎన్‌సీసీ కేడెట్లు

మిర్యాలగూడ టౌన్: కేఎన్‌ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ కేడెట్లు ఆధ్వర్యంలో పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో గురువారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పందిరి రవీందర్ మాట్లాడుతూ ఎన్‌సీసీ కేడెట్లు సమాజ సేవలో పాలుపంచుకోవడం అభినందనీయం అన్నారు. పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతిఒక్కరూ పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం చెత్తా చెదారాలను, పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎంఎస్ నాయక్, మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ రాజు, వెంకట్‌రెడ్డి, డాక్టర్ శాంతకుమారి, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

గురుకుల డిగ్రీ ప్రవేశాల కౌన్సిలింగ్

మిర్యాలగూడ రూరల్: గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న వారికి గురువారం కౌన్సిలింగ్ నిర్వహించారు. అవంతీపురం గిరిజన గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్‌కు నల్లగొండ, యాదాద్రి, సూర్యాపేట, నాగర్ కర్నూల్ కళాశాలల విద్యార్థినీలు కౌన్సిలింగ్‌కు హాజరయ్యారు. ఆర్‌ోవో నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్‌ను గురుకుల విద్యాలయాల అసిస్టెంట్ సెక్రటరి రాజేందర్ పరిశీలించారు. నాలుగు జిల్లాలకు చెందిన విద్యార్థినీలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కౌన్సిలింగ్ ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆర్‌వో నాగేశ్వరరావు, డీసీవో కరుణాకర్ మాట్లాడుతూ ప్రతి కళాశాలలో 8గ్రూపులు ఉండగా ఒక్కో గ్రూపుకు 40మందికి సీట్లు కేటాయించినట్లు తెలిపారు.

పోడు భూములను గిరిజనులకు పట్టాలు చేసి ఇవ్వాలి

● జూలకంటి రంగారెడ్డి

హాలియా: పోడు భూములు, అటవీ భూముల విషయంలో ప్రభుత్వం గిరిజనులకు హక్కు కల్పించి పట్టాదారు పాస్‌పుస్తకాలను అందజేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జూలకంటి రంగారెడ్డి అన్నారు. హాలియాలో గురువారం తెలంగాణ గిరిజన సంఘం,రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అటవీ భూముల సాగుదారుల జిల్లా సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారుల గిరిజనులకు పట్టా పుస్తకాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అటవీ భూములను సాగు చేసుకొని జీవనం కొనసాగిస్తున్న గిరిజనులపై ప్రభుత్వం కేసులు పెట్టడం, దాడులు చేయడం అమానుషమన్నారు. ప్రతి ఏటా గిట్టుబాటు ధరలు లేక దేశంలో 22వేల మంది, రాష్ట్రంలో 3,500 మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పాపానాయక్, కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, కార్యదర్శి కూన్‌రెడ్డి నాగిరెడ్డి, మునినాయక్, లాలునాయక్ పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

టీఆర్ఎస్ ఆధ్వర్యంలోనే మండల అభివృద్ధి

తిరుమలగిరి(సాగర్): టీఆర్ఎస్ ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మండల అభివృద్ధి జరుగుతోందని జిల్లా టీఆర్ఎస్ నాయకుడు ఎం.సి కోటిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుమలగిరి మండల ఏర్పాటుకు కాంగ్రెస్ నాయకులు అడ్డుపడినా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి సహకారంతో సాధించామన్నారు. మండలంలో నాలుగేళ్ల కాలంలో వి విధ గ్రామాల్లో సుమారు 15లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. మండల కేంద్రంలో 32/11 కె.వి. సబ్ స్టేషన్ మంజూరు అయిందని టీఆర్ఎస్ హయాంలోనే వ్యవసాయ మార్కెట్‌లో కొత్త గోదాంల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. మండల పరిధిలోని బడాయిగడ్డలో(శ్రీరాంనగర్)లో 3ల క్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులను టీఆర్ఎస్ జిల్లా నాయకులు కోటిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ శాగం రాఘవరెడ్డి, నాగెండ్ల వెంకట్‌రెడ్డి, అల్లి పెద్దిరాజు, శాగం వెంకట్‌రెడ్డి, చవ్వా నాసర్‌రెడ్డి, నాగెండ్ల కృష్ణారెడ్డి, వల్లవాయి అంజయ్య, జాజుల రాములు, పసుపులేటి కృష్ణ, నర్సింగ్ వెంకటేశంగౌడ్, సురభి రాంబాబు పాల్గొన్నారు.

జాతీయ ప్రతిభ ఉపకార వేతనాలకు ఎంపిక



భూమిక సూర్యచరణ్ భాను ప్రసాద్ హైమా

త్రిపురారం: మండలంలోని శాంతినికేతన్ కళాశాలకు చెందిన 11మంది సీనియర్ ఇంటర్ విద్యార్థులు 2016-17విద్యాసంవత్సరానికి జాతీయ ప్రతిభ ఉపకార వేతనాలకు ఎంపికయ్యారు. సైన్స్ విభాగంలో భూమిక -946, సూర్యచరణ్-939, వెంకటేష్-936, కామర్స్ విభాగంలో భానుప్రసాద్-920, రవీందర్-912, హైమావతి-879, శ్రావణి-844, బ్రహ్మచారి -836, సోని- 830, విద్య-792, హెచ్ఈసీ విభాగంలో మోహన్-824 మార్కులు సాధించారు. ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ చల్లా మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నందికొండ లక్ష్మారెడ్డి అభినందించారు.

బాల్యారంభ దశ విద్యా, సంరక్షణ కార్యక్రమం

తిరుమలగిరి(సాగర్): మండలంలోని తెట్టెకుంట అంగన్‌వాడీ కేంద్రంలో బాల్యారంభ దశ విద్యా, సంరక్షణ కార్యక్రమం సీడీపీవో పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 3సంవత్సరాల నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లల ఎదుగుల, ఆరోగ్య, సామాజిక, అభివృద్ధి, మేధో వికాసం, సంసిద్ధత అనే అంశాల మీద పిల్లల అభివృద్ధి ఎలా ఉందో చూసుకోవాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు అభివృద్ధి పుస్తకంలో 3-4 సంవత్సరాలు, 4-5 సంవత్సరాల పిల్లల పేర్లు రాసి వారి స్థాయిలను స్టార్ రూపేనా ఈసీసీ డే రోజున తల్లి తండ్రులకు తెలియజేస్తారన్నారు. తమ పిల్లల ఎదుగులకు తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విజయచంద్ర, నిర్మల, నాగమణి, పద్మా, సునిత , తల్లి తండ్రులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న సీడీపీవో

ప్రతి విద్యార్థి మొక్కలు నాటాలి



హరితహారంలో మొక్కను నాటుతున్న ఏఎస్ఐ

నాగార్జునసాగర్: ప్రతి విద్యార్థి తన వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యతను తీసుకోవాలనీ సాగర్ ఏఎస్ఐ రాజు అన్నారు. గురువారం ఆయన హరితహారం కార్యక్రమంలో భాగంగా సాగర్ హిల్‌కాలనీ న్యూకిడ్స్ పాఠశాలలో నిర్వహించిన హరితహారంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జైసన్, కరస్పాండెంట్ నర్సింహ, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది రాజేష్, నర్సింహా, సత్యనారాయణ, సోమ్లా నాయక్ పాల్గొన్నారు.

విద్యావ్యతిరేక విధానాలను మానుకోవాలి

హాలియా: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను మానుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఖమ్మంపాటి శంకర్ అన్నారు. గురువారం విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని హాలియాలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగంపై సవతితల్లి ప్రేమ చూపిస్తుందని వెంటనే డిటేన్షన్ విధానం రద్దు చేయాలన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలో విద్యార్థులకు కనీస మౌళిక సదుపాయాలు లేవన్నారు. అనంతరం ప్రధాన సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నాగిరెడ్డి, అవుతా సైదులు, ఆకారపు నరేష్, కొమ్మరాజు నరేష్, జగన్, కళ్యాణ్, శ్రీకాంత్, సాయి, రమేష్, సయ్యద్, నాగరాజు, సాయివివత పాల్గొన్నారు.



హాలియా సెంటర్‌లో మానవహారంగా నిలిచిన విద్యార్థులు

నవగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

నాగార్జునసాగర్: సాగర్ హిల్‌కాలనీలోని ఏలేశ్వర మాదవ స్వామి దేవాలయంలో గురువారం నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ ధర్మకర్త సుధాకర్ సండేల్ తన సొంత ఖర్చులతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ అర్చకులు తెలిపారు.



నవగ్రహాలను సంప్రోక్షణ నిర్వహిస్తున్న అర్చకులు

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

వేములపల్లి: తెలంగాణ విమోచన దినోత్సవమైన సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా సీతారాంరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సైతం ఎన్నికల ముందు సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చి విస్మరించడం విచారకరమన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

విశ్రాంత డీఈ మృతికి ఎంపీ, ఎమ్మెల్యే నివాళులు

మిర్యాలగూడ: పట్టణంలోని నందిపాడుకు చెందిన విశ్రాంత డీఈ రాఘవరెడ్డి గురువారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులు రాఘవరెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాఘవరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. వారివెంట ఎంపీపీ రాంరెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి, వీరకోటిరెడ్డి ఉన్నారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



PRASADS 8.45,12.00,2.30,3.15,6.30,9.45,10.45

PVR INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20

PVR RK COMPLEX బంజారాహిల్స్ - 1.20,1.05,7.45

PVR CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30

PVR FROUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40

INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15

INOX ఎ/సి - 10.10,4.05,10.00

BIG Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20

Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55

Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35

Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40

ASIAN MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30

ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.50,1.35,7.30,10.40

ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20

Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20

MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40

T² ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15

BVK MULTIPLEX L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00

ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35

GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30

SVC CINEMAS - కరీంనగర్ 11.00,7.45,10.40

SS CINEMAS WARANGAL - వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

SVC CINEMAS సంగీత - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30

సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30

శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15

షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సెలక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

రామకృష్ణ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00

SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00

మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00

స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30

జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - ఆలియాబాద్ 11.15,2.15,6.15,9.15

మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20 నల్లగొండ
శుక్రవారం 11 ఆగస్టు 2017

ఎన్ఎస్ఎస్ సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఎంజీయూ వీసీ



సమావేశంలో మాట్లాడుతున్న హుస్సేన్

నల్లగొండ విద్య: ఎన్ఎస్ఎస్ సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత పరిచేందుకు కృషి చేయాలని ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ సూచించారు. అన్నెపర్తిలోని ఎంజీయూలో ప్రధాన క్యాంపస్‌లో కేయూ, పాలమూరు, ఎంజీయూల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులకు జరుగుతున్న అవగాహన సదస్సుకు గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ ద్వారా వలంటీర్లు గ్రామాల్లో పర్యటించి ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు, ఆరోగ్య సమస్యలు, మూఢనమ్మకాలతోపాటు తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించి వారి అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఉమేష్ కుమార్, పరీక్షల నియంత్రణాధికారి ఆకుల రవి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ దోమల రమేష్, ఆయా యూనివర్సిటీల పీవోలు పాల్గొన్నారు.

సంప్రదాయానికి పెద్దపీట

- కొండమల్లేపల్లి తీజ్ వేడుకల్లో కలెక్టర్, ఎంపీ
- పలుచోట్ల నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ
- డబుల్ బెడ్ రూం ఇళ్ల పనుల పరిశీలన
- దేవరకొండ పంచాయతీ అధికారుల తీరుపై కలెక్టర్ ఆగ్రహం



కొండమల్లేపల్లిలో తీజ్ ఊరేగింపు నిర్వహిస్తున్న గిరిజనులు

కొండమల్లేపల్లి: పాశ్చాత్య పోకడలకు పోకుండా నేటికీ తండాల్లో తీజ్ పండుగ నిర్వహించుకోవడం అభినందనీయమని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. గురువారం కొండమల్లేపల్లిలో నిర్వహించిన తీజ్ వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు. నూతనంగా ఏర్పడిన కొండమల్లేపల్లి మండలకేంద్రంలో మొదటిసారిగా నిర్వహించిన తీజ్ వేడుకలో భాగంగా బంజార భవన్‌కు రూ.25లక్షలు ఎంపీ నిధులనుంచి కేటాయించనున్నట్లు చెప్పారు. జడ్పీచైర్మన్ నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ గిరిజన ఆచార వ్యవహారాలను ప్రతిబింబించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక నిధులు అందజేస్తుందన్నారు. దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ మాట్లాడారు. అనంతరం డబుల్ బెడ్‌రూం ఇళ్ల పనులను పరిశీలించారు. అనంతరం గురుకుల పాఠశాలలో పార్ట్‌టైం టీచర్ల శిక్షణ తరగతుల్లో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీవో లింగ్యానాయక్, ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, జడ్పీటీసీ ఆలంపల్లి నర్సింహ, సర్పంచ్ అందుగుల ముత్యాలు, ఉపసర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, డీఎస్పీ రవికుమార్, సీఐ శివరాంరెడ్డి, టీడీపీ జిల్లానేత కడారి అంజయ్య, ఎంపీడీవో విజయలక్ష్మీ, తహసీల్దార్ కిరణ్మయి, సీడీపీవో సక్కుబాయి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నులిపురుగుల మందులు వాడాలి

పిల్లల ఎదుగుదలకు నులిపురుగుల మందులు వాడాలని ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. గురువారం కొండమల్లేపల్లి మండల కేంద్రం గురుకుల పాఠశాలలో దేవరకొండ ఎమ్మెల్యే రమావతు రవీంద్రకుమార్‌తో కలిసి జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నులిపరుగుల నిర్మూలన మందులువేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్సీఓ శకునాయక్, ఎంపీడీఓ విజయలక్ష్మీ, ప్రిన్సిపాల్ రజనీ, పీహెచ్‌సీ సిబ్బంది హెచ్ఓ విజయ్‌ప్రసాద్, సూపర్‌వైజర్ రాణి, లక్ష్మయ్య, రవి, తిరుపతమ్మ, నాయకులు కేసాని లింగారెడ్డి, పసునూరి వెంకటేశ్వరరెడ్డి, మాడ్గుల యాదగిరి, కాశయ్య, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



ఉత్సవాల్లో మాట్లాడుతున్న కలెక్టర్

దేవరకొండ: నగరపంచాయతీ అధికారులు స్థానికంగా ఉండి విధులు సక్రమంగా నిర్వర్తించాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ హెచ్చరించారు. గురువారం దేవరకొండ నగరపంచాయతీ సమస్యలపై అధికారులతో ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌లతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిషనర్ పూర్ణచందర్‌రావు పనితీరుపై కలెక్టర్, ఎంపీ గుత్తాలు ఆగ్రహం వ్యక్తపరిచారు. ప్రతి వార్డుకు ఇద్దరు పారిశుధ్య సిబ్బందిని నియమించి పర్యవేక్షణకు కౌన్సిలర్‌తోపాటు అధికారిని నియమించాలన్నారు. అనంరతం డబుల్ బెడ్ రూం ఇళ్ల పనులను ఎంపీతో కలిసి పరిశీలించారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

నల్లగొండ విద్య: బైపీసీ, సైన్స్ కోర్సులు చదివి విద్యార్థులు రానున్న రోజుల్లో ఉన్నత స్థాయికి చేరాలని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ సూచించారు. నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి మాట్లాడారు. పిల్లల శరీరంలో నులిపురుగులు ఉండటం వల్ల రక్తహీనత కలిగి పోషకాల లోపం కలగడం, ఆకలి వేయకపోవడం, బలహీనత, ఆందోళన, కడుపులో నొప్పి, వికారం, విరేచనాలు, బరువు తగ్గి అనారోగ్యంతో ఎదుగుదల లోపిస్తుందన్నారు. మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌ను ఈనెల 17వతేదీ నుంచి సెప్టెంబర్ 23వ తేదీ వరకు 15 సంవత్సరాలలోపు పిల్లలందరికీ వేయించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే వ్యాక్సిన్ పిల్లలకు వేయడానికి అన్ని చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఇదే వ్యాక్సిన్‌ను ప్రైవేటు ఆస్పత్రుల్లో ఎంఎంఆర్ పేరుతో రూ.2వేల నుంచి రూ.3వేలు తీసుకొని వేస్తున్నారని, కానీ ప్రభుత్వం దీనిని ఉచితంగా అందిస్తుందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వసతులు లేవని ప్రిన్సిపల్ వివరించగా.., కలెక్టర్ స్పందిస్తూ అంచనాలు రూపొందించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో భానుప్రసాద్ నాయక్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అరుణ్‌కుమార్, ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం కోఆర్డినేటర్ బాల నరేంద్ర, డెమో వెంకన్న, కౌన్సిలర్ అహ్మద్ కలీం, అధ్యాపకులు పాల్గొన్నారు.

నదులను సంరక్షించాలి

- కృష్ణా నది పరిరక్షణ కమిటీ సభ్యుడు సత్యనారాయణ
- నదులను తోడితే మనుషుల రక్తం పీల్చినట్లే





సాగర్‌కు చేరుకున్న యాత్ర, విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

నాగార్జునసాగర్: నదుల సంరక్షణ అందరి బాధ్యత అని కృష్ణా నది పరిరక్షణ కమిటీ సభ్యుడు బొలిశెట్టి సత్యనారాయణ అన్నారు. ఈనెల1న హంసల దీవినుంచి ప్రారంభమైన కృష్ణానది పరిరక్షణ కమిటీ యాత్ర గురువారం సాగర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన సాగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ యాత్ర ప్రకాశం బ్యారేజ్, పులిచింతల, సాగర్, శ్రీశైలం మీదుగా బీజాపూర్ చేరుకుంటుందన్నారు. నదులు నాశనం కావడానికి ముఖ్య కారణం ఇసుకను తోడేయడమే అన్నారు. నాడు బ్రిటీష్ కాలంలో దేశాన్ని దోచుకున్నప్పటికీ ప్రకృతిని మాత్రం కాపాడారని తెలిపారు. బ్రిటీష్ వారు నదుల్లో ఇసుకను తోడనిచ్చేవారు కాదన్నారు. నేడు కాసులకు కక్కుర్తి పడి రాజకీయ నాయకుల అండదండలతో నదుల్లో ఇసుకను పునాది వరకు తోడుతున్నారన్నారు. నదుల్లో ఇసుకను తవ్వడం వలన భూగర్భజాలాలు పూర్తిగా ఇంకిపోతాయన్నారు. కృష్ణానదిని కాపాడుకోవాల్సిన బాధ్యత కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలపై ఉందన్నారు. నదుల్లో ఇసుకను తవ్వడం అంటే మనిషి శరీరంలో రక్తాన్ని తీసినట్టేనన్నారు. ఈ యాత్ర ఈ నెల 15వ తేదీవరకు కొనసాగుతుందన్నారు. నదులకు స్వాతంత్ర్యం కావాలనేదే యాత్ర ఉద్దేశమన్నారు. మహాబలేశ్వరంనుంచి మరో యాత్ర బయలు దేరిందని, అంతా 15వ తేదీన బీజాపూర్‌కు చేరుకుంటామన్నారు. బీఎల్‌డీఏ యూనివర్సిటీలో 16నుంచి 18వరకు జరిగే సమావేశంలో నదులను ఎలా పరిరక్షించుకోవాలి అనే అంశంపై చర్చించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిటీసభ్యులు అజ్జ శివకుమార్, మట్టిమనిషి పాండురంగారావు, దొండ గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.